# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*





Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE

**Address Correction Requested**


**JULY 1995**

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

*************************
సంపుటి:12 జూలై 1995 సంచిక: 7
*************************

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

**వెంకటేశా! యాశా!!**

టి. సాయికృష్ణ
హైదరాబాదు

## మామాట

దశమ తానా మహాసభా కార్యకర్తలు సుమారు 8,000 ఆహూతులను మర్యాదగా ఆహ్వానించారని, అక్కడి ఏర్పాట్లు, భోజన కార్యక్రమాలు బ్రహ్మాండంగా ఉన్నాయని, అయితే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లలో కొంచెం అవకతవకలు కనిపించాయని పలువురి అభిప్రాయం. (ఈ సంచికలో కొన్ని అభిప్రాయాలను చదవండి.) అయితే ముఖ్యకార్యక్రమ సంధానకర్తలు, నాటిక అవుతూనే 'ఈ బొమ్మలు మనకు వద్దండీ' అనడం, 'ఇకనుండి కూచిపూడి, శాస్త్రీయనృత్యాలు వద్దు' అని ప్రధాన రంగస్థలంమీదే అనడం విన్నప్పుడు చాలా బాధవేసి మన తెలుగు సంస్కృతికి తిలోదకాలు వదలవలసినదేనా అనిపించింది. అదేగాక, ఆహ్వానితులు మాట్లాడుతున్నప్పుడు యీలలువేసి దిగిపొమ్మనడం, యువజన సమావేశాల పేరిట మన పెద్దలను, వారి వేషభాషలను కించపరచటం, ఎద్దేవా చేయడం, ఫ్యాషన్ షో పేరిట అర్థనగ్న, అంగాంగ ప్రదర్శనలనేర్పాటుచేయటం వింటూంటే మన ఎక్కడికి వెళుతున్నామో అర్థం కావడం లేదు. ఈ సారి తానా మకుటం 'కొత్త తరాలు – సరికొత్త తీరాలు' అని. అంటే మన భాష సంస్కృతి మార్చుకోమనా! అసలు తెలుగులో వ్రాసేటప్పుడు 'క్రొత్త' అని వ్రాస్తాం. మాట్లాడేటప్పుడు రవత్తును మినహాయించినట్టు అనిపిస్తుంది. మరి ఈ కొత్త ఎక్కడినుండి వచ్చిందో. ఆ తేడాయేనేమో కొత్తతరాలు అంటే.

మనభాషను చాలావరకు మరచిపోయాం. ఇంగ్లీషుపదాలనుపయోగించకుండా రెండు వాక్యాలను మాట్లాడలేము. వ్రాయలేము. ఇక రచయితలు అలాగే. కొంచెం ఓపిక బట్టి, నిఘంటువును తెరచి చూస్తే ఇంగ్లీషుపదాలకనుగుణమైన తెలుగు పదాలు కనిపిస్తాయి. (ఈనాడు పత్రిక ప్రచురించిన వ్యవహారకోశం బాగుంది. ఈ సారి ఆంధ్రదేశం వెళ్ళినప్పుడు తెచ్చుకోండి) న్యూజెర్సీలో జరిగిన ప్రపంచ మలయాళ సభలలో మాట్లాడినవాళ్ళందరూ అనర్గళంగా మలయాళములోనే మాట్లాడారు. నాకు పూర్తిగా అర్థంకాకపోయినా వాళ్ళు వాడుతున్న సంస్కృతపదాలను, హావభావాలను బట్టి చాలావరకు అర్థం చేసుకున్నాను. ఇలా అంటే మన యువతరానికి తెలుగు అర్థంకాదు కదండీ అందుకుని ..... అని నసుగుతారు. మరి మలయాళీలలో యువత లేదా!!!!!...(5వ పేజీలో చూడండి).

## విషయ సూచిక


1. మామాట ........................ 2,5
2. From the President ........................ 3
3. ఉత్తరాలు ........................ 3
4. భవితవ్యం...గేయం...రమ్యశ్రీ ........................ 3
5. నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి...కథ..సత్యవాడ ఇందిరాదేవి ........ 6,7
6. దశమ తానా సభలు...శ్రీనివాస్ ........................ 7
7. 20 qns. of the month....Bharati Kalasapudi .......... 9
8. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ................ 11
9. ఆరోజులే వేరు...కథ...దశిక శ్యామలదేవి ................ 12,13
10. ముగింపు..గేయం..డొక్కా రామభద్రరావు ................ 13
11. మార్కెట్లో మనిషి...బహుమతికథ..పల్లేటి బాలాజీ ..... 15–17
12. సంగీత..స్త్రీమూర్తుల చిత్రణ..వ్యాసం...ద్వారం వి.జె.లక్ష్మి 18–19
13. The Creation of Agni...Vasudha Bhavaraju .... 20,21
14. Matrimonials.. July 1995 ........................ 21
15. దశమ తానా సమావేశం..సమీక్ష....వేమూరి ............ 22,23
16. Telugu Paluku...Review... P.Venugopala Rao ...... 25
17. పాటలో ఏముంది..వ్యాసం...సి. నారాయణరెడ్డి ......... 26,27
18. మెఱుపులు...బాల్యస్నేహము...వేమూరి వేంకటరామనాథము ... 29
19. సంగీతం–సాహిత్యం....రాధికా శాస్త్రి ................ 30
20. సమస్యాపూరణం...నాగఫణిశర్మ ................ 31
21. మా ఊరు..గేయం...ధనికొండ వెంకటేశ్వరి ................ 31
22. సరస్వతీ...స్తోత్రమ్...గుళ్ళపల్లి లక్ష్మీకమలమ్మ ................ 31
23. Application Form....... ........................ 32
24. పేరు...వ్యాసం...శశి ........................ 33
25. శుభలేఖ...గేయం...దూసి ధర్మారావు ................ 33
26. వాణీ–గీర్వాణీ..గేయం...మాడుగుల భాస్కరశర్మ ........... 33
27. Characters in Mahabharata....V. Vemuri...... 34–36
28. మోటూరి సత్యనారాయణ...వి.ఆర్. వేలూరి ................ 37
29. Answers to 20 Questions ........................ 38
30. జగన్నాటకము...గేయం...ప్రభాకర్ ........................ 37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

## From the President: July 1995

Dear Members/Guests:

On June 18, our trustee, Ms. Lakshmi Rao was married to Mr. Pradeep Massand in New York. On behalf of all the trustees and friends we wish them both a happy and prosperous married life.

Plans are underway for the Deepavali Celebrations and Kuchipudi Dance Competitions on October 28, 1995. Three prizes will be awarded for the best performer/troupe on that day. These are donated by Sri Vemuri Ramanadham, myself and Sri Jonnada Ramakrishna, our past president. We would like to make this competition as an annual event and are looking for help from our members for donating the prizes and other help. Please contact any one fo the trustees if you would like to contribute.

We are receiving a large number of requests from artistes who are in this country with requests to arrange programs. As I stated a number of times in this letter, we are unable to do this due to various reasons. It is especially difficult during the summer months when a number of our members are away on vacation in India and also in finding a suitable auditorium. Due to the summer school closings it is difficult to rent a school auditorium at reasonal rental. In addition, the artistes are requesting a minimum guarantee for their performances. They feel that they should meet their travel and other expenses and as such need to request a minimum sum. On the other hand, we as an association, have set a policy that for any artist we will pay the net amount collected after all the expenses are paid for. It is not possible forus to have a different artist for different artistes. We also like to encourage as many visiting artists from India as possible, but we need a lead time of 8 to 10 weeks to arrange for a program. We urge you to keep these points in mind while recommending a program for an artist.

Satyam Srikonda
President - TFAS

## Wedding Bells

Dr. K.V. Rao & Dr. Mrs. Jyothi Rao celebrated the marriage of their daughter Chiranjeevi Laksmi Saranya Rao (our Youth Trustee) with Chiranjeevi Pradeep Massand (son of Mr. Kishan and Mrs. Padmini Massand) on June 18, 1995 in New York. TFAS congratulates the couple. More details in the next issue)

ప్రాచీనకవితా వైభవం — గాథాసప్తశతి

### తప్పదు మరి

"తప్పులు చేసినా సరే
దండింపకు జీవనాథుణ్ణి
ఇళ్ళను కాల్చిందని నిప్పును
ఒల్లనంటే ఎలా?!?"

గాథాసప్తశతి: 3-44 ప్రాకృతకవయిత్రి: రోహ 2-63
తెలుగు అనువాదం: ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

## ఉత్తరాలు

మిత్రులు రఘునాథ్‌గారికి,

మన తెలుగుజ్యోతి జూన్‌నెల సంచికపై నా అభిప్రాయాలు:

ఉత్తరాలూ, లేఖల పేరిట సాటి తెలుగువారిపై నిందారోపణలు చేయటం ఎవరికీ తగదు. మహోన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు సద్విమర్శలను సహృదయంతో స్వీకరిస్తాయి. అయినా, యిక్కడి పేరొందిన తెలుగు సంస్థలూ, అవిచేస్తూన్న కళాసేవ, సాహితీసేవ జగద్విదితమేకదా!

వేమూరివారి మెఱుపులు అద్భుతంగా వుంటున్నాయి. న్యాయము, ధర్మము అనే పదాలపై వ్యాఖ్యకోసం ఎదురుచూస్తున్నాను. ఈసారి హైదరాబాద్‌లేఖ మొదటివాక్యం సృష్టించిన హడావుడి అంతాయింతా కాదు. అచ్చుతప్పులతో అర్థంమారిపోయి గందరగోళంగా తయారైంది.

లెనిన్ తాతగారి శిష్యురాలు రమ్య, అమెరికా ఆంధ్రులని ఆకాశానికెత్తేస్తూ, గేయాభినందనలు అందజేశారు. వాటిని స్వీకరించేముందు మనమంతా కాస్త ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిదేమో! అస్త్రాలు పట్టి శస్త్రచికిత్సలు చేయటం, నవ దిగ్గజాలు వంటి పదప్రయోగాలు, కొండొకచో దీర్ఘాలు లేకపోవడం కాస్త యిబ్బంది కలిగించినా మొత్తంమీద చక్కటి గేయాన్ని అందించారు. (మనవారు కలం పట్టినా, హలం పట్టినా పరవాలేదు, కలహాలు మానితే చాలు). కూచిపూడి నాట్యశాస్త్రరీతులపై సాధన గారి వ్యాసం బాగున్నా, పూజ్యులు శ్రీ వెంపటి చిన్నసత్యం గారి ప్రస్తావన లేకపోవడం విచారకరం. మన పత్రికకు దిష్టి తగులకుండా కొన్నికథలు ఉపయోగపడ్డాయి. ఒక మంచి ఆశయంతో ప్రారంభించబడిన యీ పత్రికలో, అవధాన ప్రక్రియలో భాగమైన సమస్యాపూరణం వంటి శీర్షికలకు స్థానం కల్పిస్తారని ఆశిస్తూ, మరిన్ని సాహితీ సుమాలకై ఎదురుచూస్తూ....

— శ్రీనివాస ఫణికుమార్ డొక్కా
*Smyrna, GA*

(తొందరగా టైపుసెట్టింగ్ చేసినందువల్ల కొన్ని అచ్చుతప్పులు పడ్డాయి. క్షమించండి. నిజమే, నవ దిగ్గజాలు, అస్త్రాల శస్త్రచికిత్సలు తప్పే. రచయితలు కొంచెం గమనిస్తారని మనవి. సాధ్యమైనంతవరకు యిలాంటివి రాకుండా ప్రయత్నిస్తాము. సమస్యాపూరణ బాగానే వుంటుంది, కొంతకాలం ఆంధ్రజ్యోతిలో శ్రీ శనగన నరసింహస్వామి నిర్వహించిన ఈ శీర్షికలో కేవలం కామపూరిత సమస్యలే వస్తే ఎబ్బెట్టుగా వుంటుంది. కొంచెం అందమైన శృంగారం ఉండటంలో తప్పులేదు. కానీ అదేపనిగా చౌకబారు రచనలు వస్తే మన సంస్కృతికే దెబ్బ. ఈ సంచికలో శ్రీ మాడుగుల నాగఫణిశర్మగారు పూరించిన కొన్ని సమస్యలను ప్రచురించాం. ఎవరైనా ఈ శీర్షికను నిర్వహించడానికి ముందుకు వస్తే సంతోషం.....కి.ర.)

### భవితవ్యం

హరిచందన తొలిపరిమళం
హృదయసీమలో తేలియాడుతూ
మంద మృదుమధురనాదం
మదివీణ తీవెలపై కదలియాడుతూ
తొలివెలుగుల నులివెచ్చని బింబం
మానసాకాశంలో ఉదయించుతూ
చిగురుటాశల మువ్వల రవళులు
వీనులతో ముచ్చట్లాడుతూ
ఊహాల అలలపై ఎగసి ఎగసి పడే
..............................భవితవ్యం

—రమ్య
*Kiev, Ukraine*

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

# COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ____________________

Address: ____________________

____________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

## మామాట –2వ పేజీ తరువాయి

ముందస్తుగా మన యిళ్ళల్లో మన సంస్కృతిని పాటిస్తే యువతరాల కర్థమవుతుంది. కొంచెం కష్టపడాలి మరి. టోఫెల్ జయించాలని బాగా ఖర్చుపెట్టి రాత్రింబగళ్ళు చదవలేదూ. అలాగే ఇదికూడా. తెలుగని, సంస్కృతని అనుకుంటున్నవాళ్ళకే యివన్నీ. మాకు వద్దుబాబో అంటే నష్టం లేదు. వారు వేరుగా సమావేశాలను తెలుగులేకుండా స్థానిక పద్ధతులలో ఏర్పాటుచేసుకోవచ్చు. తెలుగు మహాసభలని ఈ కలగాపులగమేమిటి? సాంస్కృతిక వారసత్వం, మన పుట్టుపూర్వోత్తరాలను గూర్చి మన యువతరానికి తెలియజెప్పాలని ఈ సభల ముఖ్యోద్దేశ్యమనడమెందుకు మరి?

ఈ సంచికలో రామనాథంగారు బాల్యస్నేహమును గురించి వ్రాస్తూ ఆ స్నేహాలకు కుల, మత, ఆర్థిక ప్రసక్తిఉండదన్నారు. నిజమే. ఇరవైసంవత్సరాలక్రితం ఈ దేశానికి క్రొత్తగావచ్చినప్పుడు ఏర్పడ్డస్నేహాలు కూడా అలాగే కలకాలం నిలుచుంటాయి. ఒకరికొకరికి, సంఘానికి తాహతుకిమించే ధనసహాయం, పనిసహాయం చేసేవాళ్ళం. అయితే ఈ మధ్యవచ్చినవాళ్ళు ప్రతిదీ డబ్బుతో ముడిపెడుతున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనమంటే ఖర్చులు, భత్యము కావలెనట! ఏమంటే మీరందరూ సంపన్నులు, భరించగల సమర్థత వున్నవాళ్ళూ అని. ఆ స్తోమత లేనప్పుడు కూడా కాలం వెచ్చించి, కొన్ని త్యాగాలు చేసినందువల్లే ఈ సంఘాలు నిలబడ్డాయి. ఆ త్యాగశీలత ఈ తరాలలో, యువతరాలలో కనిపించడంలేదు.

సంస్కృతి నిర్వచనలో సంగీతం కూడా ఒక భాగమే. వాగ్గేయకారులందరూ చాలావరకు తెలుగులో రచనలనుచేసినా తెలుగువారికి సంగీతం అచ్చుబాటుకాలేదు. కనీసం తమిళులు భాషరాకపోయినా, అర్థం కాకపోయినా పట్టుబట్టి కర్ణాటకసంగీతాన్ని పోషిస్తున్నారు, వ్యాపింపజేస్తున్నారు. అలాంటప్పుడు వాళ్ళు పాడేవిధాన్ని తప్పుపట్టడంలో అర్థంలేదు. సంగీత సభలలో, సమావేశాలలో తెలుగువాళ్ళు పట్టుమని పదిమంది కూడా ఉండరు. వాళ్ళనే ప్రతిసభలలోనూ చూస్తూంటాము. కాలం అనుకూలించకపోయినా విధిగా తెలుగువాళ్ళుకూడా ఈ సభలలో పాల్గొనగలుగుతే కీర్తనలలోని సాహిత్యంగూర్చి ధీమాగా చెప్పవచ్చు. మనభాష అని గర్వపడొచ్చు. లక్ష్మిగారు ఈ సంచికలో వ్రాసినట్టు, ఈ సంగీత ప్రక్రియకూడా ఇంటినుండే రావాలి. గృహంలోనే ఈ నృత్య, సంగీత, భాషా, సాహిత్యాలపై మక్కువలేనప్పుడు వగచి లాభంలేదు. ఏమైనా సరే అని బేస్‌బాల్ ఆటలకు, బాలేక్లాసులకు, ఈతలకు తీసుకవెళ్ళినట్టే మన సంస్కృతీ సంబంధమైన కార్యక్రమాలకు కూడా చిన్నప్పటినుండి పిల్లలను తీసుకవెళ్ళి, పరిచయంచేసినట్టవుతే తెలుగు సభలలో ఈ యీలలు రావడానికి ఆస్కారం ఉండదు.

నిన్నటికీ, నేటికీ, రేపటికీ కూడా మన తెలుగు గృహాలలో స్త్రీపాత్ర ముఖ్యమైనది. క్లిష్టమైనది. విలువైనది. రాజ్యలక్ష్మిగారి స్త్రీ, సమస్యా ఈనాటికీ ప్రతిగృహంలో ఉంటూన్నదే. ఈ దేశంలోకూడా ఆడపిల్లలు ఎంత చదువుకున్నా, మగవారితో సమానంగా సంపాదించగలిగినా, ఈ కట్నాలు తప్పడంలేదు. ఆడపిల్ల తలిదండ్రులకు పెళ్ళిఖర్చులూ తప్పడంలేదు. అదేమోగాని, ఇక్కడ పుట్టిపెరిగి, వర్తమాన వ్యవహారాలు చూస్తున్న మగపిల్లలుకూడా పెళ్ళివిషయం వచ్చేసరికి బుద్ధిగా తల్లిదండ్రుల మాటలు విని – ప్రేమించి, తమలో తామే నిర్ణయించుకున్న పెళ్ళిళ్ళల్లోకూడా – 'తెలుగు సంస్కృతి'ని అక్షరాలా పాటిస్తున్నారు. తేరగా వస్తున్నడబ్బు కదా! అంతా తీపే మరి. అదే వేరే జాతి పిల్లలను చేసుకున్నప్పుడు పులిగాడు కాస్తా పిల్లిపిల్ల అయిపోతాడు. అది మన రక్తంలోనే ఉందేమో! మన తెలుగు తల్లిదండ్రులుకూడా ఎదుట చెప్పేదొకటి, వెనక చేసేదొకటి(ఆషాడభూతి వ్యవహారం అంటారు) కాకుండా ఈ సాంఘికారిష్టాన్ని కాలద్రొయ్యాలి. సంతోషంగా వారంతకు వారే ఎంత డబ్బు ఖర్చుపెట్టినా, ఎన్ని కానుకలందజేసినా పరవాలేదు కాని, డబాయించి, ఆనవాయితీ అని దేవురించడంకన్నా హీనం మరొకటుండదు.

మనం ఉండేదే ఈ దేశంలో కొద్దిమంది. ఇప్పటి పరిస్థితులనుబట్టి చూస్తూంటే ఇంకో ఇరవైయ్యేళ్ళల్లో ఇక్కడికి వలసదారులుగా వచ్చేవారి సంఖ్య తగ్గిపోతుంది. సంస్కృతీసంబంధమైన ప్రక్రియలు, అనుసరించే విధానాలు మారిపోతాయి. కాబట్టి వృద్ధాప్యం గురించి ఆలోచనలున్నవాళ్ళు ముందస్తుగా తగిన బందోబస్తు చేసుకోవడం మంచిది. మన సంస్థలకు ధనరూపేణా, శ్రమరూపేణా సహాయంచేయండి. శశిగారు వ్రాసినట్టు పేరువస్తుందని, పేపరులో పేరు పడుతుందని వేలవేలడాలర్లు యివ్వకుండా సంస్కృతిపరమైన ప్రక్రియలకు, కళాకారులకు, లలితకళాప్రదర్శనలుకు విరాళాలిచ్చి వాటిని పెంపొందిస్తే మనస్సుకు శాంతి, తృప్తి మెదడుకు మేధస్సును కలిగిస్తాయి. ఉపకరిస్తాయి. మరి మీరేమంటారు.....

ఇట్లు....తమనేస్తం

......కి.ర.


# అమెరికా తెలుగు రచయితల కథాసంకలనం

*An anthology of 24 original short stories written by Telugu writers fo North America, the first complete book edited, printed and published in USA.*

Edited by Dr. Pemmaraju Venugopala Rao

Copies are available by sending a tax deductible donation of $9. 95 per copy plus $1.50 for S&H from the publisher:

Vanguri Foundation of America, Inc.
3918 Green Crest Drive
Houston, Texas 77082

Tel: (713) 493-9054
Fax: (713) 499-8179


## Obituaries

1. Mrs. Jandhyala Sudha Sagar (57) a long time resident of St. Louis, MO passed away on May 18, 1995 after a long illness due to cancer. She was a top graphic artist, social owrker, community leader and a great positive inspiration to Indians.
2. Mr. Durvasual S. Sastry (58) Attorney from Maryland passed away on July 4, 1995 due to heart attack. He was the founding member of TANA, represented India in Bhopal Gas Disaster Case and a leading community activist.
3. Dr. Uppuluri Venkata R. Rao (64) , Oak Ridge, TN passed away on July 11, 195 after a heart failure. He was the head of Mathematical Statistics at Oak Ridge National Laboratory, a positive innovative thinker, ashtavadhani, community leader and initiated many projects in India. His son Mr. Ram Uppuluri recently contested for congressional seat in Tennessee.
4. Acharya N.G. Ranga (98), freedom fighter, a well known political leader, kisan leader of Andhra Pradesh passed away in May, 1995. He represented AP in Indian Parliament continuously for 40 years.

TFAS offers condolences to all the bereaved families.

# నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి

సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

'ఊ! అయితే ఉద్యోగంలో చేరుతున్నావా రేపు, ఆల్ ది బెస్ట్. కానీ ఒక కథ చెప్దామను కుంటున్నాను, వింటావా?'

'చెప్పండి రాజ్యలక్ష్మిగారూ! ముఫైయ్యేళ్ళ సర్వీసున్న ఉద్యోగస్థురాలు మీరు. అనుభవంతో చెప్పే మీమాటలైనా సరే నాకు ఉపదేశసమానాలు.'

'చురుకైన అమ్మాయివే సువర్ణా! కాని చెప్పింది నేనుకాదు, మనువు అని పెద్దాయనొకడు – అదే, ఆడవాళ్ళకి ఎప్పుడూ స్వాతంత్ర్యం ఉండకూడదని.'

'ఆహా! నవ తరానికి పనికొచ్చే మాటే ఇది?'

'నీ ఇష్టం. ఆలోచించుకునిగదా ఏదన్నా నిర్ణయించుకోవాల్సింది మీ యువతరం'

'రైటే రాజ్యలక్ష్మిగారూ ముందు చెప్పండి, అర్థం చేసుకోవడానికి ట్రై చేస్తాను.'

'కాళిదాసు చెప్పినట్టు పాతదంతా మంచిదీకాదు కొత్తదంతా చెడ్డదీకాదు సువర్ణా! అనగా అనగా ఒక వూళ్ళో ఒక అమ్మాయి వుండేది – అప్పటికింకా ఇంగ్లీషు వాళ్ళు మన దేశాన్ని వదిలి పోలేదు. గొప్ప స్వతంత్ర సంగ్రామం జరుగుతుండేది దేశంలో, సంఘసంస్కరణకూడా అందులో ఒక భాగంగా చేపట్టారు కందుకూరివారూ, గురజాడ లాంటి వారూ. చలం స్త్రీ సమస్యలకి శ్రీకారంచుట్టాడు తనకలంతో. అందుకే తమ కూతురికి దేశోక్తసంబంధమైన పేరుపెట్టుకుని చదివించటటం మొదలుపెట్టారు ఆ అమ్మాయి తల్లిదండ్రులు. ఇంటరుదాకా చదివింది. అనేక ప్రతిఘటనల్ని ఎదుర్కొంటూ. అవ్వ! ఆడపిల్లలకి కాలేజీచదువేమిటీ? అని బుగ్గలు నొక్కుకునేవాళ్ళంతా.'

ఆపిల్ల ఉద్యోగంలోకూడా చేరింది పట్టుదలతో. మొదటి జీతం తీసుకొచ్చి తండ్రికిస్తే 'ఆడపిల్ల డబ్బుతినటం మహాపాపంకదమ్మా!' అని నిరాకరించాడు. 'మగ పిల్లాడిలా చదివించారు గదా' అని గొడవచేసింది కూతురు. చివరికి తల్లి ఆడబ్బు తీసుకుని కావడిపెట్టెలో ఏడు ఇరుకుల్లో దాచింది. కానీ బీదకుటుంబం కావటంతో ఈ అమ్మాయి తర్వాతకూడా గురుజా చాలా మంచి ఉండటంతో ఆడబ్బు తియ్యక తప్పలేదు. ఆపిల్ల జీతంవచ్చాకే ఇంటిల్లిపాదీ కాస్త కడుపు నిండా తినగలుగుతున్నారు.

కూతురికి పెళ్ళిసంబంధాలుచూడటం మొదలుపెట్టాడు తండ్రి. ఆ రోజుల్లో ఎనిమిదేళ్ళ పిల్లలకి పెళ్ళిచేసేవారు. ఎంత ఆలస్యమైనా పదేళ్ళు దాటకూడదు.

'అమ్మయ్యో! అంత ముదిరిపోయిన అమ్మాయినెవ్వడు పెళ్ళాడతాడు బాబూ! అసలది అమ్మాయే మాటయినానూ? అమ్మమ్మ కావచ్చా ఈ వయసుకి' అని అంతా ఈసడించారు.

చివరకి కష్టం మీద ఒక సంబంధం కుదిరింది. పెళ్ళికొడుకు బెనారసులో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. ఈ అమ్మాయి కాపురం అత్తగారింట్లో. మరదులూ ఆడబిడ్డలూ బోలెడు జనం ఇంట్లో. భర్త రెండు మూడు నెలలకివచ్చి వారం రోజులుండి వెళ్ళేవాడు. అప్పటి దాకా వచ్చిన ఆమె జీతమంతా అణా పైసలతో సహా లెఖ్ఖగట్టి పట్టుకుపోయేవాడు.

' ప్చ్! అప్పటికి స్వరాజ్యం వచ్చేసిందాండీ రాజ్యలక్ష్మిగారూ?'

'ఆ! దేశానికి ఎప్పుడో వచ్చేసింది గానీ మా కథానాయికకి మాత్రం భయంకరమైన బానిసత్వం ప్రారంభమైంది. ఈ టక్కులాడి తిప్పుకుంటూ ఉద్యోగమని చెప్పి ఊరేగటానికెళ్తుంటే ఇటెండు పనీ ఎవరు చేస్తారూ?' అని అత్తగారు సాధిస్తుంటే తెల్లవారుఝామునే లేచి పనంతాచేసి ఆఫీసు కెళ్ళిపోయేదామె. ఆమె తిన్నదోలేదో ఎవరిక్కావాలి? సాయంత్రం మళ్ళీ చాకిరీ, అప్పుడు గాస్ స్టౌలు కావు, కట్టెల పొయ్యిలుండేవి. రాచిప్పలు కూడా వాడేవాళ్ళు. పనిమనిషిని మానిపించేసింది కోడలొచ్చాక అత్తగారు. రోజూ డజనుమందికి వండి వార్చడమూ అంట్లు తోమడమూ అంతా పనే. పోనీ భర్త అక్కడుంటేనన్నా బావుండేది. భర్త వచ్చినప్పుడన్నా ఆప్యాయంగా మాట్లాడేవాడుకాదు. ఎంత సేపూ ఆమె డబ్బు మీదే అతని దృష్టి. ఎన్నిసార్లడిగినా బెనారస్ తీసుకెళ్ళలేదతను.

శారీరికంగా, మానసికంగా సుఖమూ శాంతీ మృగ్యమై పోయాయామెకి. ఈ చదువూ ఉద్యోగమూ లేకపోతే ఎంత బావుండేది. కాపురానికి సరాసరి బెనారసే వెళ్ళేదిగదా. పోనీ ఆర్థికస్వాతంత్ర్యం వుంది హాయిగా బ్రతుకొచ్చు కనీసం అని సంతోషించటానికేలేదు. చచ్చీచెడీ సంపాదిస్తున్న డబ్బు ఆ మొగుడుగారు నిర్దాక్షిణ్యంగా పట్టుకుపోతున్ననాడాయె, ఏ అయిదో పదో మొహాన పడేసి. చదువుకోవటానికి ఇంట్లో వీలులేదు. ఇన్నిరకాల పుస్తకాలు అప్పుడు లేకపోయినా మంచి పుస్తకాలు కొన్నివుండేవి. కన్యాశుల్కం, వర విక్రయం, చలంగారి పుస్తకాలు, వీరేశలింగం గారి రచనలు ఆంధ్ర పత్రిక, కృష్ణా పత్రిక, మొగలాయి దర్బారు నవలలు, దుర్గేశనందిని లాంటి అనువాదాలూ. శరత్‌బాబు అనువాదాలూ. చిలకమర్తివారి పుస్తకాలూ ఇలా ఉండేవి. కానీ పనంతా అయ్యి అన్నం తిన్నాక రాత్రి పూట బుడ్డిదీపం గుడ్డివెలుగులో రహస్యంగా చదువుకునేదామె.

'ఆమె విజ్ఞాన కాంక్షకి నా జోహార్లు.'

'మరే సువర్ణా! ఎన్నిబాధలుపడినా పుస్తకాలు చదవటంమాత్రం మానలేకపోయింది. అప్పుడు సినిమాలూ తక్కువే. కాంచనమాల, కన్నాంబ. రామమతిలకం, ఎస్. వరలక్ష్మి లాంటి వాళ్ళు యాక్ట్ చేస్తుండే వాళ్ళు. అంజలీదేవి కూడా వచ్చిందనుకుంటా. ఒక రోజు ఇంట్లో అంతా ఊరికెళ్ళారు చుట్టాలింటో పెళ్ళికని. ఈ విడకి ఉద్యోగంకదా వెళ్ళటానికిలేదు. తీసుకెళ్ళాలని అత్తగారికీ లేదనుకో. ఒక్కతే వుందింట్లో. అమ్మయ్య అని పనిముగించేసుకుని పుస్తకం పట్టుక్కూచుందామె. ఇంతలో తలుపు చప్పుడైంది. ఎవరొచ్చారబ్బా అనుకుంటూ వెళ్ళి తలుపు తీసింది. పెద్ద మరిది లోపలికొచ్చి తలుపు గడియపెట్టేశాడు.'

'ఊ! చదివేదేమో చలంకథలూ వేసేదేమో పతివ్రతావేషాలూ! సరే మనిద్దరం కాంచనమాల సినిమాకి వెళ్దామా? పెళ్ళయినప్పట్నించీ నువ్వొక సినిమాకూడా చూడలేదుగా పాపం' అన్నాడు.

'సినిమాకా? నీతోనా? అన్న భార్యని వదిన్ని, నాతో ఇట్లా మాటాడతావా ఛీ!' అన్నదామె.

'అబ్బో! నే చెప్పాలా పతివ్రతా వేషాలనీ, అక్కడ నీ మొగుడేమో కుసుమ్‌దేవితో ఊరేగుతున్నాడు. నువ్వెందుకిలా బాధపడాలి. నా మాట విను. నన్ను నమ్ముకో, సుఖ పెడతాను. గవ్వకన్ను చీరకొని పెడతాను. నువ్వుకట్టుకునే పాతచీరలు చూస్తున్నాగా' అన్నాడు మరిది.

' నీ విశాల హృదయానికి కృతజ్ఞురాల్ని నాయనా! నువ్వు నా బిడ్డవనుకుంటున్నాను. ఆ తర్వాత నీ ఇష్టం ' అంటూ అతని కాళ్ళమీద పడిపోయింది. ఏమనుకున్నాడో గాని అతను 'సరే నీ ఖర్మ నీకీ బతుకే రాసిపెట్టివుంది గాబోలు' అని వెళ్ళిపోయాడు.

'అమ్మయ్య బతికించాడు. ఆయనెవరోకాని మంచివాడే పాపం.'

'అలాగే అనుకోవాలి సువర్ణా! భర్త సంగతి తెలీకనే పోను, అతనూ చెప్పకపోతే. తన కష్టార్జితం, తన జీతం మొగుడికీ ప్రియురాలికీ పనికొస్తోందన్నమాట. ఇందుకేనా తండ్రి తనని చదివించింది రెక్కలుముక్కలు చేసుకుని. ఆహా! ఇదేం బ్రతుకు? స్త్రీలు విద్యావంతులైతే సమస్యలు దూదిపింజెల్లా ఎగిరిపోతాయి. వాళ్ళకాళ్ళమీద వాళ్ళు నిలబడితే మగవాడి ఆరళ్ళు నశించిపోతాయి అనుకున్నారు పాపం అమాయకసంఘకర్తలు. ఆడవాళ్ళ బాధలు రెట్టింపు అవుతాయని ఊహించలేకపోయారు. అదే చదువుకోని స్త్రీలు ఇంటిని ఎట్లా ఏలేస్తున్నారో ప్రత్యక్షంగా కనబడుతుంది. విద్య యొసగిన వినయం వల్ల విద్యావంతులైన స్త్రీలు రాక్షసంగా ప్రవర్తించ

లేకపోతున్నారు. మొగుణ్ణి గుప్పెట్లో పెట్టుకోలేకపోతున్నారు. ఎంచేతనో అత్తమామలు కూడా మామూలు ఆడవాళ్ళని అంతగా హింసించినట్లు కనబడదు. ఒకవేళ హింసించినా వాళ్ళ రియాక్షనే వేరుగా వుంటుంది. అజ్ఞానమే అదృష్టం కాబోలు. వాళ్ళ బాధలు వేరు. అయినా సాధారణంగా ఇంటికి కావలసినసరుకులు మగవాళ్ళే తెస్తారు. తెస్తేనే వండుతారు భార్యలు. పండగ పండక్కీ నగలో చీరలో కొంటారు భార్యలకి. ఆడవాళ్ళంతా మధ్యాహ్నం పూట ఉబుసుపోకకి ఒకచోటచేరి ఆశమ్మ పోశమ్మ కబుర్లు చెప్పుకుంటారు. తమ పిల్లల్ని తామే సొంతంగా పెంచుకుంటారు. వాళ్ళకున్న టెన్షన్స్ చాలా తక్కువ. కథ చెప్తానని సోది చెప్తోందేమిట్రా ఈవిడ అనుకుంటున్నావా సువర్ణా! ప్రతి ఉద్యోగినీ ఆలోచించాల్సిన విషయాలు చెబుతున్ననానమ్మా. అట్లా కష్టాలుపడుతూనే ముగ్గురు పిల్లలకి తల్లైంది మా కథానాయిక. కాలక్రమాన అత్తమామలు పోయినారు. కుసుమ్ వదిలెయ్యటంతో భర్త ఇంటికొచ్చేశాడు. పెద్దతనం, ఆయనకీ సంపాదన లేదు. అట్లాగే అవస్థపడి అమ్మాయిలిద్దరికీ సంబంధాలుచూసి పెళ్ళిళ్ళుచేసింది. భర్త ఊరికే పీటలమీద కూచుని కన్యాదానం చేశాడు. అది ఆమెకి పెద్ద ఫేవర్ చెయ్యటమన్నమాట.

ఇకపోతే కొడుకు – చిన్నప్పటినుంచీ ఇంట్లో వున్న అనిశ్చిత వాతావరణం వల్ల మేధకుడిగా కనబడతాడు. ఏదో ఉద్యోగంలో చేరాడన్నమాటేగాని ఉత్సాహంగావుండడు. తల్లిని ఉద్యోగం మానేసి ఆ వచ్చినడబ్బు తమకి చెరిసగం ఇవ్వమని నిషేధించారు కూతుళ్ళు. కుదరదని ఖచ్చితంగా చెప్పిందని ఇంటికి రావడమేమానేశారు. మంచాన్ని అంటిపెట్టుకున్న ముసలాయన మేధకుడైన కొడుకూ, మూడేళ్ళలో రాబోతున్న రిటైర్‌మెంటూ వీటితో భవిష్యత్తు ఎట్లాగురా అని భారం మొయ్యలేక సతమతమై పోతున్నదావిడ. పోనీ కొడుక్కి నచ్చచెప్పి పెళ్ళిచేద్దామన్నా ఆ వచ్చే పిల్ల...అమ్మో! ఇంకా బాధలు పెడుతుందేమోనని భయం, జీవితమంతా ఎవరి చేతిలోనో ఒకరి చేతిలో బాధలాయె. ఒక్క కన్నవాళ్ళుతప్ప ఆదరించి మాట్లాడినవాళ్ళు లేరు.

'ఉండండి ఆంటీ, మీకు బాగా దగ్గొస్తోంది. మంచి నీళ్ళు తీసుకొచ్చాను తాగండి. రేపో ఎల్లుండో డాక్టరు దగ్గరికివెళ్దాం. ఆధునికత సంతరించుకున్న అనంత విజ్ఞానంతోపాటు ఆత్మ స్థైర్యం కూడా గల అమ్మాయిగా మీ కథకి నేను ముగింపుచేస్తాను. నచ్చుతుందో లేదో మరి మీకు!'

' నువ్వలా సిగ్గుపడటం ఎప్పుడూ చూడలేదు నేను. నువ్వేం చెప్పినా నాకు నచ్చుతుంది. మా కాలంలో కన్నా ఇప్పుడు మీకున్న అవకాశాలు ఎక్కువ. పోరాట ప్రారంభంలో ఎవరైనా కష్టపడాల్సిందేగా. అడవిలో రోడ్డువేసుకుంటూ పోయే వాళ్ళకి కష్టం గాని తర్వాత ఆ రోడ్డు మీద ప్రయాణించే వాళ్ళకి సుఖమేగా. వుమెన్ ప్రొటెక్షన్ వింగు ఫోర్ నైంటీ ఎయిట్ బై ఏ – పిల్లల్ని పెంచడానికి క్రెషలూ చాలా వున్నాయిగదూ మీకు?'

' స్వరాజ్యలక్ష్మిని ఆంటీ! ప్రక్కదారి పట్టిస్తున్నారు కావాలని కథని. నేనేమంటున్నానంటే ఉద్యోగం తప్ప కట్నం ఇవ్వలేని నాలాంటి అమ్మాయి మీ కథాఆనాయికకి కోడలై నెత్తిమీద పెట్టుకు చూసుకుంటుందని...'

'సువర్ణా! నిజంగా అంటున్నావా అమ్మా! జీవితం చివర్లోనన్నా ఈ స్వరాజ్యలక్ష్మి సుఖ పడుతుందంటావా?'

'ఓ యస్‌గా నండీ! ముందు జాయినింగ్ లెటర్ ఎలా ఇవ్వాలో చెప్పండి' అంది. •

BURGdORff
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

# అమెరికాలో దశమ తానా మహాసభలు

శ్రీనివాస్

మరో రెండేళ్ళు గడచిపోయి తెలుగు మహాసభలు ఈసారి చికాగోలో జరుగబోతున్నాయి. దానితో అలజడి మళ్ళీ యీ–మైల్, పత్రికలద్వారా, నోటిగుసగుసలు గాసిప్‌లద్వారా మొదలైంది. ముఖ్యంగా రాజకీయనేతల గురించే. కార్యకర్తలు మాకు వీటితో సంబంధంలేదు, పోయినసారికన్నా ఘనంగా చేస్తున్నాము అని చాటుమాటుగా, తానా పత్రికలలోనూ చెబుతున్నారు. గత ప్రపంచ మహాసభలకు సుమారు పదివేలదాకా వచ్చినా, చక్కగా రెండుపూటలా పండుగభోజనాలు పెట్టి, కనులకింపైన సాంస్కృతిక కార్యక్రమాలనేర్పాటుచేసి చాలామందిని సత్కరించారు, సన్మానించారు. అయితే ప్రతిసభలోనూ కొన్నిలోటుపాట్లు ఉంటాయి. ప్రతిదీ డబ్బుతోకూడుకున్న వ్యవహారం. ఉన్నంతలో పకడ్బందీగానే జరిగింది.

అసలు తానా ఏర్పడింది సమైక్యతకోసం. నలుగురం ఓ పంచనచేరి ఓ రెండురోజులు మన సంస్కృతి, సాహిత్యం, మన సాంస్కృతికవారసత్వం నెమరువేసుకుని ఆనందించడానికి. కానీ యీమధ్య వ్యాపారసంబంధమైన ప్రక్రియలు ఎక్కువవుతున్నాయి. చీరెలు, నగల షాపులు, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాలు నిండేకొద్దీ రాజకీయాలకు కూడా ప్రవేశమేర్పడింది. అదేగాక, వేద, వైద్య, మత సంబంధమైనవాటికి కూడా తానా సభలలో స్థానమేర్పడింది. ఈ వ్యాపారైకవ్యవహారాలకు వేర్పరుస్తేగానీ, ఈ రాజకీయవాదుల గొడవలేకుండా మన సాంస్కృతిక, సాంఘిక,సాహిత్య, సామాజిక లోటుపాట్లను చర్చించుకోవడానికి అవకాశం దొరకదు. కానీ యింతవరకు ఈ సభలకొచ్చిన రాజకీయవేత్తలందరూ బాగానే వ్యవహరించారు. తెలుగుదేశం ముఖ్యమంత్రిగారు రాబోతూంటే మంచిదేకదా. వారితోబాడు మరికొందరు వస్తున్నారంటే వద్దనడానికి మనమెవ్వరం? సభలు అందరి సొత్తేకదా! అసలు ఈ వ్యాపారవ్యవహారాలతోనే వచ్చింది (1983 లోననుకుంటా వీటిని ప్రారంభించింది.) చిక్కంతా. ఇక్కడి పెట్టుబడులను ఆకర్షించడానికని, తమ స్వంతానికి తానా సభలను వాడుకోవడం వల్ల తెలుగువారు రెండు పార్టీలుగా చీలిపొయ్యారు. అసలు తానాకు ఓ ట్రస్టీబోర్డును, సీనియర్ సలహాదారులతో ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

ఈ మధ్య ఈ కంప్యూటర్ల రాకతో, యీ మైల్ మరో వార్తావాహిని, వ్యర్థప్రసంగాలకు మూలంగా తయారైంది. ఈ మధ్యవచ్చిన కాలేజీ విద్యార్థులు చాలామందికి మన తానా గురించి మంచిగా చెప్పినట్లులేదు. అదీగాక వాళ్ళు పాల్గొన్న సభలు కూడా తక్కువే. అందుకని వాళ్ళు వింత వింత అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. వాళ్ళకు, క్రొత్త వాళ్ళకు, యిక్కడిపిల్లలకు నిజానిజాలు చెప్పడాన్కి, హెచ్చరింతడానికి, మంచి సలహాలనివ్వడానికి ఈ ట్రస్ట్‌బోర్డ్ ముఖ్యమని నాకు తోస్తోంది. రెండేళ్ళకొకసారి ఎన్నికైన అధ్యక్షులు తమ యిష్టానుసారం తానాను నడిపించకుండా అవిచ్ఛిన్నతకోసం ఈ ట్రస్ట్‌బోర్డ్ వ్యవహరించగలదు.

దశమ సభలలో వివిధరంగాల్లో నిష్ణాతులైనవారికి అవార్డులు ముందుగా ప్రకటించడం మొదటిసారి. సభ్యులు మద్దతునిచ్చి అతిథులను రప్పించడం కూడా మొదటిసారే. ఈ విధంగా ఉంటూంటే ఈ సభలు బ్రహ్మాండంగా ఉండేటట్టు కనిపిస్తూంది. మూడురోజుల్లోనూ ముచ్చటగా మన తెలుగుతనం చూపుకోవడానికి, పాతస్నేహితులను పలుకరించుకోవడానికి మంచి అవకాశం. వెళ్తారుగా....నమస్తే!

(ఈ వ్యాసం దశమ తానా సభలకు ముందుగానే వచ్చింది. సభల–ననంతరం సమీక్షలను ఈ సంచికలోనూ, ముందు వచ్చే సంచికలలోనూ చూడవచ్చును.....కి.ర.)

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

## TELUGU JYOTI'S 20 QUESTIONS OF THE MONTH

126 TH EDITION

Topic: **FOOD** - *Bharati Kalasapudi,* New Hyde Park, NY

( Every month 20 questions are being presented here. Answers could be found elsewhere in the magazine. readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated)

1.Name six so-called vegetables that are really fruits?
2. What are the five basic foods of Food-Pyramid?
3.Where do people eat grasshoppers?
4. What is main protein supply for the Libinza tribe people of Zaire?
5. Who were the first people to freeze food as a preservation method?
6. When was the process of canning food invented?
7. What method do astronomers use to preserve food?
8. What does the precess of irradiation do to food?
9. What is the origin of the word 'sandwich'?
10. What is the root of ginger plant used to aid?
11. What does tea do for your teeth?
12. Why do doctors suggest small amounts of cola for asthma?
13. Where does Aspirin come from ?
14. How does a red hot pepper help your body?
15. What to apples help cure?
16. What is the oldest cough medicine?
17. What does recent research indicate about broccoli?
18. what is Irish potato famine?
19. What was garlic used for during world war I?
20. What is common between OXFAM and CARE?

( Answers 38 )





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.








**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# హైదరాబాదు లేఖ – జూలై 1995

రాష్టంలో జరిగిన మూడు ఉపఎన్నికలలో(టెక్కలి, భీమవరం, గోరంట్ల)తెలుగుదేశం ఘనవిజయం సాధించింది. దేశంలోని మిగిలిన ఉపఎన్నికలలోకూడా కాంగ్రెసు దెబ్బతిన్నది. ఉత్తరప్రదేశ్‌లో ములాయంసింగ్‌యాదవ్ ప్రభుత్వం బర్తరఫ్ చేయబడింది. బహుజనసమాజ్‌పార్టీనేత మాయావతి, భారతీయజనతాపార్టీసహాయంతో ముఖ్యమంత్రిపదవి చేపట్టింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలపై ఈసంఘటన తీవ్రపరిణామాలను ప్రసరిస్తుంది. ఆంధ్రరాజకీయరంగంలోని భీష్మపితామహుడు ఎన్.జి. రంగా కన్నుమూశారు. విజయవాడలోని బి.జె.పి నాయకుడు బోనువెంకటేశ్వరరావు అస్తమించారు.

కేంద్రమంత్రివర్గం విస్తరించారు. కొత్తగవర్నర్లు నియమింపబడ్డారు. నక్సలైటుసంస్థలపై నిషేధం రాష్ట్రప్రభుత్వం తాత్కాలికంగా తొలగించింది. విశ్వహిందూపరిషత్ పై నిషేధం రద్దుచేయబడింది. అక్టోబరులో మళ్ళీ పెద్దఎత్తున 'ఏకాత్మతారథయాత్రలు' ప్లాన్ చేస్తున్నారు. ఎన్.టి.ఆర్. బాలమురళిని తెలుగువిశ్వవిద్యాలయం ప్రొ–ఛాన్సలర్‌గా నియమించడంతో లోగడ చెలరేగినవివాదం సమసిపోయింది.

సుప్రసిద్ధ ఇంజనీర్ కె.ఎల్.రావుగారి సంస్మరణ సభ పుచ్చలపల్లిసుందరయ్య విజ్ఞానమందిరంలో జరిగింది. బి.ఎ.వి.శాండిల్య ప్రథమవర్ధంతి సందర్భంగా రవీంద్రభారతిలో జరిగినసభకు సమాచారశాఖామాత్యులు దాడి వీరభద్రరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్రీ చాగంటి కపాలేశ్వరరావు(జర్నలిజం), శ్రీరామక్రిష్ణారావు(టి.వి.), శ్రీ బండారు శ్రీనివాసరావు(ఎ.ఐ.ఆర్.)లకు ఈసందర్భంగా విశిష్టసత్కారం జరిగింది. మంచికి మరోపేరైన ప్రముఖరచయిత్రి, డాక్టరు కె.వి. కృష్ణకుమారిగారికి త్యాగరాయగానసభలో సత్కారం జరిగింది. అక్కినేని ప్రభృతులువచ్చి ఆశీస్సుల నందజేసారు. జి.టి.వి.లో మహాత్మాగాంధీని 'బాస్టర్డ్' అని తిడుతూవచ్చిన ప్రోగ్రాం చర్చనీయాంశమైంది. లోగడ మాయావతి, కాన్షీరాంలు గాంధీని సైతానుకొడుకు అని తిట్టినపుడు అంతా మిన్నకున్నారు. అందువల్ల ఇవాళ టి. వి.లో గాంధీనితిట్టే ప్రోగ్రాములు రావడంలో ఆశ్చర్యమేముంది? మహాపండితుడు, వక్త శ్రీసంతానంగోపాలాచార్యులు కన్నుమూశారు. జగన్నాథరావుగారి 'తపోవన్'లో నేను వరుసగానిర్వహించిన 'సౌందర్యలహరీరహస్యాలు' కార్యక్రమం ఎంతోప్రయోజనాన్నిసాధించింది. ఈస్టడీసర్కిల్ న్యూజెర్సీవంటి ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవలసిన సమయంవచ్చింది.

ఆచంట వేంకటరత్నంనాయుడుగారి పౌరాణికనాటకసప్తాహం నగరంలో రసజ్ఞులను అలరించింది. ప్రముఖఇంజనీర్ కె.ఎల్.రావుగారి ఏనిమిదవవర్ధంతిని విజ్ఞానదీపికవారు జరిపిన సందర్భంగా గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించారు. ఇటీవల ఉన్నట్లుండి తెలుగు పౌరాణికనాటకాలకు నగరంలో గిరాకీ పెరిగిందనడానికి ఇవి ఉదాహరణలు. శ్రీమతిఉమారామారావుగారిబృందం తమిళనాడులో మెలట్టూరువెళ్ళి యక్షగానప్రదర్శనయిచ్చి ప్రశంశలందుకున్నారు. సురవరంప్రతాపరెడ్డిగారి శతజయంతి ఉత్సవాలుహైదరాబాదులో ప్రారంభమైనాయి.

నార్వేనుండి ప్రయాగమురళీకృష్ణ విశాఖపట్టణంవచ్చి ఎంతోశ్రద్ధాసక్తులతో కుమారునిఉపనయనం భారతీయపద్ధతిలోజరుపుకొని తమస్వదేశాభిమానం చాటుకున్నారు. ఆ ఉత్సవంలో నేను 'భువనవిజయం' వేశాను. ఎన్.టి. ఆర్. 73వ జన్మదినవేడుకలు రాష్ట్రమంతా వైభవోపేతంగా జరిగాయి. హైదరాబాదుజిల్లా( జంటనగరాల) 'కళానీరాజన' పురస్కారం, ఈసందర్భంగా రాష్ట్రప్రభుత్వం పక్షాన సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీయం.నరసింహులు 'ఉత్తమసాహితీవేత్త' అవార్డునాకు అందజేశారు. నృత్యం, చలనచిత్రం, నాటకంవంటి రంగాలకుచెందిన రాష్ట్రస్థాయి అవార్డులు పి.శాంతకుమారి, పి.టి.రెడ్డి, బుర్రకథనాజర్, కోరాడవంటివారు అందుకున్నారు. అవార్డులు వివిధరంగాలలో పొందినవారిలో శ్రీమతి ఉమారామారావు, పురాణం పురుషోత్తమశాస్త్రి(సంగీతం), రాజనాల(సినిమా) కూడా ఉన్నారు.

వివాహంతరువాత కొంతకాలం తెరమరుగైన వాణిశ్రీ ఇప్పుడుమళ్ళీవిజృంభించింది. ప్రముఖనటి భానుమతికి వంశీ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఘనసన్మానం జరిగింది. విలువైన స్వర్ణకంకణం, నగదుబహుమతి అందజేశారు. శ్రీమతిలక్ష్మీపార్వతి రచించిన లలితగీతాల సాంస్కృతికకార్యక్రమం ఏర్పాటుచేయడం ప్రత్యేక ఆకర్షణ.

ప్రముఖజర్నలిస్టు ఐ.ఎస్.చారి కన్నుమూశారు. ప్రముఖనటి జమున కుమారుడు వంశీకృష్ణకు మద్రాసులోవివాహమైంది. పి.వి.గారి 'నాలుగేండ్లపాలన' విజయోత్సవాలు జరిగాయి.

హైదరాబాదులోని కవాడీగూడా శంకరాచార్యమఠంలో శ్రౌతశైవ రాష్ట్ర సదస్సు పెద్దఎత్తున జరిగింది. 'మహానగర్' సాయంకాలంపత్రిక ఉదయంవచ్చే పత్రికగా మారింది. ఈనాడు పేపర్‌పై పోటీగా 'వార్త' అనేదినపత్రిక త్వరలో రాబోతున్నది. ఎన్.టి.ఆర్. బ్రిటన్ పర్యటనచేసి వచ్చారు. తెలుగుభాషాసంఘం అధ్యక్షునిగా గజ్జెల మల్లారెడ్డినితొలగించి, ప్రొఫెసర్ తూమాటి దోణప్పను నియమించారు. తాత్కాలికంగా వాతావరణం చల్లబడ్డా నీటికొరత, విద్యుత్‌కొరత అలాగే ఉంది. బర్మింగ్‌హాంలోని తెలుగు ఫెడరేషన్ సభలకు ముఖ్యమంత్రి వెళ్ళి చికాగోలోని తానా సభలకు వెళ్ళకపోవటం ఇక్కడ ప్రముఖ చర్చనీయాంశం అయింది. వివరాలు మళ్ళీవ్రాస్తాను. వచ్చేనెల కలుద్దాం. అందాకా సెలవు.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, ఏప్రిల్ 25, 1995. 2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

(పై లేఖలో కొన్ని వార్తలు సవరించబడ్డవి.....కి.ర.)

భావగీతిక 3

**చెలియ నడిచెను**

నాదు 'కవితాసీమ' ధన్యమాయె!
నా హృదయరాణి ఇచట నడయాడె, కాన!

—పి. కుసుమకుమారి
*Hyderabad, AP*

# ఆ రోజులే వేరు

శ్యామలదేవి దశిక, North Brunswick, NJ

ఆ మధ్య ఎప్పుడో నేను జ్యోతిలో రాసిన 'నా అమెరికా అనుభవాలు' చదివిన ఫ్రెండ్స్ పార్టీలోను, ప్రోగ్రామ్స్‌లోను అక్కడ ఇక్కడ కలిసినప్పుడు మీ ఆర్టికల్ బావుందండీ అనో, లేక చాలా సహజంగా ఉంది, మీరు రాసింది చదువుతుంటే మా అనుభవాలుకూడా గుర్తొచ్చి నవ్వుకున్నామండీ అనో అనటం మా వారి చెవిలో తరచుగా పడుతూవచ్చింది. మొన్న ఒక రోజు పార్టీ నుంచి తిరిగి వస్తుంటే ఏమిటోయి నీ సంగతే రాసేసుకొని కాంప్లిమెంట్స్ పుచ్చేసుకుంటున్నావు, మరి మా అనుభవాలు కూడా కొంచెం రాయచ్చుకదా అన్నారు.

40 ఏళ్ళ కిందట ఫారెన్ కంట్రీస్‌కు వెళ్ళటం, అందులోనూ మిడిల్ క్లాస్ ఫామిలీస్‌లో చాలా అరుదుగా ఉన్న ఆ రోజుల్లో వాళ్ళ అన్నయ్యగారు ఈ దేశం వచ్చారు. స్వయంకృషితో కష్టపడి పైకి రావడమే కాక, ఆ రోజుల్లో ఎవరూ తీసుకోని నిర్ణయాన్ని తీసుకొని ధైర్యంగా పట్టుదలతో ఈ దేశం వచ్చిన వాళ్ళ అన్నయ్యను గురించి ఈ నాటికి గర్వంగా చెప్పుకుంటారు తమ్ముళ్ళందరు. అలా అమెరికా దేశం వచ్చిన వాళ్ళ అన్నయ్య తిరిగి 10 ఏళ్ళ తర్వాత ఇండియాకు వచ్చినప్పుడు ఆయనతో కలిసి గడిపిన అనుభవం ఒక్క మావారికే కాదు, ఇంట్లో ప్రతి ఒక్కరికి అది ఒక మరపురాని అనుభవం. అప్పట్లో అలా విదేశాలు వెళ్ళిన వాళ్ళు ఎన్నో ఏళ్ళకు గాని రాగలిగేవారుకాదు. కానీ ఈ రోజుల్లో చిన్నవాళ్ళ దగ్గరనుంచి ముసలివాళ్ళ దాకా ఏదో ప్రక్క ఊరికి వెళ్ళినంత తేలికగా, అమెరికానుంచి ఇండియాకు, ఇండియానుంచి అమెరికాకు తిరగే వైనం చూస్తే నా చిన్నతనంలో ఏ వసతులులేని పల్లెటూరిలో దొంగల భయం చేత ఏమాత్రం పంట డబ్బు చేతికివచ్చినా వెంటనే బ్యాంకులో వెయ్యడానికి నాన్నగారు అప్పటికప్పుడు బయలుదేరి 10 మైళ్ళ దూరంలో ఉన్న టవునుకి వెళ్ళి, మళ్ళీ సాయంకాలానికల్లా తిరిగి రావడం గుర్తుకొస్తూ వుంటుంది. అమెరికా వెళ్ళిన 10 ఏళ్ళ తర్వాత మొదటిసారిగా ఆయన ఇండియా వస్తున్నారంటే ఇంట్లో అందరు ఆనందించి ఉక్కిరి బిక్కిరి అయిపోయారు!

అమెరికానుంచి వస్తున్న అన్నయ్యతో ఎలా మాట్లాడాలో! అన్నయ్య ముందు ఎలా బిహేవ్ చెయ్యాలో అని పిల్లకారైన తమ్ముళ్ళందరికీ ఒకటే కంగారు! అన్నయ్య రాగానే పెద్ద పెద్ద వాళ్ళందరూ ఇవ్వబోయేపార్టీలకు అన్నయ్యతో వెంట వెళ్ళవచ్చని తమ్ముళ్ళందరు ముందుగానే ప్లాన్లు వెయ్యడం మొదలుపెట్టారు. వీళ్ళు అనుకున్నట్టుగానే ఎంతో మంది చాలా పెద్ద ఎత్తులో ఇతను ఫారెన్ నుంచి వచ్చిన బిగ్ మాన్ అని మూన్‌లైట్ డిన్నర్లు, బఫే లంచ్‌లు ఏర్పాటు చేశారు. అమెరికానుంచి అన్నయ్య తెచ్చిన షర్టు ఇరికించి, టైలు బిగించి, ఆలస్యం చేస్తే అన్నయ్య ఎక్కడ వెళ్ళిపోతాడో అని ముందుగానే రెడి అయికూర్చున్నారు తమ్ముళ్ళు. అన్నేళ్ళ జీవితంలో సర్వీసులో ఉన్నప్పుడు కూడా ధోవతి తప్ప వేరే కట్టి ఎరుగని వాళ్ళ నాన్నగారు కొడుకు హోదాకు తక్కువగా వుండకూడదన్న సదుద్దేశంతో పాంటు, షర్టులో గెటప్ మార్చేశారు. నాకు అలవాటు లేదు మొర్రో అంటున్నావినకుండా వాళ్ళ అమ్మచేత జపాను సిల్కు చీర కట్టించి, అందరు అన్నగారి కోసం వెయిట్ చేస్తుంటే, ఆయన మల్లెపువ్వులాంటి చలువ చేసిన ధోవతి, ఖద్దరు సిల్కు లాల్చి ధరించి, మెత్తటి ఆకు చెప్పులు వేసుకొని 'అందరూ రెడీయే కదా ఇంక వెళ్దామా' అంటే ఎవ్వరికీ నోట్లో మాటరాలేదుట!!

అన్నయ్యలో పెద్ద పెద్ద హోటళ్ళకు వెళ్ళి అటుపైన పోజులు కొట్టవచ్చనుకున్నారు తమ్ముళ్ళందరు. కాని బయలుదేరిన ప్రతిసారి దోవలో రోడ్డు పక్కన అమ్మే ముంతకింద పప్పు కోసం పరిగెత్తే అన్నయ్యని, బండిపక్కనే నుంచొని మిరపకాయ బజ్జీలు తింటూ ఆనందంలో తేలిపోతున్న అన్నగారిని వాళ్ళ ఫ్రెండ్స్ ఎక్కడ చూస్తారో అని వీళ్ళ ప్రాణం బిక్క చచ్చిపోయేది. ఆ మాటకొస్తే మావారు మాత్రం ఏం చేసారనుకున్నారు ఈ మధ్య ఇండియా వెళ్ళినప్పుడు మా ఊళ్ళో కూరలు తీసుకురావడానికి వెళ్తున్న మా అన్నయ్యతో ఏమి తోచలేదంటూ మావారు కూడా వెంట వెళ్ళారు. అక్కడ చిన్న కొట్టులో అప్పుడే తాజాగా సీసాలో నింపుతున్న నూజీడీలను చూసి నోరూరిపోయి, మా అన్నయ్య మీకు వేరేచోట ఇంతకంటే మంచివి నేను తెప్పించి పెడ్తాను బావగారు అంటున్నా వినకుండా ఆ సీసాడు కొనేసుకున్నారు. మా అన్నయ్యకు వెంటనే 'ఫలానా శాస్త్రిగారి అల్లుడు (అందులోనూ ఫారెననించి వచ్చి) బడ్డీకొట్టులో జీళ్ళు కొనుక్కు తిన్నారని' ఊరంతా చెప్పుకునేసీను వాడి కళ్ళముందు కనిపించిందేమో చరచరా ఇంటికి వచ్చి ఇదిగో మీ ఆయన్ని ఇంకెప్పుడూ నాతో బయటకు తీసుకెళ్ళను అంటూ గబగబ బావి దగ్గరకు వెళ్ళి అదేపనిగా స్నానం చెయ్యడం మొదలు పెట్టాడు. ఇంతలో మావారు అదేమిటోయి మీ అన్నయ్య నన్ను అలా వదిలేసి వచ్చేస్తాడేమిటి అంటూ, జీడీ మహా రుచిగా ఉంది ఎన్ని రోజులైందో తిని అంటూ నాకూ ఒకటి అందించారు.

ఇంతకూ వాళ్ళఅన్నయ్య ఇలాంటి పనులు చేస్తున్నాడని, కొద్ది రోజులు పోయాక ఆయన 'ఏరా అలా వెళ్దాం వస్తార్రా' అని అడిగితే ఎవరిమట్టుకు వాళ్ళు నాకు పనుందంటే నాకు పనుందని తప్పించుకునేవారట! మెడిసిన్ ఫైనల్ ఇయర్‌లో ఉన్న పెద్ద తమ్ముడిని మెడికల్ కాలేజీ ప్రిన్స్‌పాల్ 'మీ అన్నయ్యను మన ఇన్‌స్టిట్యూట్‌కు తీసుకురావోయి' అంటే ఇరకాటంలో పడి అన్నయ్యా ఈ ఒక్కసారికి పాంటు వేసుకురా (సూటు సంగతి దేముడెరుగు) నీకు పుణ్యం వుంటుంది అని ప్రాధేయపడ్డాడట!! మగ పిల్లాడుగా పుడితే మంచినీళ్ళు కూడా ముంచుకు తాగక్కరలేదనుకునే ఆ రోజుల్లో అమెరికానుంచి వచ్చి కూడా అమ్మతో వంటింట్లో కబుర్లు చెబుతూనే ఆవిడకు పనుల్లో సాయం చేసే మా అన్నయ్య గ్రేట్‌నెస్ ఆ రోజుల్లో తెలిసింది కాదు మాకు అని అంటూవుంటారు మావారు.

ఫారెన్ నుంచి కొడుకు వస్తున్నాడన్న సంబరంలో ఇంటికి రంగులు వేయించారు మా మావగారు. ఆ రంగులు వేసే పనివాళ్ళను చూసి వాళ్ళ అన్నయ్య 'అమెరికాలో ఇలాంటి పనులన్నీ మేమే స్వయంగా చేసుకుంటాం' అని అంటే పైకి ఏమి అనలేక పక్కకు వాళ్ళి తన మాటలు నమ్మడానికి మనం ఏమన్నా చెవుల్లోపువ్వులు పెట్టుకున్నామా? మన దగ్గర కోతలు కోస్తున్నాడు అని క్రాపులు సరి చేసుకున్నారు. ఒక రోజు బయటరోడ్లు ఊడ్చేవాళ్ళను చూసి మా బావగారు క్యాజువల్‌గా 'అమెరికాలో ఇలా రోడ్లు శుభ్రం చేసే వాళ్ళకు, చివరకు పాయిఖానా (సారీ ఏమి అనుకోకండీ ఎటాచ్‌డ్ బాత్‌రూము అనే మాట ఊహకే అందని ఆ రోజుల్లో ఈ మాటే వాడుకలో ఉండేది' క్లీన్ చేసేవాళ్ళకు అయినా సరే అందరికి కార్లు ఉంటాయి.' అని చెప్పారుట. దాంతో మావారు అబ్బ వాళ్ళెంత లక్కీ ఫెలోస్ కదా అనుకొని వెంటనే ఆ చీపుళ్ళతో, తట్టలతో ఆ గెటప్‌లో వాళ్ళు కారులో కూర్చుంటే ఎలా వుంటుందో ఊహించుకోవటం మొదలుపెట్టారుట!!

అమెరికానుంచి ఫలానా వారి అబ్బాయి వచ్చారని ఎక్కడెక్కడివాళ్ళు వచ్చేవారుట పలకరించడానికి. ఆ రోజులే వేరు అని అంటూఉంటారు మావారు. ఇండియాలో పుట్టి పెరిగి పై చదువులకోసం అమెరికా వెళ్ళిన మా బావగారిని చూసే ఆనందంలో తబ్బిబ్బు అయిపోతే, ఇంక అమెరికాలో పుట్టి అమెరికాలో పెరుగుతున్న వాళ్ళ అమ్మాయి మొదటిసారిగా ఇండియా వచ్చినప్పుడు చేసిన హడావుడి ఇంక చెప్పనక్కర లేదనుకుంటాను! తెల్లగా ఉంగరాల జుట్టుతో దొరసానికి మల్లే ముట్టకండీ మాసిపోతుందన్నంత సుకుమారంగా ఉన్న ఆ అమ్మాయిని అందరు మ్యూజియమ్‌లో ఒక అపురూపమైనవస్తువును చూసినంత వింతగాను, ఆశ్చర్యంగాను చూసేవారు. కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అమెరికన్ యాక్సెంటులో ఇంగ్లీషులో గడగడ మాట్లాడేస్తుంటే ఎవ్వరికి ఒక్కముక్క అర్థం కాక పోయినా మా అత్తగారి దగ్గరనుంచి ఇంట్లో అంట్లు తోమే అప్పలమ్మదాకా అందరు మహా సంబర

పడిపోయారు! ఆవకాయ ముక్కల్ని దొడ్లో పంపుకింద కడిగి పారేసి పరపరా నమిలి తింటుండే అందరు ఓహో! ఇది అమెరికా పద్ధతి కామోసు అనుకున్నారు.

ఈ మధ్యనే రిటైరయి తరచు ఇండియా వెళ్ళి వస్తున్న మా బావగారిని చూసి ఒకసారి ప్లేన్‌లో పక్కనే కూర్చున్న యంగ్‌స్టర్స్ పాపం ఎవరో పెద్దవాళ్ళు, వాళ్ళ పిల్లల్ని చూడటానికి అమెరికా వెళ్తున్నారు కామోసు అనుకొని ఏమైనా హెల్ప్ కావాలా అని అడిగారట! ఆ తర్వాత ఈ సంగతి ఆయన నవ్వుతూ సరదాగా చెప్పినా ' కందకు లేని దురద కత్తిపీటకన్నట్టు' మా వారికి మాత్రం గొంతువరకు కోపం వచ్చేసింది. ఆ పిల్లకాకులకు ఎంత ధైర్యం మా అన్నయ్యని పట్టుకొని అంత మాట అంటారా అని ఆ చూడని వాళ్ళ మీద విరుచుకు పడుతూంటారు!

ఉత్తరాలు రాయడంలో పరమ బద్ధకిష్టి అయిన మా తమ్ముడు ఎప్పుడంటే అప్పుడు ఇండియాకు ఫోన్ చేసి వాళ్ళావిడతో మాట్లాడినంత క్యాజువల్‌గా, తీరుబడిగా మాట్లాడేవారిని చూసినప్పుడల్లా 'ఏమిటో రోజులు మారిపోయాయి' అని అంటూ వుంటారు మావారు. 40 ఏళ్ళ కిందట ఆ రోజుల్లో ప్రాణంమీదకు వస్తే తప్ప ఫోను చేసేవారు కాదు. ఫోన్ కాల్ బుక్ చేస్తే ఏ రెండు మూడు రోజులో పట్టేదట కనెక్షన్ రావడానికి. ఈ రెండు రోజులు ఎవళ్ళకు తిండీ తిప్పలు ఉండేవి కాదుట. ఏక్షణంలో ఫోను మోగుతుందో తెలియక. పైగా వీధి వీధి కందరికి తెలిసేదట. వీళ్ళు ఓవర్‌సీస్ కాల్ చేస్తున్నట్టు, అంత బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చేదిట. అసలు ఆ హడావుడి, హంగామాయే వేరు అంటూవుంటారు మావారు.

ఈ మధ్య ఎవరో అంటుంటే విన్నాను. ఇండియా వెళితే మనకోసం ఎవళ్ళు ఎయిర్‌పోర్ట్‌కు రావడం లేదు సరికదా, ఏ టాక్సీయో చేసుకొని ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళినా ఓ పట్టాన తలుపు తియ్యడం లేదని. ఆ మాటా నిజమే కాని ఇలా అని పాపం వాళ్ళనీ తప్పుపట్టేందుకు లేదు. రోజుకొకళ్ళు వస్తూ పోతూ ఉంటే వాళ్ళు మాత్రం ఎంతకని ఎయిర్‌పోర్టు చుట్టూ తిరుగుతారు. రెండేళ్ళ కిందట ఇండియా వెళ్ళినప్పుడు నేను రైల్లో ప్రయాణంచేస్తూ కాలక్షేపం కోసం పత్రిక తెరిస్తే అందులో 'విదేశ దండయాత్రలు' అన్న ఆర్టికల్ కనిపించింది. అందులో ఫారెన్ నుంచి ముఖ్యంగా అమెరికానుంచి వచ్చేవాళ్ళ బెడద గురించి (ఆవిడ రాసిన తీరు) చదివిన నేను గుంటూరు స్టేషన్ వచ్చేదాకా ఆ పత్రికను మొహానికి అడ్డం పెట్టుకు కూర్చున్నాను. ఎవరైనా మీరు ఎక్కడినుంచి వస్తున్నారని అడుగుతారని భయం వేసింది. నిజమే రోజులు మారిపోయాయి, మావారన్నట్టు ఆ రోజులే వేరు. ఫారెన్‌నుంచి వస్తున్నారంటే ఆ ఫీలింగే వేరు!! ✮




## "ముగింపు"కు ముందు ....

డొక్కా రామభద్రరావు ,అట్లాంటా, జార్జియా

అలల అలికిడికే భయపడేవాడివి, సముద్రాల నెలా
దాటుతావు నేస్తం?
కలల్లో కలకాలం కాపురముంటే, వాస్తవాన్నెలా
వంటపట్టించుకుంటావు?
వర్తమానాన్ని వాయిదా వేయకు, గతం నీకందించిన
"వర్తమానం" అదికాదు!
"ముగింపు"కోసం పరితపిస్తూ "మొదలు"కు ఎగనామం
పెట్టకు!!
వాస్తవమనే అశ్వాన్ని నేనిస్తానంటే
ఊహల ఉలిపిరి రెక్కల నెందుకు కోరుకుంటావు?
అతిసులభమైన రాచమార్గముండగా
అత్యాశల అడ్డదారుల రెక్కల నెందుకు తొక్కుతావు??
ఎన్నిసార్లో అట్టను మార్చుకొన్న పుస్తకం జీవితం
మొదటిపుట మొదలు పెట్టకుండానే సాంతం పూర్తి చేశానని
భ్రమపడకు ...
కాంతి ప్రసాదించే దీపానివికా! (లేకుంటే)
కాంతిని పంచే అద్దానివికా!!
పదిమందికి స్ఫూర్తినిచ్చి ఆప్రతిరూపాలలో,
నీ ప్రతిబింబాలకు మెరుగులు దిద్దుకో!!
ఎంతకాలం తోడుకోసం ఎదురు చూస్తావు?
ఎందరి సలహాలను ఏకరువు పెడతావు??
ఎన్ని అనుభవాలు వల్లె వేస్తావు?
ఇంకెన్ని ఆశయాలు కల్లచేస్తావు?
ఈ పాఠశాలలో .....
"నీ పాఠం నీవే నేర్చుకోవాలి, నీ గీతం నీవే పాడుకోవాలి
నీదెబ్బ నీవే మాన్పుకోవాలి, నీ జబ్బ నీవే చరచుకోవాలి"
ఎంతో వింతలోకం యిది అంతా? యింతా?? అంతంలేనిది.
తనచుట్టూ కంతల బొంత కప్పుకొని
నీ బట్టల మురికిని ఎత్తి చూపుతుంది
అందంగా తన ప్రతిబింబం కనబడకుంటే,అద్దాన్నే వెలివేస్తుంది.
తడబడుతూ నువు లేస్తూవుంటే. నవ్వి గేలి చేస్తుంది.
అడుగు ముందుకు వేశావంటే అదిరిపడి అనుసరిస్తుంది.

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

న్యూజెర్సీ కథల పోటీలో రూ. 1,000/–ల బహుమతి పొందిన కథ

# మార్కెట్లో మనిషి

పల్లేటి బాలాజీ

రకరకాల పండ్లతో ఉదయాన్నే ఎంతో కళకళ లాడుతోంది పళ్ళ మార్కెట్.

"కమలా పాళ్ళు... కమలా పాళ్ళు... నాగపూర్ కవలాలు... నాగపూర్ కవలాలు.. రండి సార్... రండి... కొనండి..."

"యాపిలాపిల్... సిమ్లాయాపిల్.. బలే రుచి... రండి సార్ రండి..."

"నారింజల్... వడ్లపూడి నారింజలు... రుచిచూస్తే వదలరు... రఢండి... రండి...రండి... సార్..."

రకరకాల పళ్ళు. వివిధ రకాల మనుషులు. పలురకాల అరువులు.

అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన పళ్ళన్నింటినీ ఒకేచోట చూస్తుంటే... భారత దేశానికి ప్రతీకలా అన్పిస్తోంది పళ్ళ మార్కెట్!

"డజను పన్నెండు... డజను పన్నెండు... మాంచి చుక్కరిటి డజను పన్నెండే... రండిసార్ రండి!"

అరటి పండ్ల బండివాడి కేకలతో కూడిన పిలువు.

"సార్ ఆర్రూపాయల్... ఆర్రూపాయల్... చుక్కరిటి... అర్డజిను ఆర్రూపాయలే!"

ఇంకోడి తెలివైన కేకతో పిలువు

"సార్... రండి... రండి... మాంచి చుక్కరిటి... రూపాయి రూపాయి... పొండు రూపాయ్"

మరీ అతి తెలివితో పిలువు.

పేదవాడి ఆపిల్‌పండుగా జగత్ప్రసిద్ధి గాంచిన అరటి పండు ఒకటి రూపాయి!

పండ్ల ధరలు భగ్గున మం్‌ న్నాయనడానికి సజీవ నిదర్శనం!!

చెప్పిన ధరకు కొనకుండా బేరం చెయ్యడమన్నది మానవ నైజం, కనుక బేరం మొదలు పెడదామనుకున్నాను. ఒకడు డజను పన్నెండు... ఇంకోడు అరడజను ఆరు... మరొకడేమో పండు రూపాయి. వెరసి ముగ్గురిదీ ఒకే రేటు! ఎవరితో బేరం చెయ్యాలి?

అతి తెలివితోనే బేరం చేద్దామనుకుని...

"డజను పది రూపాయిలకిస్తావా?" అనడిగాను.

"గిట్టుబాటు కాద్సార్!"

"పోనీ... రెండు డజన్లు కొంటాను. ఇరవైకివ్వలేవా?"

ఏం సమాధానం చెప్పకుండా మొహం అదోలా పెట్టాడు.

అతి తెలివిగానే అడిగానన్పించింది.

"చెప్పు, ఇరవైనాలుగు పళ్ళు... ఇరవై రూపాయిలకివ్వలేవా?"

"గిట్టుబాటు కాద్సార్!"

"మరీ అట్లా ఒకే మాటయితే ఎలా చెప్పు?... ఆశకైనా అంతుండాలి. నువ్వోరేటు చెప్తావు,నేనో రేటు చెప్తాను. మధ్యస్తంగా ఓ రేటు కుదుర్చుకోవాలి"

"గిట్టుబాటయితే ఇవ్వనా సార్..."

"ఇదిగో... నాలుగడుగులేస్తే హోల్‌సేల్ మార్కెట్... అక్కడకు గనక వెళ్ళావంటే నేనడిగిన రేటుకంటే తక్కువకే తెచ్చుకోగలను. కానీ ఏదో బద్ధకించి నీ దగ్గర కొచ్చాను"

"మాకూ వాళ్ళకీ పోలికేముంది సార్... వాళ్ళు వేల మీద యాపారం జేస్తారు. మేం పొద్దున రెండొందలు దెచ్చుకున్నామా... సాయంత్రానికి రెండొందలిరవై గట్టాలి. మీరిచ్చే పావలా పదిపైసలు సేటుకిచ్చేస్తే మేం ఏం దినాలి సార్... మా సంగతి గూడా అలోచించండి."

"ఏయ్ పోవయ్యా... మరీ చెప్తొచ్చావ్... పొద్దున రెండొందలు తెచ్చుకొని సాయంత్రానికి రెండొందలిరవై కడ్తావా? ఇదెక్కడి రేటు? అబద్ధం ఆడినా అతికినట్టుండాలి."

"అబద్ధం గాద్సార్... నిజం! ఈ మార్కెట్‌లో ఎవడ్నడిగినా చెప్తాడు"

ఇతను డజను పన్నెండుకమ్మడానికిలా అబద్ధం చెప్తున్నాడా?

కానీ ఇతని మొహం చూస్తే అబద్ధం చెప్తున్నట్టు లేదు. దీని గురించి కనుక్కోవాలి.

"ఒకవేళ నువ్వు సేటు దగ్గర తీసుకున్న రెండొందల్తో కొన్న పళ్ళు అమ్మ లేకపోతే?"

"ఈ దినం అమ్మకాల్లేవు సేటో రేపిచ్చేస్తాను అన్జెప్తి మర్నాటికి ఎంతకయినా ఎట్టయినా వున్న పళ్ళు తెగనమ్మి రెండొందలిరవైకి ఇంకో ఇరవై గలిపి సేటుకిచ్చెయ్యాల్సిందే?!"



"ఇవ్వలేకపోతే?"

"అమ్మో ఇంకేవన్నా వుందాదా... నా చెమ్డాలూడ్తీస్తాడు సేటు. అందుకనే ఈలైనంత వరకూ ఏ రోజు కారోజు సాయంకాలానికే సేటుకి డబ్బులిచ్చేసి మరుసట్రోజు పొద్దున్నే మళ్ళీ సేటు కాడ డబ్బుల్దీసుకుంటుంటా..."

"అంత ఎక్కువ వడ్డీకి ఆ సేటు దగ్గర డబ్బు తీసుకోకపోతే యేం?"

"ఆ సేటు దగ్గర దీసుకోకపోతే నా మొహం జూసి నాకు డబ్బు లిచ్చే పోడెవుడ్సార్... ఆ సేటు దేవుడు గాబట్టి ఇస్తన్నాడు. లేదంటే నేను అడక్కదినాల్సిందే!"

గొర్రె కసాయివాడ్నే నమ్ముతుందనడానికి ప్రత్యక్ష నిదర్శనంలా వున్న అతని పరిస్థితి నన్నెంతో కదిలించి వేసింది. నాలోని బేరంచేసే నైజాన్ని పక్కనపెట్టి

"చూడూ... నాక్కావల్సిన రెండు డజన్లు నువ్వు చెప్పిన రేటుకే ఇవ్వు." అంటూ వాడి చేతిలో ఓ ఇరవై నోటు ఓ ఐదునోటు పెట్టాను.

రెండుడజన్ల పళ్ళతో ఓ రూపాయి బిళ్ళ తిరిగిచ్చాడు.

రకరకాల పళ్ళు. వివిధ రకాల మనుషులు. పలు రకాల అరుపులు.

వాళ్ళ అరువుల వెనకాల స్పష్టమైన జీవన పోరాటం కన్పిస్తోంది.

మార్కెట్లోని పళ్ళన్నీ కళావిహీనంగా కన్పిస్తున్నాయి.

మనుషుల మధ్య మానవ సంబంధాలు మాయమై వ్యాపార సంబంధాలు నెలకొన్న నేటి సమాజంలో పాపం ఈ పండ్ల బండివాడి జీవితం భారం చలేనంత కష్టంగా తయారైంది. అందువల్లే వందకు పన్నెండు గంటల వ్యవధికి పది రూపాయిల వడ్డీ చెల్లించే పరిస్థితి ఏర్పడింది. మనిషి ప్రవర్తనలో సున్నితత్వం, సహజమైన మానవత్వం నశించి జడత్వం, కాఠిన్యం చోటు చేసుకోబట్టే సేటు అనబడే 'మనీ'షి ఇలాంటి అమాయకుల దగ్గర పొద్దున్నే రెండొందలిచ్చి సాయంత్రానికి రెండొందలిరవైగా గుంజుకో గలుగుతున్నాడు.

అయినా ఇతనేదీ నిజమేలాగుంది. సేటు తప్పితే ఇతనికి డబ్బిచ్చేవాడె వడు?నేనే ఎందుకివ్వకూడదు?

"మన చుట్టూ చీకటిగా వుంది కదా అని అందర్లా మనం కూడా కళ్ళు మూసుకుంటే కటిక చీకటే మిగులుతుంది. కానీ ఏ ఒక్కరు చిరుదీపం వెలిగించినా చాలు కొంత మేరకు చీకటి పారద్రోలడానికి. ఆ తరువాత ఆ దీపపు వెలుగుతో మరికొన్ని దీపాలు వెలుగుతాయి" చిన్నప్పుడు చదివిన మాటలు గుర్తొచ్చాయి.

సేటు తప్ప ఎవడూ లేడని ఎందుకనుకోవాలి? ఈ బండివాడికివ్వడు నేనే ఓ రెండొందలిస్తాను. ఓ రెండొందలంటే నాకు చాలా చిన్న మొత్తం. నేనిచ్చే రెండొందల్తో గనుక వీడు వ్యాపారం చేసుకుంటే పది రోజుల వడ్డీ మిగుల్చుకున్నా పదకొండో రోజుకి తనే పెట్టుబడి పెట్టుకునే స్థితికి వస్తాడు.

"సార్... నా కొనుగోలే పదకొండు. అందుకనే డజను పన్నెండు కమ్ముతున్నాను"

ఆలోచనా స్రవంతికి అడ్డుతగిలి చెప్పాడు బండివాడు.

"నువ్వు డజను పన్నెండు కమ్మినందుకు నేనేమీ అనుకోవడం లేదు కానీ... నీ పేరేంటి?"

"సోమయ్య సార్!"

"చూడు సోమయ్యా! నువ్వు సేటుకి రెండొందలకి సాయంత్రానికి ఇరవై రూపాయిల వడ్డీ కట్టడం నాకెందుకో నచ్చడం లేదు. ఒక్కపూటకి రెండొందలకి ఇరవై అంటే నెలకెంతో ఆలోచించు. అందుకని నేనే నీకో రెండొందలిస్తాను. ఊరికే కాదులే బ్యాంకు వడ్డీతో తిరిగివ్వు. అంటే నెలకు వందకు ఒక్క రూపాయి వడ్డీ..."

నా వైపు ఆదోలా చూశాడు. ఆ చూపులో నిజంగా వందకు నెలకు ఒక్క రూపాయి వడ్డీకి డబ్బిచ్చే వాళ్ళు కూడా ఈ లోకంలో వుంటారా? అన్న ప్రశ్న స్పష్టంగా కన్పిస్తోంది.

వాడి ప్రపంచంలో పూటకు వందకు పది రూపాయిల వడ్డీకి దొరకడమే మహాగగనం. జేబులోంచి రెండు వందనోట్లు తీసి "ఇదిగో రెండొందలు తీసుకో" అని వాడి చేతికిచ్చి "సరిగ్గా నెల తరువాత వస్తాను. రెండు రూపాయిలు వడ్డీ కలిపి తిరిగివ్వు చాలు."

* * * *

సోమయ్య సేటుకి ప్రతిరోజూ వడ్డీ చెల్లించే అవసరం లేదు కనుక.. ఈ నెల రోజుల్లో దాదాపు ఆరొందలు వడ్డీ రూపంలో చెల్లించాల్సిన డబ్బే మిగిల్చి వుంటాడు.

దోచుకోబడే సాటి మనిషి మీద మానవత్వం, దయ, జాలి వున్న వాళ్ళు ఇలాంటి వాళ్ళకు సహాయంచేస్తే? ఊరికే ఏం చెయ్యనవసరం లేదు. ఏ బ్యాంకులోనో పోస్టాఫీసులోనో పొదుపు చేసుకునే దాన్ని అదే వడ్డీకి ఇలాంటి వాళ్ళకిస్తే... వాళ్ళూ బాగుపడ్తారు. వాళ్ళతో సమాజమూ బాగుపడుతుంది. మనం ఆశించే న్యాయమైన వడ్డీ మనకు వస్తుంది.

ఏదో మంచి పని చేశానన్న తృప్తితో మార్కెట్లోకి అడుగుపెట్టాను.

"కమలాల్... కమలాల్.. నాగపూర్ కమలాల్" రెండు చేతుల్లో పండ్లు వుంచుకుని ఊపుతూ అరుస్తున్నాడు సోమయ్య. వాడి అరుపులో జీవన పోరాటం!

"నమస్కారం సార్!" బండి దగ్గర కెళ్ళిన నన్ను చూసి అరుపులాపి ఆదోలా చూడసాగాడు.

"ఏం సోమయ్యా బాగున్నావా? వ్యాపారం బాగా సాగుతోందా?"

"ఏదో అట్టా జరుగుతోంది సార్... సేటుకి నిన్నటి పొద్దీ బాకీ పడ్డాను. ఈ రోజు గనక తీర్చకపోతే నా తాట దీస్తాడు. అందుకనే తొందర్తొందరగా పొళ్ళన్నీ అమ్మెయ్యాలని జూస్తుండాను"

"సేటుకి వడ్డీ బాకీయా...? అసలు నీకు మళ్ళీ సేటు దగ్గర డబ్బు తీసుకోవలసిన అవసరమేమొచ్చింది?"

"సార్ తవురేమో పెద్దమనుసుతో రెండొందలిచ్చినారా... దాంతో మర్నాడే అరిటిపొళ్ళుగొని సాయంత్రానికి అమ్మేసినాను. సేటుకి గట్టాల్సిన పన్లేదు కాబట్టి సంతోషంగా ఇంటికెళ్తే ఇంటికాడ చంటిదానికి ఒకటే జొరం. దాన్ని డాకటేరు కాడకి తీసకపోతే వంద రూపాయిల మొందులు రాసి ఇరవై రూపాయిలు పీజు దీసుకున్నాడాయన. నా కర్మ అట్టావుండాది మీరేం చేస్తారు సార్? మీ రెండొందలు తొందర్లోనే ఇచ్చేస్తాను సార్"

అతణ్ణి చూస్తే జాలేసింది. అతను సేటు దగ్గరకు తప్పనిసరిగా ఎందుకెళ్ళాడో అర్థమయింది. దాంతో నా పట్టుదల మరింత పెరిగింది.

"సరే... ఈ రోజు అమ్మిన దాంతో సేటు బాకీ పూర్తిగా తీర్చెయ్. నేను నీకు మరో రెండొందలిస్తా. దాన్ని రేవుపెట్టుబడిగా పెట్టుకో"

నేనిచ్చిన వంద నోట్ల వంకా నా వంకా మార్చి మార్చి చూశాడు.

"ఏం చాలదా?" అన్నాను. అతడికి పూర్తి సాయం చేయాలన్నదే నా తపన.

"సరిపోతుంది సార్!" అతడి కళ్ళలోని భావాన్ని నేను కృతజ్ఞతగా అర్థం చేసుకున్నాను.

* * * *

మధ్యలో నా ప్రయోగం ఎలా వుందో చూడాలని అనిపించినా నెల రోజులూ ఆగాను. మధ్యలో వెళ్తే అతడి నిజాయితీని శంకించి నట్లుంటుంది. అందుకే నెలరోజుల తరువాతే మార్కెట్లోకి అడుగుపెట్టాను.

సోమయ్యకోసం చూశాను. ఎక్కడా కనిపించలేదు.

ఈ నెల రోజులల్లో సోమయ్య పండ్ల వ్యాపారంలో బాగా సంపాదించేసి ఏదన్నా పెద్ద వ్యాపారం ప్రారంభించాడా? నా ఆలోచనలు ఆశల వైపు పరుగులు తీస్తుంటే కాళ్ళు మాత్రం మెల్లగా ఓ పండ్ల బండి వైపు కదలసాగాయి.

"బత్తాయిలు... బత్తాయిలు డజను పాతిక. డజను పాతికే! బత్తాయిలు కావాలా సార్?"

"ఇక్కడ మీతోపాటు పళ్ళమ్మే సోమయ్య ఎక్కడ?"

"వాడి కోసరమా మీరొచ్చింది. వాడు మార్కెట్ కొచ్చి పద్దివాలుపైవే అయ్యింది"

"ఏం ఏదన్నా వేరే వ్యాపారం మొదలుపెట్టాడా?"

"యేరే యాపారమా? ఈ యాపారాన్నే సక్రమంగాజెయ్‌లేని యెదవ యేరే యాపారం ఎట్టజేస్తాడు?"

"మరైతే మార్కెట్ కెందుకు రావడం లేదు?"

"రెండ్నెల్ల కిందమకుంటా తవురొకసారి సొమ్మిచ్చెల్నారు. ఆ సొమ్మంతా కల్లుకి దారబోసేసినాడు"

"చంటిదానికి ఒంట్లో బాగాలేకుండా వొచ్చింది కదా?"

"సంటిదా?! సోమిగాడికసలు పెళ్ళామే లేదు. ఇంక సంటిదేడుంటాది సారో. మీకట్ట అబద్ధాలజెప్పంటాడు"

వాకేం మాట్లాడాలో తోచలేదు.

"ఆడబద్దాలు మీర్నమ్మేసి మల్లింకో పాలొచ్చి సొమ్మిచ్చినారా. అదేమయిందో... అంతేకాదు. ఈ మద్దె సేటుగ్గాడా సొమ్ము సరిగ్గా గట్టకపోయ్యే కాడకి సేటు వోడింటికి బొయ్యి వున్న బొచ్చెలు గిన్నిలు లాక్కొని, మక్కిలిరగదన్ని వోడికి సొమ్ములీడం మొగిచ్చేసినాడు. అంతే అప్పట్నుంచి మార్కెట్‌కి రావడంలా!"

ఊహించని విధంగా వినేసరికి నా మవసంతా ఏదో తెలియని బాధ ఆక్రమించింది.

"నువ్వు చెప్పిందంతా నిజమేనా?" అబద్ధం కావాలన్న ఆశతో మరోసారి అడిగాను.

"మీకు నా మాటలమీద నమ్మకం లేకబోతే... అదుగో మాకందరికీ సొమ్ములిచ్చే ఆ సేటు వడగండి' ' సేటు వైపు చూపించాడు. సేటు దగ్గరకెళ్లి –

"మీరు సోమయ్య ఇంటికెళ్ళి బాకీ ఇవ్వలేదని గిన్నెలు, చెంబులు ఎత్తుకొచ్చేసారా?" అవడిగాను.

"ఇంతకీ మీరెవరు?! ఓహో· మీరేకదూ సోమిగాడికి పెట్టుబడిచ్చింది. వాడదంతా కల్లుకే పెట్టుబడి పెట్టాడు" అని పెద్ద పెట్టున నవ్వి

"చూడూ...! ఇట్టాంటోళ్ళకి అప్పిచ్చి తిరిగి వొసూలు జెయ్యడం ఎంత కష్టమో మీకివ్వుడు దెలిసి వుంటాది. వేమ వాళ్ళ ఇళ్ళ మీద పడ్తావనే బయంవల్లే నా బాకీలు కరుగ్గా దీర్చేస్తారు. మీకెందుకు సార్ ఇవన్నీ... అయినా వీళ్ళు బాగుంటే నాకెందుకు జెప్పండి ఈ రౌడీతనం?"

సేటు చెప్పింది నిజమైనా నాకెందుకో చాలా తేడా కన్పించింది. ఆలోచించాను.

"నేను సోమయ్య దగ్గర అప్పు వసూలు చేసుకోవడానికి మార్కెట్‌కి రాలేదు. వాడి జీవితంలో మార్పు చూసి ఆనందిద్దామని వచ్చాను. నేను డబ్బుతో వ్యాపారంచేసి డబ్బు సంపాదించాలనుకుంటే ఇలా వడ్డీకే ఇవ్వక్కర్లేదు. కానీ నేనాశించింది మనుషుల జీవితాల్లో మార్పుకోసం. తరువాత సమాజంలో మార్పుకోసరే

సేటు నావంక అదోలా చూడసాగాడు. నా మాటల్లో ఒక్క ముక్క కూడా సేటుకి అర్థమయ్యి వుండదు. నేను మౌనంగా మార్కెట్‌లోంచి వెనుదిరిగాను.

నా కళ్ళు సోమయ్యకోసం వెతకసాగాయి. జేబులో సోమయ్యకోసం ఇంకో రెండు వంద నోట్లు సిద్ధంగా వున్నాయి. సోమయ్య మార్తాడన్న నమ్మకం నాకింకా వుంది. సోమయ్య నన్నింకోసారి మోసంచేసి ఇంకో రెండువంద నోట్లు పోగొట్టుకున్నా... అతడు మార్తాడన్న నమ్మకాన్ని మాత్రం నేను పోగొట్టుకోను.


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Full Color • High Quality • Budget Based



**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed*
*in consultations with*
*the Guru, Parents and Disciple.*



**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228

# సంగీతత్రిమూర్తుల రచనల్లో స్త్రీమూర్తుల చిత్రణ

ద్వారం వి.జె. లక్ష్మి, AP

దక్షిణభారతదేశంలో ప్రతియింటా కీర్తనలు శుద్ధంగా సంప్రదాయబద్ధంగా గానం చేసేవారు యింటికొకరైనా ఉంటారనిపిస్తుంది. అటువంటివారింట భక్తిప్రపత్తులతో జరిగే గానగోష్ఠులలో ఈ కీర్తనాగానం ప్రముఖస్థానం వహిస్తూవుంటుంది. అలాంటి బృందగానం వల్ల సంగీత సంప్రదాయం తెలియకుండానే తరంనుండి తరానికి వ్యాప్తిచెంది ఈనాటికీ చెక్కుచెదరక స్థిరంగా నిలిచివుంది. అదే వారసత్వంగా మనకు లభించిన కర్ణాటకసంగీత సంపద. అదే మనం సగర్వంగా చెప్పుకోదగ్గ సంగీతసంస్కృతీ నిక్షేపం. అదే మనం అత్యంత జాగరూకతతో దూరదృష్టితో కలకాలం భద్రంగా కాపాడుకోవలసిన ఆస్తి – అని ఒక ప్రముఖవిద్వాంసుడు పేర్కొన్నారు. ఇది ఎంతైనా విలువగల నమ్మవలసిన పరమసత్యం. ఈ సంగీతసంప్రదాయవారసత్వానికి ఎంతో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ నిరంతరం కృషిచేస్తూ, తాను విద్యనభ్యసించడమేగాక, తన పిల్లలద్వారా తన విద్యార్థులద్వారా ముందుతరానికి సంగీతవ్యాప్తిని చేయడంలో స్త్రీపాత్ర ప్రముఖమైనది. మహత్తరమైనది.

ఏ గృహంలో స్త్రీ విద్యావంతురాలు, సంగీతసాహిత్యాల్లో ప్రవేశం కలిగివుంటుందో, ఆయింట్లో ఆదర్శవంతమైన సంస్కృతి నెలకొంటుందీ అంటే ఏమాత్రం అతిశయోక్తికాదు.

సంగీతత్రిమూర్తులుగా మనం పూజించుకునే సద్గురు సర్వశ్రీ త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి – ఈ ముగ్గురూకూడా సంగీతకుటుంబాల్లోనే జన్మించారు. వారివారి పెద్దల, ముఖ్యంగా తల్లులయొక్క ప్రేరణ వీరిని సంగీతంలో బాల్యంనుండే కృషిచేసేట్టు పురికొల్పింది.

ఈ ముగ్గురు వాగ్గేయకారులూ తమతమ రచనల్లో స్త్రీమూర్తిని స్తుతిస్తూ, వారివారి యిష్టదైవాలైన దేవతామూర్తులమీద ఎన్నో కృతులను రచించేరు.

పూవుపూయగానే పరిమళిస్తుందన్నట్లు త్యాగరాజు బాల్యంనుండే సుగుణసంపన్నుడై ప్రకాశించేడు. ఈయన తల్లి సీతమ్మ సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులవంశంలో జన్మించింది. ఈమె త్యాగయ్యకు చిన్నతనంలోనే జయదేవుని అష్టపదులు, పురందరదాసు, రామదాసు, తాళ్ళపాక చిన్నయ్య మొదలైనవారి కీర్తనలు నేర్పేవారు. ఈమె ప్రభావం త్యాగయ్యకృతుల్లో కన్పడుతుంది.

త్యాగయ్య తన ఆరాధ్యదైవమైన శ్రీరామునితోబాటు, సాధ్వీశిరోమణియైన సీతమ్మవారి గొప్పతనాన్ని వర్ణిస్తూచేసిన కృతులు ఎంతో హృద్యంగా నిలిచివున్నాయి.

'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి' అంటాడు త్యాగయ్య.

'దహరంబుకరగ కరమును బట్ట జానకి మును తపమేమిచేసెనో' అంటూ సీతమ్మవారి పూర్వజన్మతపోఫలాన్ని కొనియాడుతూనే

'మా జానకి చెట్టబట్టగా మహరాజువైతివి
దానవుని వెంట చని – యశోకతరుమూలమునయుండి
వానిమాటలకు కోపగించి, కంట వధియింపకనే యుండి
శ్రీ నాయకా! యశము నీకే కల్గజేయలేదా! త్యాగరాజపరిపాల!' అని

ఆ సీతామహాసాధ్వి పడిన కష్టాలనన్నింటినీ 'రామో విగ్రహవాన్ ధర్మః' అను కీర్తిని నెలకొల్పడానికే అన్నట్టు పలికించేరు త్యాగయ్య.

తన కృతుల్లో శ్రీరామచంద్రుణ్ణి 'శ్రీ జానకీమనోహర', 'రమాపతి', 'జనకజాసమేత', 'జానకీరమణ', 'సీతాపతి', 'సీతామనోహర', 'సీతావర', 'శ్రీమానినీమనోహర' అంటూ పేర్కొన్నాడు.

తల్లిగా శ్రీరామునివంటి తనయుని కల్గిన కౌసల్య సుకృతాన్ని త్యాగయ్య –

'తళుకుచెక్కుల ముద్దుబెట్ట కౌసల్య మును తపమేమిజేసెనో' అంటారు.

అహల్యచేసుకున్న పుణ్యాన్నీ, శ్రీరామచరణప్రభావాన్నీ వర్ణిస్తూ –

'తాపంబడిగి రూపవతియౌట కహల్య మును తపమేమిచేసెనో' అనీ

'దారిని శిలయై తాపము తాళక ధారగ కన్నీరు' అనీ కీర్తించారు.

పరమభక్తురాలైన శబరిని మూడు కృతులలో త్యాగయ్య వర్ణించిన విధానం చూద్దాం.

'ఎంతని వర్ణింతును శబరీ భాగ్యమెంతని వర్ణింతును' అని ముఖారిరాగ కీర్తనలో

'కనులార సేవించి కమ్మనిఫలములనొసగి
తనువు పులకరించ పాదయుగముల మ్రొక్కి
ఇనకులపతి సముఖంబున పునరావృత్తి రహిత పదమును పొందిన
త్యాగరాజ వినుతురాలి పుణ్యమ్మును' అంటారు.

'అప్పరామభక్తి యెంతో గొప్ప' అనే పంతువరాళిరాగ కృతిలో 'శబరి ఎంగిలిచ్చునా' అంటారు.

'పరాకు నీకేలరా' అన్న సురటిరాగకృతిలో 'పురాన శబరి యొసంగిన యటు నే భుజించుకొన్న శేషమా? రామ!' అని శబరి భుక్తశేషము భక్తికొలదీ సమర్పించినట్లు పేర్కొన్నారు.

మనం నిత్యం కొలుచుకునే తులసీదేవిని

'దేవీ శ్రీ తులసమ్మ! బ్రోచుటకిది సమయమమ్మ మాయమ్మ'
'తులసీ బిల్వమల్లికాది జలజ సుమపూజలగైకొనవే'
'శ్రీ తులశమ్మ మా యింటనెలకొనవమ్మ'
'అమ్మ రావమ్మ తులశమ్మ నను పాలింపవమ్మ' అని వివిధకృతులలో స్తుతించేరు.

కావేరీనదిని స్త్రీమూర్తిగా 'సారి వెడలిన యీ కావేరిని జూడరే' అని అసావేరి కృతిలో వర్ణించేరు.

ఇదేవిధంగా ఈయన రచించిన 'బాలే – బాలేందుభూషణి' – రీతిగౌళ, 'నన్నుగన్నతల్లి'– సింధుకన్నడ, 'శివే పాహిమాం అంబికే! శ్రితఫలదాయకి' – కళ్యాణి కృతులు సుప్రసిద్ధాలు.

త్యాగయ్య వివిధక్షేత్రాలను దర్శిస్తూ, ఆయా దేవతామూర్తులమీద రచించిన కృతుల్లో కొన్ని: తిరువత్తియూర్ పంచరత్నాలుగా ప్రసిద్ధిపొందిన సావేరిలో 'కన్నతల్లి', ఆరభిలో 'సుందరి నిను', బేగడలో 'సుందరి నన్నిందరిలో', కళ్యాణిలో 'సుందరి నీ దివ్యరూపమును', శుద్ధసావేరిలో 'దరిని తెలుసుకొంటి' కృతులు, లాల్గుడి క్షేత్రంలో ప్రవృద్ధ శ్రీమతిని స్తుతిస్తూ రచించిన 'లలితే శ్రీ', 'గతీ నీవని', 'మహతప్రవృద్ధ' అనే కృతులూ, శ్రీ కంచికామాక్షిమీద రచించిన 'వరదా నవనీతాశపాహి' అనే కృతులూ పైకోవకు చెందిన ఆణిముత్యాలు.

చివరగా త్యాగయ్య భౌతికకాయము పవిత్ర కావేరీతీర భూగర్భాన నిక్షేపించబడినచోట ప్రసిద్ధ గాయకురాలు, పరమభక్తురాలు బెంగుళూరు నాగరత్నమ్మగారు ఒక దివ్యాలయాన్ని నిర్మించడం అది ఈనాటికీ, ఏనాటికీ ప్రతి సంగీతవిద్వాంసునికీ, విద్వాంసురాలికీ ఒక పుణ్యక్షేత్రంగా నిలచివుండటం స్త్రీజాతికే గర్వకారణం.

ఇక తన సంగీత భక్త్యావేశాలను వెల్లడించడానికి గంభీర ఘనత్వాన్ని కలిగిన ప్రౌఢ సంస్కృతభాషను గ్రహించిన శ్రీముత్తుస్వామి దీక్షితార్ పరమభక్తుడు, దేవీ ఉపాసకుడు. ఈయన సంగీతంతోబాటు వేద, వేదాంత, యోగ, మంత్రశాస్త్ర, జ్యోతిష, ఆగమ శాస్త్రాలలో నిష్ణాతుడు. తండ్రి రామస్వామి దీక్షితులు, తల్లి సుబ్బలక్ష్మి అమ్మాళ్‌లకు వైదీశ్వరన్‌కోవిల్ గ్రామంలోని శ్రీ బాలాంబిక అమ్మవారి అనుగ్రహంతో జన్మించేరని ప్రసిద్ధి.

శ్రీ దీక్షితార్ వివిధక్షేత్రాలను దర్శిస్తూ ఆయా దేవతలను స్తుతిస్తూ రచించిన వివిధకృతులను పరిశీలిస్తే స్త్రీమూర్తిని ఒక మహాశక్తిస్వరూపిణిగా, మంత్రమూర్తిగా ఆరాధించి ఆ ధ్యానమే జీవనంగా పరమేశ్వరిని కొలిచిన మహాభక్తునిగా సాక్షాత్కరిస్తారు.




దీక్షితార్ శ్రీ కంచికామాక్షీదేవిని సేవిస్తూ వ్రాసిన కృతుల్లో 'కంజ దళాయతాక్షి', 'నీరజాక్షి కామాక్షీ', 'సరస్వతీమనోహరి', 'ఏకామ్రేశనాయకీ', మొదలైన కృతుల్లో ఆ వర్ణించిన విధానం ఆయన భక్తిని, పాండిత్యాన్ని సమపాళ్ళల్లో తెల్పుతాయి.

'మయూరమ్' గ్రామంలోని ఆభయాంబను గురించి వర్ణిస్తూ వ్రాసిన కృతుల్లో రాగప్రస్తారవైదుష్యంతోపాటు ఆయనకున్న తాంత్రికవిషయస్ఫూరణ కూడ ప్రస్ఫుటమౌతుంది.

నవావరణకృతులుగా నేడు మనం పాడుకొంటున్న శ్రీకమలాంబ స్తుతి కీర్తనలు జగత్ప్రసిద్ధాలు. రాగస్వరూపాన్ని పండించినట్టుగా చూపించే ఈ రచనలు రాగదేవతలకై నిర్మించిన దేవాలయాలవలె ఉన్నాయి. ఈ కృతుల్లో అమ్మవారి శ్రీచక్రస్వరూపవర్ణనలు, యంత్ర, మంత్ర, పూజా సాంకేతిక వైభవాలు పతాకస్థాయికి చెందివున్నాయి.

సంగీత త్రిమూర్తులలో మూడవవారైన శ్రీ శ్యామశాస్త్రి బంగారు కామాక్షీదేవిని అర్చిస్తూ, తల్లితో బిడ్డమాట్లాడేతీరులో తన కష్టాలను మొర బెట్టుకుంటూ ఈయన రచించిన స్వరజతులూ, కృతులూ ఆ దేవి ఎదురుగా ప్రత్యక్షమై నిలబడి వింటున్నట్టుగా అనిపిస్తాయి.

'జనని, కలుషహారిణి, సదానత ఫలదాయికి యని బిరుదు భువిలో
కలిగినదానయనుచు వేదము మొరలిడగవిని,'
అనుదినము శరణమని నినివేడుకొనియున్న సుతుడమ్మ సదయ
కనకగిరి సదన నినుగొలిచిన జనములకు దినదినము శుభమొసగేవని
సుతులు మొఱలిడగా మొఱలువిని విని, విని'.

శ్రీ శ్యామశాస్త్రి కామాక్షీదేవియందు అపారమైన భక్తికలవాడు. దేవి సాక్షాత్కరించి ఆయనతో సంభాషిస్తూవుండేదని ప్రతీతి.

వీరిరచనలలో 'సరోజదళనేత్రి' (శంకరాభరణం), 'మాయమ్మ' (ఆహిరి), 'శంకరి శంకురు' ( సావేరి), 'పాలించు కామాక్షి', 'నిన్నే నమ్మినాను' (తోడి), 'మీనలోచని' (ధన్యాసి), 'నన్నుబ్రోవు లలితా' (లలిత), 'దురుసుగా' (సావేరి), 'మరివేరేగతి యెవ్వరమ్మా',' ఓ జగదంబా' (ఆనందభైరవి) కృతులు సంగీతలోకంలో మనం నిత్యం వినేకృతులు.

ఈ విధంగా మనం కర్ణాటకసంగీతచరిత్రలో బంగారుయుగంగా భావించుకునే సంగీతత్రిమూర్తులు స్త్రీని దేవతగా, మంత్రమూర్తిగా, మానవరూపంలో పూజించి, ఆరాధించి, తమ రచనల్లో తమ అమూల్యమైన భావాలను, సంగీతంతోబాడు నిక్షిప్తంచేసినతీరు మనకెంతో గర్వకారణం, చిరస్మరణీయం, నిరంతరానందదాయకం.

ఏ దేశంలో స్త్రీ గౌరవించబడుతుందో ఆదేశం సర్వత్రా అభివృద్ధిచెందుతుంది అనే పెద్దల అభిప్రాయం. మన సంగీతచరిత్రలో స్త్రీ ఒక ఆరాధ్యదేవతగా కొలవబడడం మనదేశసంస్కృతిని చాటుతుంది అనడం అతిశయోక్తి కాదు.

### ఛలోక్తి

ఓసారి ఓ హరికథ భాగవతార్ విశ్వనాథ వారి దగ్గరకు వచ్చి "అయ్యా! మీ ఊళ్ళో హరికథ చెప్తానండీ" అన్నాట్ట.

"మీ ఊళ్ళో చెప్పారా" అని అడిగారట విశ్వనాథ.

"లేదండి" ఆయన సమాధానం.

"ఏం?" విశ్వనాథ ప్రశ్న.




"మా వాళ్ళు చెప్పించుకోరండి" అన్నాట్ట ఆయన.

"మరి మా వాళ్ళు చెప్పచ్చుకుంటారే" విశ్వనాథ పరిహాసం.

సేకరణ: ఆర్.విజయలక్ష్మి



# The Creation of *Agni*

Vasudha L. Bhavaraju
Parsippany, N.J.

Director Brian Norcross of the Franklin and Marshall Community Orchestra gave the final cut-off to the orchestra and lowered his baton. Then there was silence, a seemingly long silence. I sat in the audience holding my breath, anxiously awaiting the response of those sitting around me. They had just witnessed "history" as the director stated; never before had this musical composition been performed. I know this for a fact, because I was the one who wrote it. And when the silence was followed by a thunderous applause, I realized then that my year-long work - the struggles, the writer's block, the all-niters to reach a deadline, was worth the feeling I had at that very moment, surrounded by my closest family, friends, and professors in the recital hall on the evening of May 1, 1995.

Throughout the various classes I took in the music department at Franklin and Marshall College, I found the music theory classes to be the most fascinating. I enjoyed learning about the structure within a given work and how to create a desired mood through sound. I discovered the theoretical reasoning behind why the music of Bach sounds so different from that of Stravinsky and why Beethoven really was a genius and why, even dropping a spoon on the floor, can be considered music. The theory classes also gave me a finer appreciation for all music that I was exposed to, most notably, the music of India.

I spent the summer of 1994 in India where I had the opportunity to study some elements of South Indian classical music, or *Carnatic* music. I was fascinated with the sheer number of scales, or *ragas*, that were used to create melodies both beautiful and powerful. Over 300 *ragas* are currently found in *Carnatic* music, and these are divided into twelve groups known as *chakras*. The construction of Western music involves twenty-four scales and, while each may convey a certain mood, none have a specific connotation such as the "morning *raga*" or the "devotional *raga*."

I decided then to write a senior independent music composition. I set out my goal fairly early on: I would write a piece for orchestra in a contemporary style based on South Indian scales and written in Western musical notation. In this way, I could expand upon my recent discovery of *Carnatic ragas*, utilize my skills in music theory, and educate my listeners and professors on the sounds of South Indian music.

Achieving the "Indian" sound was challenging because I was presented with an orchestra of instruments rarely found in an Indian orchestra. Instruments such as trumpets and cymbals hardly produced the sound quality I was looking for. But, there were other instruments, namely the flute and the violin, which seemed to fit in perfectly because they were most prominent in an Indian ensemble. The English horn, a unique instrument that is not often found in standard orchestra, produced a sound very similar to a *shanai*, which produces a high pitched, mournful timbre. I decided to feature the English horn in my piece, which was beginning to take shape when I discovered a particular *raga* that was intriguing. I found that this *raga* came from the third *chakra*, in which the number three represents the three sacred fires. I named my work *Agni*, meaning "fire" in Sanskrit.

In *Agni*, the recurring melody in the English horn is based upon this raga and appears at the beginning of each of the three movements, but is slightly altered according to the mood of the movement. The first fire is the household or cooking fire. The opening theme here is dance-like and is derived from a five note *raga*, *Mohana*, one of the most basic found in *Carnatic* music. This melody is contrasted with a slower, lyrical section. Both melodies are played simultaneously at the end of the movement, creating an overall cheerful mood.

The second fire is the ritualistic fire, or one that might be found in a religious ceremony. Here, the English horn melody is combined with the violas, a stringed instrument, an interval of five notes below, giving an open sound common is South Indian music. This movement features rhythmic and melodic contours of *vedic* chants that would typically emanate from a Hindu temple. I gave the performers written instructions in their parts on how some sections are meant to be played in order to provide a visual image to produce the sound I was looking for, such as "chant-like" or "play like a flickering flame."

The third fire is the sacrificial fire. Much attention has been given in this country to the act of *sutee*, or widow-burning. Upon the death of her husband, it was customary for a widow to be burned along with her husband in the funeral pyre; society felt that without a husband, a woman was no longer worthy of living. While this practice has been ceased for the

most part, it represents yet another struggle women had to face in their rise to overcome the expectations of society. This final movement opens with the English horn melody now distorted, and then a somber tune representing mourning. A section at the end of the movement begins with each instrument playing a different short, repeated pattern, which quickens its pace as the fire intensifies. The distinct rhythmic and melodic units within each instrument slowly merge into one when the fire has completely taken over. In a final attempt to return, the English horn melody is violently interrupted, and is never completed.

The project took me two semesters to complete and with a scheduled date for its premiere always in sight, I realized that the writing of the piece was only half of the work involved. In order to produce a score for the conductor and parts for the players, I used a computer program called Finale. Learning how to use this program was like learning a new language, and I spent many sleepless nights plugging *Agni*, in note for note and proofreading it until it was flawless.

After all the work was done and I turned over the composition to the director of the Franklin and Marshall Community Orchestra, it was the strangest feeling. I described it as the feeling my mother must have had when she dropped me off at college for the first time: she raised me and hoped she did the best she could, and then left me on my own, knowing that all she could do was let go and watch. *Agni* was something that I had created and molded, and when I turned it over, it was completely out of my hands. Someone else was conducting it, other people were playing it, and all I could do was let it go and watch. This is why I sat nervously in the audience listening to what had become a "part of me" being put on stage waiting for the approval of a roomful of observers.

The whole process from developing a concept to doing the research to listening to the final performance was a wonderful experience. I am sharing this experience now so that I can expose others to the unique opportunity I was presented with, and how it is possible to combine many interests into one. Through the writing of *Agni*, I was able to expand upon my knowledge of Western and Indian music theory, instrumentation, orchestration, and some social themes conveyed in the underlying story behind the work. The final dedication in the written score read "This work is dedicated to my parents who instilled an 'American girl' with the traditions and values of a wonderfully rich culture," - and I believe that the audience on the night of the performance truly sensed that richness through the music I had written.

**Matrimonials........................................................July 1995**

**F95036903:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

**F95037003:** Sister invites correspondence for her beautiful, intelligent, dynamic, speech therapist sister, 25yrs/5'5" at present in Bombay, from Telugu Brahmin Graduate Students, professionals, 32 years or less. Please call (716) 461-0768.

**M95015203:** Telugu Velanati rahmin Koundinyasa Gotram, Eectrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5'10", seeks fair brahmin girl graduate, USA/Doctor from India. Please write to Dr. SVK Sarma/Ms. Santa, 457 Jennifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**M95035303:** Telugu Brahmin parents invite correspondence with photograph for their 24 years old son, Doctor doing House Surgeon in India. Tall, Gold Medalist, Please Contact: Chandrasekhar, 11-70, S.V. Nagar, Tirupati 517 502,

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

---

| | |
|---|---|
| Passenger: | Who is the station master here? |
| Station Master: | I is the station master. |
| Passenger: | Are you the station master? |
| Station Master: | Yes, I are the station master. |
| Passenger: | Am I the station master? |
| Station Master: | Yes, I am the station master. |
| Passenger: | Good. At last I got the right answer. |

---

| | |
|---|---|
| Inerviewer: | What are your qualifications? |
| Candidate: | I am M.A., B.U.F., I.A.S. |
| Interviewer: | Please explain. |
| Candidate: | Matriculation Appeared But Unfortunately Failed In All Subjects. |
| Interviewer: | We cannot employ with such high degrees. |

---

Collected by: P.V. Rama Rao, Mahwah, NJ

# దశమ తానా సమావేశం: ఒక సమీక్ష

తానా దశమ ద్వివార్షిక ఉత్సవాలు ఈమారు చికాగో నగరంలో జరిగేయి. దరిదాపు ఆరువేల పైచిలుకుతో ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అంటారు. అలాగే ఈ సమావేశాలని నడిపించడం కూడ. సినిమాలన్నీ శతదినోత్సవాలు చేసుకోలేవు. కథ, పాత్రపోషణ, సంభాషణలు, సంగీతం, ఛాయాగ్రహణం, కూర్పు, దర్శకత్వం అన్నీ కుదరాలి. అలాగే ఈ సమావేశాలు కూడా.

మన వాళ్లు చేసే మొదటి తప్పేమిటంటే, ప్రెసిడెంటు వచ్చేస్తున్నాడు, ముఖ్య మంత్రి వచ్చేస్తున్నాడు, అల్ల వాడొచ్చేస్తున్నాడు, ఇల్లి వీడొచ్చేస్తున్నాడు, అంటూ గప్పాలు కొట్టడం. ఎవరెవరో వస్తున్నారనుకొని వాళ్లని చూద్దామనో, వారితో మాట్లాడదమనో వెయ్యాసలు పెట్టుకుని వెళ్లిన వారికి ఆశాభంగం. రామారావు రాలేదు. మాలతీ చందూరు రాలేదు. ముళ్లపూడి వెంకట రమణ రాలేదు. ఇంకా అనుకున్న వాళ్లెంతమందో రాలేదు. ఎవరి కారణాలు వారివి. మనకి మాత్రం ఆడిన మాట తప్పడం రివాజు అయిపోయింది.

ఇక పోతే తెలుగు వాళ్లకి నిశ్శబ్దానికి చుక్కెదురు. చేపల బజారు మెరుగు. ఇరుగు పొరుగులు ఏమనుకుంటారో నన్న నదురూ బెదురు బొత్తిగా లేకుండా ఎలుగెత్తి మాట్లాడడం సంప్రదాయం అయిపోయింది. సాయంకాలాలు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల వేళప్పుడు మరే ఇతర సమాంతర సమావేశాలూ లేవేమో, వచ్చిన వారంతా ఒక్క ప్రాంగణంలోనే పట్టాలాయె. వచ్చిన వారు వందా, రెండూ కాదు. ప్రదర్శనశాలలో వేదికకి ఎదురుగా ఉన్న భాగం నిండపోగానే, ప్రేక్షకులని ప్రధాన భాగానికి ఇరు పార్శ్వాలలోనూ ఉన్న పంచపాళిలలో కూర్చోబెట్టి, వారికి వేదిక మీద జరిగే కార్యక్రమాలని తెరమీద వేసి చూపించారు. వేదికకి ఇంకా దూరంగా ఉన్న వారి సౌకర్యార్థం హాలులో కీలకమయిన ప్రదేశాలలో టెలివిషన్ సెట్లు పెట్టేరు. నిర్వాహకులు ఇన్ని బందోబస్తులు చేసినా, ఫలితం దక్కలేదు. దీనికి కారణాలు మెండు. ఒకటి, పిచ్చెక్కించే రొద. రెండు, హాలులో నిరంతరాయంగా ప్రజల పచార్లు. మూడు, నేను చూడడానికి సావకాశం చిక్కినవేవీ చూడదగ్గవిగా లేవు. బుర్రకథ బోరు కొట్టేసింది. చలనచిత్ర కళాకారుల నాటకమూ అంతంత మాత్రంగానే ఉంది. కదంబ కార్యక్రమాలలో (అంటే, వెరైటీ ప్రోగ్రాములలో) అడపా తడపా గుడ్డి గుర్రపు తాపులా ఒక మంచి అంశం తగిలినప్పుడు రొద మోతాదు కొంచెం తగ్గేది.

సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా రసాభాసు అవడానికి కొంతవరకు మైకులు పని చెయ్యక మొరాయించడం. హ్యూస్టన్ నుండి వచ్చిన బృందం వేస్తూన్న నాటకాన్ని మధ్యలోనే ఆపేయవలసి వచ్చిందిట, మొదటి రోజు. సుడి బాగులేక మొదటి రోజు అలా అభాసయిందని సరిపెట్టుకుందాం. మర్నాడు? శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాంతాలనుండి వచ్చిన నాటక బృందానికీ అదే గతి పట్టింది. ఎంతో వ్యయ ప్రయాసలకు లోనయి దూరాలనుండి వచ్చిన వారికి ఇలా జరగడం క్షమించరాని అన్యాయం.

అసలు నన్నడిగితే సభాస్థలి ఎంపికలోనే తప్పు జరిగింది. అయిదు గంటలు ఆ ఇనప కుర్చీలలో ఎవరయినా ఎలా కూర్చుంటారు? ప్రేక్షకులందరికీ రంగం కనిపించాలంటే వేదిక మట్టం కంటె కుర్చీలు ఎత్తుగా ఉండాలి. కార్యక్రమం మీద మనస్సు లగ్నం చెయ్యాలంటే కుర్చీలు కొంచెం మెత్తగా ఉండాలి. జరుగుతూన్న కార్యక్రమాన్ని ఆకళింపు చేసుకోవాలంటే మాట వినిపించాలి. ఈ మూడు ముఖ్యాంశాలూ సాయంత్రపు కార్యక్రమాలలో పూజ్యం.

అలాగని అంతా భ్రష్టు అయిందనడానికి వీలు లేదు. కార్యక్రమానికి సూత్రధారుడుగా పనిచేసిన శ్రీ రామరాజ భూషణుడు సమర్థుడు అనిపించుకున్నారు. మార్గం కంటకావృతం అయినప్పుడు మనిన వాడే మార్గదర్శకుడు కాగలడనే ఇంగ్లీషు నుడికారం నిజమేనని నిరూపించేడాయన. సమావేశానికి ముందురోజు పురస్కారోత్సవం కూడ దివ్యంగా జరిగింది. భోజనశాల లోనికి వెళ్లే దారిని తెల్లవాడి హయాంలో పెట్టబట్టి మనవాళ్లు ఆ మాత్రం అయినా అదుపులో ఉన్నారు. భోజనాల అమరికలో కూడ పెద్ద దోషాలు కనబడ లేదు. భక్ష్యాల రుచి పరవా లేదు.

ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాలు, ప్రధాన వేదికపై కాకుండా పార్శ్వ వేదికలపై జరిగిన కార్యక్రమాలు బాగా జరిగేయని అనిపించింది. సాహిత్య వేదికపై స్వీయకవితా పఠనం జరిగి నప్పుడు గది నిండి పోయింది. సర్వశ్రీ మధురాంతకం రాజారాం, పులికంటి కృష్ణారెడ్డి ప్రజల హృదయాలని దోచేసుకున్నారు. సనాతన ధర్మవేదికలో ప్రసంగించిన పరివ్రాజక పుంగవులు (సర్వశ్రీ త్రిదండి ఆచార్య జియర్ స్వామి, పరిపూర్ణానంద స్వామి, విద్యానంద స్వామి) ప్రజల మనస్సులని పరిపూర్ణంగా ఆకట్టుకున్నారు. వారు మాట్లాడుతూ ఉంటే వారి పాండిత్య ప్రకర్ష ముందు మనం ఏపాటి వారం అనిపించింది. వారు ప్రసంగించిన గదులలో ఇసకేస్తే రాలలేదు, చీమ చిటుక్కు మనడానికి తెగించలేదు. ఆధ్యాత్మిక చింత ఉన్న వారంతా ఈ సదవకాశాన్ని వినియోగం చేసికొని ఈ ముగ్గురు స్వాములవారిని తమతమ ఊళ్లు పిలిపించి వారి ఉపదేశం వినవలసిందిగా నేను సిఫార్సు చేస్తున్నాను. ఇంత మంచి అవకాశం తపస్సు చేసినా దొరకదు.

మేడసాని మోహన్ గారు అష్టావధానం చేసిన గది కిటకిట లాడి పోయింది. లోనికి తొంగి చూడడానికి కూడ సావకాశం దొరకక, గది చుట్టూ రెండు సార్లు ప్రదక్షిణం చేసి నిరాశతో వెనక్కి వచ్చేను. ఇలాగే మహాకవుల శతజయంతి పేరిట విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, అడివి బాపిరాజు గార్లకు ఎందరో ఉత్సాహంగా నివాళులు అర్పించేరు.

అమెరికాలో ఉంటూ తెలుగు భాషకి సేవ చేస్తూన్న వారి కృషిలో చెప్పుకో తగ్గవి పెమ్మరాజు వేణుగోపాలరావు గారి సంపాదకత్వంలో వెలువడిన కథల సంపుటి, వేమూరి వారి నిఘంటువు. తెలుగు ఇంటర్‌నెట్, తెలుగు సాఫ్ట్‌వేరు (అపరిచితులు

దీనిని ఏదయినా మృదువయిన మూలిక అనుకునేరు!) వేదికలలో కుర్రకారు సమయవిస్తరణభీతికి తల ఒగ్గకుండా, తిండి సంగతి కూడా మరచి పోయి  పోతన ఫాంట్లు, కీబోర్డు మేపింగులూ అనుకుంటూ తెలుగుని కంప్యూటరు యుగంలోకి ఎలా నడిపించడమా అన్న విషయం మీద తర్జన భర్జనలు చేస్తూ గడిపేసేరు.

పోతే, ఈ సందర్భంలో ప్రచురించబడ్డ జ్ఞాపిక లేదా సూవనీరు. చిన్నచిన్న ముద్రారాక్షసాలు అక్కడక్కడ దొర్లినా, ఎక్కువగా తప్పులెంచడానికి వీలు లేకుండా చూడ్డానికి సర్వాంగ సుందరంగా ఉంది. 1985లో లంగ్‌బీచ్‌లో జరిగిన సమావేశం సందర్భంలో, స్వయంగా నేను నా సంపాదకత్వంలో వెలువర్చిన పుస్తకం రూపకల్పనలో దీని ఎదుట దివిటీ ముందు దివ్వెలా వెలవెల పోతుందంటే అది అతిశయోక్తి కానేరదు. తెలుగు చిత్రకారులచే రచించబడ్డ రంగు చిత్రాలే దీనికి ముఖ్య కారణం అయుండాలి. అదే కాకుండా పదార్థం ఆమర్చిన విధానం కూడ విలక్షణంగా ఉండడంతో కొంతవరకు అందం ఇనుమడించింది. సర్వశ్రీ ఉప్పులూరి, జంపాల, ద్రోణంరాజు ప్రభృతులకి ఇవే మా జోహార్లు. ఆఖరికి అంత తేలికగా దేనినీ మెచ్చుకోని మా అమ్మాయి, "నలుగురు సగర్వంగా నాలుగు కాలాల పాటు దాచుకోవాలనిపించే పుస్తకంలా ఉందిది. సూవనీర్ అన్న ఇంగ్లీషుమాటకి ఇదే నిర్వచనం" అని అడగకుండానే అభిప్రాయం వెలిబుచ్చింది.

ఈ సమీక్ష ముగించేలోగా మరొక్క మాట. 1981లో చికాగోలో జరిగిన మూడవ తానా సమావేశంతో ఈ సమావేశాన్ని పోల్చి చూసి "అబ్బ, మన తెలుగు వాళ్లు ఒక దశాబ్దంలో ఎంత దూరం వచ్చేరబ్బా" అని హాశ్చర్య పడిపోయి ముక్కు మీద వేలేసుకున్నాను. అప్పుటి సభాస్థలి ఒక ఉన్నత పాఠశాల. అతిథులందరూ, వీరింటా, వారింటా ఉన్నవారే. భోజనాలు మన ఆడంగులే ఇళ్లలో వండి పట్టుకు వచ్చేరు. ఇప్పుడో? పట్టుచీరలు కట్టుకుని మనవాళ్లు ఆ హయట్ రీజెన్సీని ఆక్రమించేసిన దృశ్యం చూస్తూ ఉంటే గర్వంతో నా కళ్లు చెమర్చేయనుకొండి. అదే దృశ్యాన్ని ఒక సెనేటరు చూసి ఉంటే ఇక మీదట ముందు వెనకలు చూసుకోకుండా ఇండియాకి వ్యతిరేకంగా వాషింగ్టన్‌లో ఓటు వేయగలడా అని అనిపించింది.

- వేమూరి  వెంకటేశ్వరరావు


# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

Review

# TELUGU PALUKU

The Tenth North America Telugu Conference Souvenir

The Tenth North America Telugu Conference Souvenir, "Telugu Paluku" is in my hands as soon as it came out. Instantly I recognized it as one valuable addition to my library. The looks are good. I noticed the cover page is adorned with a painting by Artist S.V.Rama Rao. The editors, and their associates have done an excellent job in preparing this souvenir. Printed and bound in high quality, colorful and attractive, this "Telugu Paluku" can be an inspiring adornment on anybody's coffee table and become a good collector's item.

The most attractive part of this souvenir is the space provided for the the items of the art exhibit, organized at the convention. The faithful reproduction of these selected paintings added luster to the souvenir as well as educational value. It opened our eye to this valuable aesthetic experience of the artists among us. A special article on the art and philosophy of Sri S.V.Rama Rao by V.R.Veluri deserves attention. The twenty six pages devoted to "Andhra Art" are exceptionally good and must inspire every budding artist among us.

Organized into distinct sections, the contributions show the high qaulity of out intellectual milieu. Each one of the sections has a theme. A modest space is devoted to the info on conference committees and organizers. The "invitees" who are expected to grace the conference have themselves contributed in one section. Some thirty pages are devoted to articles that gave a historical perspective of what happened in the last two decades - a very informative and balanced section by writers including Malathi Chandur, Mulugu Rajeswara Rao, Chalasani Prasada Rao, K.Uma Rama Rao, Pemmaraju Surya Rao, Rama Manohar Roy and Poranki Dakshina Murty.

A section entitled Kadambam, extending over seventy pages has diplayed the literary activity of our North American writers. The best part of this section is obviously devoted to poetry and short story, reminding us that we have creative minds among us who can capture our attention. Most of these contributors are personally known to me and I am gald they have submitted their newest and the best.

But the one section entitled "New generations and New horizons" captured my attention and made me think. This part contains the ideas, opinions and even confessions from our second generation. Their positive attitude and thoughtful discussions shall be a source of pride for all of us. These are articulate members of our growing community who chose to express their sincere and deepest feelings.

Arundhati Venkayya, speaking of cultural denial among freshman Indian-Americans in the colleges in U.S., gently advises the parents, "don't push the children into culture. Educate them and eventually they will return to it."

Raj Chilakapati reminds his generation in his poetic lines, " Now where is home? It's not where I go, But where I come from."

Siri Sonty picked my favourite lines from Frost to start her essay on Inner voice. She assures us that 'our Inner Voice will become our most sound resource in facing life's decisions' and goes on to give a recipe that enables us "to listen to our Inner Voice".

Arun Kumar Villiavalam deftly picturizes a vivd and illuminating self-portrait, while assuring that 'they(parents)would not want you(his generation)to settle for any less than what will give you happiness'.

Sudhakar and Anita (parent child combination) answer the question "what horizons would the new Telugu generations want to reach and widen?". Their answer is simple and profound -- "the sky is the limit."

Sita Sonty caring about the future chides her own generation of teenagers and advises them to "tune in, pay atention, and, if it is not too much trouble, try to make a difference."

Madhavi Ellora Ryali is very optimistic and writes, " Despite many obstacles that we face everyday, I am confident that my generation will rise to meet the challenges of our future."

Prasanth Katta is frank and took the opportunity to speak about parents and writes, " they (the parents) must let the kids explore and make their own decisions"

There is poetry, imagination, sincerity and compassion in their hearts.

In its form, content, artistic display, editorial discretion and the team work that goes with it, this souvenir will be the new standard for any future attempts.

-- **P.VENUGOPALA RAO**

డాక్టర్ సి. నారాయణరెడ్డి

# పాటలో ఏముంది నా మాటలో ఏముంది



సినీ గీత రచయితలో కవితాంశ ఉంటే కథావస్తువుతో సంబంధించి వున్న గీతాలు రాయడం వాలునీటిలో తేలిపోయినంత సుఖంగా వుంటుంది. అలాంటి సన్నివేశాలు ఎప్పుడోగానీ కుదరవు. అది జానపదమైనా సాంఘికమైనా సర్వసామాన్యంగా డ్యూయెట్లు తప్పవు. ఎప్పుడోగానీ యుగళగీత సన్నివేశానికి కథతో లంకె వుండదు. డ్యూయెట్ కోసం డ్యూయెట్ రాయాల్సి వస్తుంది. నా తొలి దశకంలో అధికంగా నేను యుగళ గీతాలే రాయవలసివచ్చేది. ఉడికింత పాటా లేక అలకింత పాటా – కాకుంటే అదీ ఇదీ కలబోసిన సరస సమన్వయ గీతమా ముందు తేల్చుకునే వాళ్ళం.

తమ్మారెడ్డి కృష్ణమూర్తిగారు నిర్మించిన 'జమిందార్' చిత్రంలో నేను రాసిన రెండు పాటలు డ్యూయెట్లు. ఒకటి శృంగారం రంగరించుకున్న సోలో గీతం. మొదటి డ్యూయెట్ *మెత్తని ఉడికింపుతో ప్రారంభమై తీయని వలపు తీర్పుతో ముగుస్తుంది. శ్రీ అక్కినేని, కుమారి కృష్ణకుమారి పై చిత్రీకరించిన ఆ గీతాలకు సంగీత రచన చలపతిరావుగారు. అటు తమ్మారెడ్డిగారు, ఇటు చలపతిరావుగారు పల్లవి మాట్లాడినట్టుండాలని పట్టుబట్టేవారు. నేను మొదట కవిని, తరువాతే గేయరచయితను కదా! ఎత్తుకోవడంలోనే కవితా సౌరభం హత్తి చూపాలని నా ప్రవృత్తి. సరే . వారి తృప్తికోసం మాట్లాడినట్టుండే వాక్యరీతిలో పల్లవిని ఇలా పలికించాను –

"పలకరించితేనే ఉలికి ఉలికి
పడతావు – నిన్ను
ప్రేమిస్తే ఏం చేస్తావో – మనసు
పెనవేస్తే ఏమవుతావో"

నిజానికి ఇది ఓ ప్రకటనలాగే వుంది. 'లాగే' అనడమెందుకు? అది నాయకుడు చేసిన గడుసు ప్రకటనే. నాయిక ఇలా సమాధానమిస్తుంది.

"ఉలికిపాటుతోనే పులకరించి
పోతావు – నేను
ఔనంటే ఏం చేస్తావో – కాదు
పొమ్మంటే ఏమౌతావో"

ఆ గడుసుతనానికి తగినట్టే వుంది ఈ పెళుసుతనం. ఇక్కడ రెండు అంశాలు గమనించాలి. ఒకటి – వాక్యపరమైనది. రెండవది – అర్థపరమైనది. వాక్యపరంగా చూస్తే బాణీకి చక్కని విరువులు సమకూర్చే మెళకువలు దీంట్లో వున్నాయి. 'పలకరించితేనే' అనే పదం మీద 'ఉలికి ఉలికి' అనే పదాల మీద ప్రత్యేకించి తబలా బీట్స్ వుంటాయి. అలాగే 'ప్రేమిస్తే ఏం చేస్తావో' అనే వాక్యం పైన గుండెను కుదిపే తబలా చరువులు వుంటాయి. ఆ మాటల అందం స్వరరచనలో ఇనుమడిస్తుంది. నాయిక పాడే పంక్తులు కూడా ఈ మూసలోనే వున్నాయి. ప్రముఖ హిందీ చిత్ర సంగీత దర్శక ద్వయం శంకర్–జైకిషన్ స్వరపరచిన పాటల్లో ఇలాంటి చరువుల మెరుపులు వుంటాయి. ఇక అర్థపరంగా చూస్తే నిన్ను ప్రేమిస్తే ఏం చేస్తావు అని నాయకుడు అడిగితే "ఏం చేస్తాను? ఔనంటాను" అని నాయిక బదులిస్తే ఆ పాట పల్లవితోనే సుఖాంతమవుతుంది. "కాదు పొమ్మంటే ఏమవుతావో" అని ఈడ్చి కొట్టడంలోనే వుంది నాటకమంతా.

చరణాల్లో ప్రారంభమవుతుంది అసలు సయ్యాట. కాదు పొమ్మంటే ఏం చేస్తాడో ఇలా చెబుతున్నాడు నాయకుడు –

"మొలక నడుము హొయలు
చూసి మురిసిపోదును
జిలుగు పైట నీడలోన పరవ
శింతును"

అందుకు ఇలా బదులు చెబుతుంది నాయిక.

"సొగసు లొలుకు నడుము
హొయలు చూడనీయను
కడకొంగున నిను బిగించి నడచి
పోదును"

పైట నీడలో పరవశిస్తానని నాయకుడంటే. 'అలా పడుండు' అని ధుల పరించి వెళ్ళిపోవచ్చుగదా నాయిక. ఎలా వెడుతుంది? తనకు మాత్రం నాయకుని మీద తమకం లేదా? వదులుకోవడం ఇష్టం లేక, ఔనందామంటే పంతం వదలిపోక, కడకొంగున బిగించి నడచిపోతానని ఆధిక్యం చూపుతుంది. రెండో చరణంలో ఇక లాభం లేదని నాయకుడు కొత్తపోకడ పోతాడు ఇలా–

"పువ్వునై కురులలో పొంచి
వుందును
నవ్వునై పెదవిపై పవ్వళిం
తును"

అందుకు నాయిక విసిరే చతురోక్తి ఇది.

"పూలతోడ నిన్ను కూడా
ముడుచుకుందును



పెదవిపైన పొదిగి, విన్ను కదల
నీయను"

ఈ నాలుగు పంక్తుల్లోని శ్రుతి మించని చతుర శృంగారం నాకు ముచ్చటగా వుండేది. "నవ్వునై పెదవిపై నవ్వులింతుమ" అనే ప్రయోగం నా కవితాత్మకు గిలిగింత కలిగించిన అభివ్యక్తి. అంత చతురుగానే వుంది కథానాయిక ప్రత్యుత్తరం. ఆ తరువాతి : చరణంలో సమన్వయ శృంగారం వుందనుకోండి. చిత్ర దర్శకులు వి. మధుసూదనరావుగారు "పెదవిపైన పొదిగి విన్ను" అనే ప్రయోగం మీద పట్టుపట్టారు. అది మరీ మెత్తగా వుంది. డోసు పెంచితే బాగుంటుందని. పొదిగి బదిలి "అదిమి" వుంటే మసాలా గుబాలిస్తుందని ఆయన వాదన. 'అదిమి' అని ప్రయోగిస్తే సెన్సార్ పాలవుతుందేమో అని నా సంకోచం. 'మధు' ససేమీరా కాదన్నాడు. అప్పటికే నాకు హైదరాబాదీకు వెళ్ళే విమానం సమయం సమీపిస్తోంది. సరే కానీయండి అని 'అదిమి' అనే మాటను అద్ది సెలవు తీసుకున్నాను. ఆఖరికి అనుకున్నదే జరిగింది. 'అదిమి'పైన సెన్సార్ కత్తెర పడింది. మొదట రాసిన 'పొదిగి' మళ్ళీ పొదగవలసి వచ్చింది. ఏం జరిగితే ఏమి? గ్రాంఫోన్ రికార్డులో 'అదిమి' అనేది అలాగే వుంది పదిలంగా.

ఈ చిత్రంలోని రెండో పాట పల్లవి కూడా సాదాగా సాగిపోతుంది –

"ఆ నవ్వుల కోసమే నేను
కలలు కన్నాను
ఆ నడకల కోసమే నేను కాచు
కున్నాను"

పల్లవి ఇంత సుకువుగా వున్నా చరణాల్లో –

"చేరలేని నీలాకాశం / శిరసు
వంచె మన కోసం"
"ముందు నీవు నిలుచుంటే /
నందనాలు కావాలా"
"మనసులోన నీవుంటే /
మందిరాలు నాకేలా"

లాంటి కవితా గంధిల పంక్తులు కొన్ని లేకపోలేదు ఘంటసాల, సుశీలలు పాడిన ఈ రెండు యుగళ గీతాలతోపాటు సుశీల పాడిన ఏకగళ గీతం చలపతిరావుగారికి చిరకాలంగా పట్టుబడిన జానపద శైలిలో రూపు దిద్దుకున్నది. ఎంకి పాటల పల్లవిని స్ఫురింపచేసే రీతిలో ఆ పాట రాశాను –

"నీతోటె ఉంటాను శేషగిరి
బావా
నీ మాటె వింటాను మాటకారి
బావా"

అక్కడ నాయుడు బావైతే ఇక్కడ శేషగిరి బావ.

పల్లె పలుకుబడితో అల్లుకున్న ఈ పాటలో

"నీవు నడచిన జాడ / నాకు
వెన్నెల వాడ
నీవు నిలిచిన నీడ / నాకు
రవ్వల మేడ"

అంటూ రెండు భావ చిత్రాలు రూపొందించి ఎంకి పాటల బాట నుంచి బయటపడ్డాను. ఈ చరణంలోని 'వెన్నెలవాడ' అంతకు ముందే నేను ప్రచురించిన గేయ నాటికల సంపుటి శీర్షిక. ఒక్కదాన్నిగా నేనుంటే "కంటికే నిదరుందా/కాలమే కదిలిందా" అనే ఆర్ద్ర వేదన విరహ భావనకు చేసిన సులలిత చిత్రణ.

అప్పడప్పుడు పట్టి పొడి పొడి మాటలతో డ్యూయెట్ రాస్తే ఎంత బాగుంటుందో అనే సరదా పుడుతూ వుండేది. 1964లో ప్రముఖ దర్శకులు శ్రీ పి. పుల్లయ్యగారి దర్శకత్వంలో వెలువడిన 'మురళీకృష్ణ' చిత్రంలోని యుగళగీతం పల్లవిలో ఆ ముచ్చట తీర్చుకున్నాను. సంగీత దర్శకులు 'ఏరువాక' పాటతో తెలుగునాట మార్మ్రోగిన శ్రీ వేణు. కావాలనే ఆ పల్లవి ఇలా రాశాను –

నాయకుడు: "ఊ అను ఊ
ఊ అను – ఔనను ఔనౌనను
నా వలపంతా నీవని – నీవేనని
ఊ అను ఊ ఊ అను"

నాయిక: "ఊ అను ఊ ఊ
అను – ఔనను ఔనౌనను
నా వెలుగంతా నీవని – నీవే
నని. –
ఊ అను ఊ ఊ అను"

చక్కని విరుపులతో మనసుకెక్కేటట్టు ట్యూన్ చేశారు వేణుగారు. ఇంతలో రంగంలో అడుగు పెట్టారు చల్లని మనసుతో ఫెళ్ళున నవ్వే పుల్లయ్యగారు. వేణుగారు ఈ చిత్రంలో నేను రాసిన మరో పాటకు అంతవరకే బాణీ కూర్చారు. "కనులు కనులు కలిసెను/ కన్నె వయసు పిలిచెను" అనే పల్లవితో సాగే ఆ పాట స్వరమాధురీ నిర్భరంగా వుంది నౌషాద్ స్వరపరచిన గీతంలా వుంది. అగ్రేసర సంగీత దర్శకుడు నౌషాద్ పేరెందుకు తీసుకున్నానంటే శ్రీ వేణు నౌషాదంటే చెవులే కాదు అవసరమైతే గుండెను కూడా కోసుకుంటాడు. ఆ గీతం అటు పుల్లయ్యగారికీ, ఇటు ఆయన సతీమణీ, నాటితరం నటీమణీ శాంత కుమారిగారికీ బాగా నచ్చింది. ఉన్న చిక్కంతా ఈ "ఊ అను ఊ ఊ అను"తోనే వచ్చి పడింది. ఒక్కొక్క



ప్పుడు కొత్తగా వున్న ప్రయోగం ఎబ్బెట్టుగా వుంటుంది. అనుకున్నది ఎలుగెత్తి అనేసే పుల్లయ్యగారు "డాక్టరూ! 'ఊ అను ఊ అను' అని నన్నెందు చంపుతున్నావయ్యా" అని గభాల్న అనేశారు. అప్పటికే నాకు పి. హెచ్‌డి. పట్టం వచ్చింది. నా పేరుతోకాక "డాక్టరూ!" అని నోరారా పిలిచేవారు పుల్లయ్యగారు. కాసేపు 'గర్జన' భర్జనలైన తరువాత "సరేలే! మా హీరో స్టెప్పులకు (అక్కినేని) బాగానే వుంటుందిలే" అని ఒప్పుకున్నారు ఆయన. ఇంతలో శాంతకుమారిగారి ఆగమనం. ఆవిడ ధ్యాస మాటల మీద కాదు ట్యూన్ మీదే. "నాయనా వేణు! ఈ రాగంలో అంటే ఎలా వుంటుందో చూడు" అని శాస్త్రీయ రాగంలో పాడి చూపుతూ వుంటే పుల్లయ్యగారు లంకించుకుని "ఓరి నాయనో! నా వల్లకాదు డాక్టరూ! వేణూ, మీరు ఏం చేస్తారో చేసుకోండి" అని ఓ దండం పెట్టి నిండుగా నవ్వుతూ నిష్క్రమించారు. శాంతకుమారిగారూ వారిని అనుసరించారు. పాట మిగిలిపోయింది ఆంధ్రావని అంతటా పయనిస్తూ రవళిస్తూ.



# *DIAMOND JEWELRY*

**G.R.THANGA MALIGAI**
**(MAHALAKSHMI JEWELRY-EXPORTS)**
104 USMAN ROAD , T.NAGAR,
MADRAS 600017 -INDIA
TEL:4345062

***JOINTLY PRESENT***

**VUMMIDI BANGARU**
CHETTY TRUST
PANAGAL PARK, T.NAGAR
MADRAS 600017-INDIA
TEL:4342455

***EXTEND A WARM WELCOME & CORDIALLY INVITE YOU FOR THE EXHIBITION-CUM-SALE***
**OF THEIR EXQUISITE DESIGNS(HAND MADE) IN DIAMOND , RUBY, EMERALD AND GOLD JEWELRY AT THE FOLLOWING LOCATION**

---

July 8 9 AM TO 9 PM **HAMPTON INN** NEW JERSEY
3535 ROUTE 46 EAST - CHERRY HILL ROAD - PARSIPPANY NJ 07054
TEL:201-263-0095 FAX: 201-263-6133

---

## WANTED !!!! COMPUTER PROGRAMMERS

**Pacific Contracts, Inc has been providing Data Processing Consulting services to diverse client base. Our target to a diversified group of American Corporations and the U.S.GOVERNMENT . Currently we offer exiting opportunities to Developers, System Testers, Project Leaders, System Administrators, Technical Support and DBA's.**

**⊛ Oracle, Sybase ⊛ Power Builder, Visual Basic ⊛ C++ ⊛ RPG, COBOL**

**✱ Sponsorship for H-1 and Permanent Residency available.**
**Please fax your resumes to 201-882-4286**

---

## CALL INDIA WITH OUR PREPAID CALLING CARD

**PCI's *EVERSAVER*™ SAVES YOUR LONG DISTANCE BILLS !**

**CALL INDIA 0.59¢/MINUTE TO INDIA COMPLETE WEEKEND!**
**CALL INDIA 0.79¢/MINUTE TO INDIA DURING 6 PM TO 6 AM WEEKDAYS!**
**CALL INDIA 0.89¢/MINUTE TO INDIA DURING 6 AM TO 6 PM WEEKDAYS!**
**EACH CARD COST $100.00, YOU ARE GUARANTEED FOR THE RATES UNTIL THE COMPLETION OF THE AMOUNT**

---

## MEDICAL COLLEGE ADMISSIONS

**Medical Education Consultation Services Around The World in association with MEDCO INTERNATIONAL a division of SERVICE LINKS INTERNATIONAL.**
**Admissions are open for NRI's and American Nationals in INDIA, USSR, UKRAINE, POLAND, HUNGARY, ROMANIA, NIGERIA, AUSTRALIA and many other countries.**
**For preliminary application, please send $25 in the name of Service Links International to the below address.**

***For more information, Please call : Srinivas Polavarapu***
***at:***

**PACIFIC CONTRACTS, INC.**™
INTERNATIONAL TRADE • COMMUNICATIONS • COMPUTER CONSULTANTS
434 RIDGEDALE AVE. #11-108 • EAST HANOVER NJ 07936 U.S.A.
TEL (201) 882-9083 FAX (201) 882-4286

# మెఱుపులు: బాల్యస్నేహము

వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

మన 'తెలుగు జ్యోతి' ప్రయోజనాలలో ఒకటి ఈ మధ్య నాకు వ్యక్తిగతంగా లభ్యమయింది. అరువదియేండ్లక్రింద నాకు పాఠశాలలో సహాధ్యాయియై, అప్పటి నుండి నన్ను కలిసికొనని ఒకడు ఈ దేశానికి చుట్టంచూపుగా వచ్చినవాడు – నేను ప్రతినెల గిరికే 'మెఱుపులు' చదివి, వెంటనే రఘునాథ్‌గారికి ఫోన్ చేసి నా టెలిఫోనునెంబరు తెలిసికొని, నేనాసమయంలో న్యూజెర్సీలో లేనని తెలిసికొని నన్ను సెంట్‌లూయిస్‌లో (మా శశాంక్ యింటికి) పిలిచాడు. వెనుకటి జ్ఞాపకాలు టూకీగా స్మరించాము – లాంగ్ డిస్టెన్సు కాల్ కదా. నేను న్యూజెర్సీ తిరిగి రాగానే మా యింటికి పరిగెత్తుకువచ్చాడు. మా బాల్య స్నేహానికి చెందిన విషయాలెన్నో అదేపనిగా వెళ్ళబోసుకున్నాం. (అతనిని తీసుకువచ్చిన అల్లుడు మా కృష్ణతో కలిసి బైటకు పోయి దొడ్డి వైశాల్యం పరిశీలిస్తున్నారు.)

మా బాల్యస్నేహంలో ఉన్న వైశిష్ట్యం ఏమా అన్న ఆలోచన అప్పటినుండి నాలో మసలుతోంది. తొలుదొల్తగా, చిన్నతనంలో – అనగా హైస్కూలు కాలేజీల సమయంలో – పిల్లల మనస్సులు అమాయకంగావుంటాయి. జీవితంలో ఉత్తమస్థాయికి చెందిన ఆవేశాలు, ఆదర్శాలు పునాది ప్రాయంగా వెల్లివిరిసి ఉంటాయి. బ్రదుకుతెరువుకు ఉపయోగపడే వివిధమార్గాలు, దగ్గర దారులు, ఉపాయాలు, కల్మషాలు వారి హృదయాలమీద ఇంకా ప్రభావం చూపించవు. ఇవేమి లేని కేవలం స్నేహభావం మాత్రమే వారి మనస్సులలో పెరుగుతుంది. చిత్రమేమిటంటే, అది అలాగే నిలిచిపోతుంది. తరువాతికాలంలో వారు ఒకరినొకరు కలిసికొనకపోయినా, ఒకరిని గురించిన భావన మరొకరి మనస్సులో, హృదయంలో చిన్నప్పటితీరునే వుంటుంది. ఇదే బాల్యస్నేహంలోని తీపి.

వయసు పెరిగి వృత్తులలో చేరి అభ్యుదయంకోసం తాపత్రయపడే కాలంలో వ్యక్తుల మధ్య ఏదో విధమైన స్పర్ధ, పోటీ పొసగుతుంది. ఎంత మంచివారిలోనైనా ఇలాంటి అనుభవం కొంతగానైనా పుట్టకపోదు. ఇది వారి మైత్రికి ఏ కొంచెము పోటిగానైనా వైరుధ్యకారణం అవుతుంది. ఇది సాధారణంగా జగత్తులో మనం చూసే పరివర్తన క్రమం, కొన్ని భిన్నమైన ఉదాహరణలు ఉండవచ్చును. చిన్నప్పుడో, ఇలాంటి స్పర్ధావ్యాసంగాలకు ఎక్కువ ఆస్కారం ఉండదు. కేవలం ఒకరికన్న ఒకరు చదువులలోనో, ఆటలలోనో, సాంస్కృతిక కార్యకలాపాలలోనో మిన్న కావాలని కనపడని పోటీ–ఉత్సాహం ఉండక పోదు. నేను ఉపన్యాసం ఇస్తూ తాను అధ్యక్ష పదవిలో ఉన్న ప్రతిమారు నా బాల్యమిత్రుడు మొవ్వ వెంకటరామశర్మ చమత్కరిస్తూ ఉంటాడు, 'మేము హైస్కూలులో ఎప్పుడు వక్తృత్వముపోటీలో ఒకరినొకరం ఎదిరించేవారం. ఒకసారి అతడు గెలిచేవాడు, ఒకసారి నేను నెగ్గేవాడిని.' అని. నిజం, సిసలైన పోటీ అంటే అలా ఉండాలి. ఇది సముచితమైన పోటీలకి ఉదాహరణ. అది అలాంటిదన్న నిశ్చయమైన నిరూపణ. అతడు తడవ తడవ సంతోషంతో ఆ విషయం సభాముఖంగా వక్కాణించడంలోనే వుంది. అతడు ఇటీవల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా పనిచేశారు.

పైగా చిన్నతనంలో మన స్నేహాల పొందికమీద కొంతగానైనా తలితండ్రుల ప్రభావం ఉంటుంది. ( నేను చెప్పేది ఏ ఏడెనిమిది యేళ్ళప్పుడే 'నీ వ్యవహారం నీదే' అన్నట్లు తలితండ్రులు పిల్లలయెడ వ్యవహరించే సంసారాల గురించి కాదు.) కొన్ని సందర్భాలలో 'వాడు అంత మంచివాడు కాదు, వాడితో ఎక్కువగా తిరగకు.' అని వారు అన్నా, సాధారణంగా వారి ప్రభావం సవ్యంగా. సాంప్రదాయప్రాయంగా ఉంటుంది. ప్రతి తల్లి, ప్రతి తండ్రి తన సంతానం మంచి స్నేహాలు చేయాలని కోరుకుంటుంది గదా. వివిధమనస్తత్వాలుగల పిల్లలతో బడిలో కాని, బైటగాని కలిసి తిరిగినా, తిరగ వలసివచ్చినా, ఎక్కువ దగ్గఱతనం సమానమైన దృక్పథంకలవారితోనే పెరిగేట్లు వారు ప్రవర్తిస్తారు. ఒక్కొక్కప్పుడు ఇది తరాల మధ్య కలహాలకు త్రోవ తీసినా, మొత్తముమీద ఇది పకృతిసిద్ధమైన సత్యం. ఇలాంటి సహజమైన వడబోతలో చిగురించిన బాల్య స్నేహాలు చాలాకాలం వెనకటి ఆదర్శాలకు ఉన్ముఖంగానే ఉంటాయి. తరువాతి జీవనపథాలలో వారు ఎంత భిన్నంగా గాని, వ్యతిరేకంగా కాని ప్రవర్తించినా, చిన్ననాటి దగ్గఱతనం అలాగే నిలిచిఉంటుంది. నా స్కూలుమిత్రులలో కొందఱు ఆరితేరిన కమ్యూనిష్టులుగా వికసించారు. నా జీవిత పథానికి, వారి ఆచరణమార్గాలకూ ఎంతో తారతమ్యం. అయినా, నన్ను కలిసికొన్నప్పుడు వారి వెనుకటి వ్యక్తిగత మైన సౌహార్ద్రం కనిపిస్తూనేఉంటుంది.

బాల్య మిత్రులు కలిసికొన్నప్పుడు ఒక అదృశ్యమైన అనుభూతి కలుగుతుంది. తమ మనస్తత్వాలు గాని, ప్రవర్తనలోని స్థూలసత్యాన్నిగాని ఏవిధంగాను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం ఉండదు. ఎందుకంటే అది వ్యర్థం. 'అమ్మ పుట్టిల్లు మేనమామకు తెలియదా?' అన్నవిధంగా. ఇందులో ఒక స్పష్టమైన ప్రయోజనం ఉన్నది. తమను గురించి గుప్తంగా ఉంచవలసిన సంగతులు అతి స్వల్పంగా ఉంటాయి. ఏవో భౌతికసంఘటనలు తప్ప, వారి ప్రవర్తన రీతులు ఏ విధంగా ఉంటాయో సాధారణంగా ఇరువురికి విదితమే అయిఉంటుంది. చిన్ననాటికి భిన్నంగా కొన్ని విశిష్టమైనమార్పులు ఏకొద్ది మందిలోనో కలిగి ఉండవచ్చును. అది అసంభవం అని నేను అనటంలేదు. కాని బహుళంగా 'తోటకూరనాటి' ప్రవర్తన పునాదులలో నిలిచిఉంటాయి. ఈ కారణంగా బాల్యమిత్రులను కలిసికొన్నపుపుడు కలిగే ఆహ్లాదానికి ఒక ముఖ్య కారణం. ఒకరొకరి ప్రతి స్పందనలో స్వేచ్ఛ గుప్తత అవసరం లేదన్న మనోభావం.

చివరికొక 'మెఱుపు' గమనించండి. కాలక్రమేణ చిన్ననాటి మిత్రుల 'సంఖ్య పెరిగుతుంది' – 'గొలుసు పెరిగింది' అన్న అర్థంలో. నా వృత్తి భాషలో చెప్పవలెనంటె – అర్థశాస్త్ర పరిభాషలో సప్లై తఱుగుతుంది, భౌతికపరిమాణదృష్టిలో వస్తువువిలువ పెరుగుతుంది. బాల్య స్నేహితులను కలిసికొన్నప్పుడు ఈ భావం మనస్సులోతుల్లో మనకు తెలియనిస్థాయిలో మసలుతూ ఉంటుంది. బాల్యస్నేహితుల యెడ మక్కువను ఎక్కువ చేస్తుంది.

బాల్య స్నేహితులకు అసమాన తార్కాణం శ్రీ కృష్ణుడు, కుచేలుడూ. ఆ కథ అందఱకూ తెలిసినదే. అయితే మన ఇతిహాసాలలో దీనికి సంపూర్ణ వ్యతిరేకమైన ఉదాహరణలు కూడా లేకపోలేదు – ద్రోణుడు, ద్రుపద మహారాజు. చిన్ననాటిచెలిమిని కాలదన్నే రాజగర్వం, అహంకారం ద్రుపదుని ఆవహించాయి. ఫలితం అనుభవించాడు తుదిలో.

'తెలుగు కళాసమితి' (న్యూజర్సీ), ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, రాజా లక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథలు, కార్టూన్ల పోటీలో ఒక్కొక్కటికి రూ. 125/–లు బహుమతి పొందిన కార్టూను.




* వి.ఓంప్రకాష్ నారాయణ్, 3–4–705/4, నారాయణగూడ, హైదరాబాద్ – 29

# సంగీతం – సాహిత్యం

రాధికా శాస్త్రి, Radolph, NJ

Bridgewater Hindu Temple Auditorium కిటకిటలాడుతోంది ప్రేక్షకులతో. ఆ రోజు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయశంకుస్థాపన మహోత్సవం.

ప్రసిద్ధగాయకులు బాంబే సిస్టర్స్ కర్ణాటక సంగీత కచేరీ మొదలయింది. ఇంతలో పెద్దకోలాహలం. ఏమిటా అని వెనుదిరిగిచూశా. టెంపుల్ ఛైర్మన్ ఒకావిడను తీసుకవచ్చి మొదటివరుసలో కూర్చోపెట్టివెళ్ళారు. ప్రక్కన కూర్చొన్న వాళ్ళందరూ నమస్కారాలు చేస్తున్నారు ఆవిడకు. దీపాల వెలుతురు తక్కువగా వున్నందున బాగా కనిపించలేదు ఆవిడెవరో.

కచేరీ సాగుతోంది. వర్ణం పంచరత్నాలలో ఒకటయినతరువాత 'బ్రోచేవారెవరురా...' మొదలుపెట్టారు గాయకులు. శ్రోతల చప్పట్లతో హాలు మారుమ్రోగింది.

'ఓ చతురా–ననాది–వందిత–నీకు..' వినడానికి శ్రావ్యంగా ఉంది. నేనుకూడ తన్మయత్వంతో వింటున్నాను. కాని ఆచరణంలో మాటలు అర్థం అవడానికి పాటచివరిదాకా అలోచిస్తూనే విన్నాను. సుమారు మూడు గంటలకాలం చాలా భక్తిపరవశత్వంతో పాడి ఆనందపరిచారా సోదరీమణులు.

సభ ముగిసింది. లైట్లు వెలుగగానే నేనుకలవని వాళ్ళింకెవరైనా ఉన్నారేమోనని చుట్టూకలయచూశాను. v.i.p. గారిచుట్టూ జనంమూగారు. ఇంతలో ఒకరువచ్చి చెప్పారుఆ V.I.P.గారు నన్నుగురించి అడిగారని. దగ్గరకువెళ్ళిచూస్తే, నిజమా? భ్రమా? అనిపించింది. ఆవిడెవరోకాదు. వాణి. యోగక్షేమాలయ్యాక అడిగాను,'ఏమిటి విశేషం. అమెరికాపై గాలి మళ్ళిందే' అని. 'ఏంలేదుగాని ఇంటికివెళదాంపదముందు' అంది. అందరికీ ప్రతినమస్కారాలు చేసి కారెక్కికూర్చుంది, హమ్మయ్య అంటూ.

ఇంటికి చేరడానికి గంటపైన పడుతుంది. 'ఇప్పుడు చెప్పు ఒక్కదానివే వచ్చావా?' అన్నా.' రావడం ఇద్దరం కలిసేవచ్చాం. Las Vegas లో Caesars Palace లో మావారి ( బ్రహ్మగారు ) విగ్రహావిష్కరణకు మాకు ఆహ్వానం వస్తే, సరే Las Vegas లో సరదాగాగడపవచ్చని నేనూ వచ్చాను. బ్రహ్మగారు వీలుకాదని వెంటనే వెళ్ళిపోయారు. నేను నలుగురినీ కలిసి కాలక్షేపం చేసి వెళదామని కొద్దిరోజులుండిపోయాను'. ' కచేరీ బాగుందా' అడిగాను నేను. ఎటోచూస్తోంది వాణి. ' ఏయ్ నిన్నే. పాటెలా ఉంది?' అన్నాను తనపరధ్యానాన్ని భంగపరుస్తూ. 'బాగానేఉంది' 'మరి?' 'నన్నురెచ్చకొట్టకు. నీకర్థంకానట్లు మాట్లాడుతావేం?' అంది బాధపడుతూ. 'బ్రోచేవారెవరురా కీర్తనలో పదాలవిరుపు వింటూంటే లేచి వెళ్ళిపోవాలనిపించింది. సభామర్యాదకోసం కూర్చున్నానంతే'. అలాఅంటూంటే వాణిముఖం ఎర్రబారుతోంది కోపం, బాధ మిళితమై.

'ఓ చతురా––ననాది––వందితనీకు––' అనేపంక్తిలో విరుపులగురించేనా నీ తపన?' అన్నాను. ఔనంది. కొంచెం easy గా తీసుకోవాలని విషయాన్ని మార్చి 'ఇంతకీ మీఆయనకు ఎన్నితలలున్నాయంటూ' వన్నాను. ఖస్సుమంది. 'శాంతించుతల్లీ. నేనునెలరోజులక్రిందట Las Vegas వెళ్ళి Caesars Palace లో 5 రోజులున్నానులే. మావారికి Conference ఉండి నేనూవెళ్ళడం జరిగింది. ( నీలాగే) అక్కడ బ్రహ్మవిగ్రహాలు చూశాను. ఇంకా Construction ఉంది అప్పట్లో. ఆవిగ్రహం త్రిముఖబ్రహ్మగా చూశాను. మరి పైపాటలో...... ఆపేశాను మధ్యలో తనముఖంచూసి. కారులో A.C. ఉన్నా cool అవడం లేదువాణి.

' నిజమే అనుకో. చతుర––ననాది––వందిత––అని విరిస్తే నాకేఅర్థమవడానికి టైముపట్టింది––ఈననాది ఏమిటాఅని'. ఓచతుర+ఆనన+ఆది వందితనీకు ( సవర్ణదీర్ఘసంధి). ఈవ్యాకరణసూత్రాలు, సంధులు( పాపం!) పాడేవాళ్ళకేమి తెలుస్తాయి. ఏదో రాగానికి అనుగుణంగా పాడాలనే తాపత్రయపడతారుగాని.

చిన్ననాటి తెలుగుమాష్టారు గుర్తుకువచ్చారునాకు. ఓసారి Half Yearly Exams జరుగుతున్నరోజులు. Exam Paper ఇచ్చారుక్లాసులో. ప్రశ్నలన్నీ ఓసారి చదివిచూసుకొని Answers వ్రాయడానికి మొదలుపెట్టేదానిని. ఆదిలోనే హంసపాదన్నట్టు మొదటిప్రశ్నలోనే ఒక ఉపప్రశ్న అర్థకాలేదు. మన పరిక్షాపత్రాలలో Printing Mistakes చాలాఉంటాయి కాబట్టి టీచర్లువచ్చి Corrections చేసివెళ్ళేవాళ్ళు. తెలుగుమాష్టారుకూడావచ్చారు. బ్రతికామనుకొని ఆయన తప్పొప్పులపట్టిక చదివాక వెంటనే అడిగాను నా సందేహం––అదికూడా Printing mistake అన్నీ ఆయన correct చేయడం మర్చిపోయిఉంటారనీ ధీమాగా! ' మాష్టారూ! అక్కవి కాలంబెయ్యది? అనిఉంది. అక్క–వికాలంబెయ్యది? నాకర్థంకావడంలే' దన్నాను. ఆయన వెంటనే ' అక్షరాలురాని బుచ్చితల్లీ! మళ్ళీ జాగ్రత్తగా చదువుకో' అని వెళ్ళిపోయారు. నాల్గుసార్లు చదువుకున్నాక మెరిసింది ఆలోచన. అది అక్క––వికాలం కాదనీ. ఆకవికాలంఅనీ. ఈత్రికసంధి ఎంత తికమకపెట్టిందని తల్చుకున్నపుడల్లా నవ్వువస్తుంది.

గతంనుండి వర్తమానంలోకి వచ్చాను. Sudden గా break వేస్తూ red light రావడంతో. 'ఏమిటాపరాకు! జాగ్రత్తగా drive చెయ్యి. మాయింటికి(బ్రహ్మలోకం) భద్రంగా వెళ్ళనియ్యి తల్లీ' అంటోంది వాణి. ఇంకా నామెదడు గానకచేరిలోని మరొకపాటగురించి ఆలోచిస్తోంది. మనవిఆలకిం––చరా––దటే అనివిరిచి ఖండించినట్లేఉంది పాటనడక. మాపిన్నిగారుఅనేవారు–సంగీతం పాడేవాళ్ళ ముక్కూచెవులూ తెగకొయ్యాలని. అప్పట్లో అర్థం తెలియలేదు ఆవిడమాటలకు. 'రామునితోక––పివరుండిట్లనియె' అనిహాస్యంగా చెప్పుకుంటూ ఉండేవాళ్ళం ఆరోజులలో. అలాగేఉంది ఈ 'ఓచతురననాది' కూడ.

'ఇంతకీదీనికిపరిష్కారమేమిటంటావు'? వాణిప్రశ్నతో వాస్తవంలోకొచ్చిపడిందిమనస్సు. 'సరే! నన్నడుగుతావేం? సంగీతసాహిత్యాలు రెండూ నీసొత్తేగదా. సంగీతజ్ఞానం ప్రసాదించినదానివి భాషాపాటవంకూడ కొంచెమైనాఉండేటట్లుచూడు– భావం దెబ్బతినకుండా ఉంటుంది. నీవుకన్నీరుపెట్టనవసరమూఉండదు. ఇక్కడ బమ్మెరపోతనామాత్యుడు లేడు నీకన్నీరుచూసి ఊరడించడానికి' అన్నా. ఆలోచిస్తోంది వాణి నా suggestion బాగున్నట్లుత లపంకిస్తూ. 'సరేగానివాణీ, నేనొకటడగనా? అన్నాను. ఏమిటంది. పోతనగారు 'కైటభదైత్యమర్ధనుని గాదిల కోడల యోమదంబ–– అన్నారుగదా. మరి... మీఅత్తగారి మాటేమిటి? ఆవిడకు ముద్దులకోడలివికావా'? 'సరేలే. ఆవిడ నేనున్నచోట అట్టేనిలబడదు. నువ్వు ఎక్కడైనా కూర్చునిఉన్న లక్ష్మీదేవి బొమ్మ చూశావా? ఎక్కేగుమ్మం దిగేగుమ్మం ఆవిడది. నిలకడలేని మనిషి. మా మామగారికిమాత్రం నేనంటేచాలాముద్దు. పోతనగారన్నదిసత్యమే. అందుకేగదా మా మామగారిమీద గౌరవంకొద్దీ ఈ Bridgewater HTCS వారు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపన చేస్తున్నారంటే చూసిపోదామని వచ్చాను'. అంది.

' ఇంతకూవాణీ! నేనొకకథవిన్నాను మీఆయనగురించి, నిజమేనా?' అడిగా. కుతూహలంగాచూసింది తెలియదంటూ. 'మొదట్లో పంచముఖబ్రహ్మ, తదనంతరం చతుర్ముఖబ్రహ్మగా ఉండినకాలంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిగినసందరభంగా, ఆ కల్యాణమహోత్సవంలో మీఆయన 'బ్రహ్మ' (priest) గా వివాహం జరిపిస్తూ పార్వతీదేవి అపురూపసౌందర్యానికి ముగ్ధుడై తదేకంగా ఆమెవైపుచూస్తూంటే, శివుడికి కోపంవచ్చి ఓలెంపకాయకొట్టాడనీ, దానితో ఒకతలకాస్తా ఎగిరిపోయిందనీ, అందువల్ల ప్రస్తుతం త్రైముఖబ్రహ్మగా చలామణీఅవుతున్నాడనీ..........'

'అపు నీ వాగుడు. ఈకథలన్నీ ఎవరుచెప్పారునీకు? మీపిన్నిగారా? లేక తెలుగుమాష్టారా?'––******

## సమస్యాపూరణం:1

స్టాప్, లిజన్ అండ్ ప్రొసీడ్‌లతో భారతార్థ శ్లోకం

ఇష్టాపూర్తి వహోస్తుతే జనవర: ప్రౌఢ ప్రియం భావ్యకా
బ్రహ్మాండ స్థిరవర్ణనీయ ఘటనా వ్యాపార లీలాస్పద
కేళీజన్మ విహార ధారణ కళా దివ్యప్రభావాంగహే
విప్రోసీద్య గుణార్ణవ స్తుతి పరాకాష్ఠా స్థితే తేనమ:

సోనియా, తెరిస్సా, మండేలా, గాంధీ లతో రామాయణార్థం

వాల్లభ్యమున్ వీడివచ్చితివహో వాసోనియామ్యస్థితిన్
చల్లంగా గడతేరిసాగి గహనీ సంచారధారాగతిన్
జిల్లన్ గుండియమండెలాలితజనశ్రీ జూపుగా ప్రేమతో
నల్లాడెన్ పితృవాక్యనిర్వహణ రాగాంధీ జీవితము నీగతిన్

— శతావధాని మాడుగుల నాగఫణిశర్మ
*Hyderabad, AP*

## సరస్వతీ ద్వాదశనామ స్తోత్రమ్

సరస్వతీ త్వియందృష్ట్వా, వీణాపుస్తకధారిణీ,
హంసవాహనమాయుక్తా, విద్యాదానకరీమమ।
ప్రథమం భారతీనామ, ద్వితీయంచ సరస్వతీ,
తృతీయం శారదాదేవి, చతుర్థం హంసవాహినీ,
పంచమం జగతీఖ్యాతం, షష్టం వాగీశ్వరీ తథా,
కౌమారీ సప్తంప్రోక్త, మష్టమం బ్రహ్మచారిణీ,
నవమం బుద్ధిదాత్రీచ, దశమం వరదాయినీ,
ఏకాశం క్షుద్రఘంటా, ద్వాదశం భువనేశ్వరీ,
బ్రాహ్మీద్వాదశ నామాని, త్రిసంధ్యాయ: పఠేన్నరీ:
సర్వసిద్ధికరీం తస్య, ప్రసన్నా పరమేశ్వరీ,
సమే వసతు జిహ్వాగ్రే బ్రహ్మరూపీ సరస్వతీ।

— గుళ్ళపల్లి లక్ష్మీకమలమ్మ
*Wayne, NJ*

భావవీచిక 30

## మా ఊరు

అవిగో లాకులు – వాటికి చెరువులో కొండమల్లెసలు
పంటకాలువల పిల్లగాలులు – ఆ వంక పచ్చల పొలాలు
తాటితోపుల నడుమ నాగుల పుట్టల గుట్టలు
ధనమ్మగుడి చుట్టూ నల్లనేరేడు గుత్తులు
'ఏదో ఏదో అన్నది ఈ మసకవెలుతురు
గూడిపడవలో వున్నది కొత్త పెళ్ళికూతురు'
ఓ కవి భావతరంగం – అది నా వూరు గాక మరేమి?

అది ఆ ఊరి దివాణం – దాని ప్రక్క సన్నని కాలిబాట
మరి ముందుకు సాగితే కోనేరు –ధాని వెనుక కోవెల
మరోవంక అక్షరజ్యోతిని వెలిగించే వూరిపాక
వూరికి కాపుగా నడుమ వెలసిన పోలేరమ్మ
'ఆకులో ఆకునై, పూవులో పూవునై'
దేవులపల్లివారి మానసవీణ నా వూరుకాక మరేమి?

ఇవి ఆనాటి బాల్యపు గురుతులు........

రెండుపదులకు ఐదుసంవత్సరాలు కలసి
కాలగమనంలో వయసు కదలి కరగినవేళ
రైతు కళ్ళనీళ్ళలో ఆకాశంలోకి ఎదురుచూపులు
నీరులేని ఎండినకాలువలు – పైరులేని చేలు
ఉన్న నెలవులు వదలి దూరపుకొండలవైపు పయనం
పట్టణవాసపు పైపై మెరుగుల ప్రలోభం.

వెలవెలబోతూ కుంకుమచెదరిన నుదిటిలా
కళలూ కాంతులు చెదరిన మోడులా
జవసత్వాలు వుడిగిన వృద్ధమాతగా
దిక్కులేని అనాథలా, భారతావనికి పట్టుకొమ్మ!
నా పల్లెటూరు – నా కళ్ళల్లో గోదావరి నా ఊరు.
'గగనసీమలతేలు ఓ మేఘమాలా.. మావూరి
గుడిపైన మసలివస్తున్నావా......'
వద్దు నా వూరి గురించి చెప్పొద్దు
దేవులపల్లివారికి గుండె పగులుతుంది మరి...
నా వూరిగురించి చెప్పనే చెప్పొద్దు మరి....

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*




MARRIAGE BUREAU
FOR ALL TELUGU
COMMUNITY

CALL NOW (908)7555123

WHY ?

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ______________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ______________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

______________________________
Maiden Name

CHILDREN/: ______________________________
DATE OF
BIRTH ______________________________

ADDRESS: ______________________________
No. Street

______________________________
City State/Zip Code

PHONE: ______________________________
Home Office

OCCUPATION: ______________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

=============================================

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

=============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

---

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________________
Address:______________________________

City/State/Zip Code____________________

______________________________

# పేరు

శశి, Fairlawn, NJ

'అయ్యా!'

'ఏరా?' పేపర్‌లోంచి తలెత్తకుండానే గంభీరంగా ప్రశ్నించారు చౌదరిగారు. అయ్యా అన్న పిలుపులోని అర్థింపు ముందే అర్థం అయ్యింది ఆయనకు.

'అమ్మాయి పెళ్ళిచేస్తాన్నాం అయ్యగారూ. ఈ మూఢం ఎల్లగానే ముహూర్తాలు బాబు.'

'ఆ! రాజ్యం పెళ్ళన్నమాట. మంచిదే కుర్రాడేం చేస్తున్నాడు?'

'మా సెల్లి కొడుకే బాబు, సిన్నప్పటినుండి అనుకున్న సంవందమే. ఏదో మీలాటి పెద్దల దయవల్ల కాలేజీ పాసు అయ్యాడు. ఐదేలు కడితే తాలూకాఫీసులో గుమాస్తా వుద్యోగం ఏయిస్తామన్నారండి. పెళ్ళి కర్సులకి నా పెళ్ళాంకాడ కొంత బంగారం, కూడేసిన డబ్బులు కొంచెం వున్నాయి బాబయ్యా...'

'మరింకేంవోయ్ లక్షణంగా పెళ్ళి చేసే అదృష్టవంతుడివి, బాధ్యత తీరిపోతుంది.'

'మరేనండి కాని సిన్న కొర్రొచ్చింది బాబు. వుద్యోగానికి కట్టాల్సిన డబ్బు మమ్మల్ని కట్టేయమంటున్నారండి. కట్నాలు గట్ర అక్కర్లేదని వున్న డబ్బు సరిపోతాదని ముహూర్తాలు ఎట్టేసుకున్నాము. అమ్మగారిని అడిగితే మీకాడికి ఎల్లమన్నారు. మీరొక్క ఐదేలు సర్దితే మీ పేరు సెప్పుకుని కలకాలం సుకంగా వుంటాది. నా జీతం లోంచి కోసుకుందురు బాబయ్యా.'

'ఒరే నాకు పేరెందుకురా? వుంటే సర్దనూ? నీకు తెలీందేముందీ. ఈ ఏడు పంటలు వరదల్లో కొట్టుకు పోయాయి కదా...' మాట పూర్తి కాకముందే గేటు చప్పుడయింది. నలుగురు పెద్దలు లోపలికి వస్తూ కనిపించారు..

' సరేగాని దామోదరంగారు వాళ్ళు వస్తున్నారు, నాలుగు కాఫీలు పంపమని అమ్మగారికి చెప్పు.'

'రండి రండి నమస్కారం. ఏంటి ఇలా దయచేశారు?'

'ఏముందండీ ఉపోద్ఘాతం లేకుండా అసలు విషయానికి వచ్చేస్తాం. రాములవారి గుడిగోపురం ఎత్తించాలి, మీకు తెలుసు కదా. మీ సహాయం కోసం వచ్చాం. ఏదో మీరు ఐదో, పదో సర్దితే గుడి నిలుస్తుంది. దానితో పాటు మీ పేరు గుడిమీద శాశ్వతంగా నిలుస్తుంది. అదీ సంగతి.' అన్నారు పంతులుగారు.

'అదికాదండి ఈ సంవత్సరం...' ఏదో నసుగుతున్నారు చౌదరిగారు.

'బాబ్బాబు మీరు అలా అనకండి ప్రారంభోత్సవం మీ చేత చేయించాలనుకుంటున్నాము. మా మేనల్లుడికి తెలిసిన ఒకరిద్దరు ప్రెస్ రిపోర్టర్లను కూడా పిలిపించాలనుకుంటున్నాం.' దామోదరంగారు అన్నారు.

'ఏంటోనయ్యా తెగ మొహమాటపెట్టేస్తున్నారు. సరే అయితే ఒక పాతిక వేసుకోండి.' అన్నారు. కుర్చీలోనుండి క్రింద పడబోయి సర్దుకుని 'ఏమిటీ వేలే!' అన్నారు పంతులుగారు. మీసం దువ్వి చిరునవ్వు నవ్వారు చౌదరిగారు. కాఫీలు పూర్తిచేసి, అప్పుడే అక్కడికి వస్తున్న వరలక్ష్మిగారికి, చౌదరిగారికి చెప్పి వెళ్ళిపోయారు.

'అదేమిటండీ ఇప్పుడే చంద్రం అడిగితేలేదన్నారు. వీళ్ళు ఐదో, పదో అడిగితే ఏకంగా పాతిక అంటున్నారు. పాపం వాడికీ ఏదో సర్దాల్సింది.' అన్నారు వరలక్ష్మిగారు. 'వీడికిస్తే ఏమొస్తుందే, వాళ్ళకిస్తే పేరు వస్తుంది.'

'వాడుకూడా మీ పేరు పదికాలాలపాటు చెప్పుకుని బ్రతుకుతాం అన్నాడు కదండీ?'

'వీళ్ళకిస్తే నా పేరు గుడిగోడలమీద శాశ్వతంగా నిలిచిపోతుంది. పైగా ప్రెస్‌వాళ్ళు వస్తారు. నా పేరు పేపర్లో వస్తుంది. వచ్చే ఎలక్షన్లకి మంచి పబ్లిసిటీ. వీడికిస్తే ఏముందీ, ఓ నలుగురికి నాలుగురోజులు చెప్పుకుంటాడు. అక్కడితో సరి. దానివల్ల వచ్చే పబ్లిసిటీతో వీడిలాంటి మరో నలుగురు పాలేర్లు మాకు సాయం చెయ్యండి బాబూ అంటారు. యింక మనం కూడా వాడిలాగే అడుక్కుతినాలి. ఆ పేరుకీ, ఈ పేరుకీ తేడా లేదూ?'

లోపల ఫర్నిచరు తుడుస్తూ వింటున్న చంద్రంకి మటుకు ఈ పేర్లలోని మతలబు ఏమిటో అర్థం కాలేదు. ●

## శుభలేఖ

చెలీ! అలా చూశావా? రసాలశాఖ
మధుమాసం మారాజుకు శుభలేఖ
/చెలీ/

మధురమలయసమీరం మనసును తాక
మావి తనువు ఏమౌను? చిగురులుకాక
ఎలకోయిల సుస్వరాల తేనెలవాక
విరబూసిన పూలరెమ్మ ప్రణయపతాక.
/చెలీ/

లతాంతాల తోరణాలు వనాంతాలదాక
ఎంతవింత పులకింత! వసంతాల రాక
మొలిచే సరికొత్తతరం మోసులెత్తినాక
దారిపొడుగునా తోటకు వెన్నెలరాక.
/చెలీ/

— దూసి ధర్మారావు

*Sringavarapukota, AP*

## వాణీ–గీర్వాణీ

వాణీ విద్యల గీర్వాణీ /వాణీ/
ముగ్గురమ్మలకు మూలరూపిణీ
మొరనాలకించవె శుకపాణీ /వాణీ/

సితపంకజమే సింహాసనముగ
చిలుకలు నీకడ చెలికత్తెలుగా
పసిడివీణ నీ పలుకుల తోడుగ
విధివెంట విహరించు వేదధ్వనీ / వాణీ/

శశి నీ ముఖమున శబ్దము జిహ్వన
గాంధర్వ కళలన్ని గళసీమలో
సిద్ధయోగముని బుద్ధి నిలయమై
వసియించు రాయంచ వాహినిగా /వాణీ/

హృద్యవీణలను పలికించుటకై
పద్యకావ్యముల రచియించుటకై
కవిరాజులలో కలల ఊహవై
భువిలోన నెలకొన్న పుస్తకపాణీ / వాణీ/

— మాడుగుల భాస్కరశర్మ

*Hanmakonda, AP*

**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

## The Characters of Mahaabhaarata

V. Vemuri, Pleasanton, CA

The Mahaabhaarata is India's, the World's, greatest epic. It is said to be more than twice as long as Homer's Greek epics, the Illiad and the Odessy combined. It has about 1,00,000 slokas (equivalent to English couplets) composed in Sanskrit by the legendary poet Vyasa. The central theme of the epic is a dynastic war for the succession to the throne of Hastinaapura, a place not too far from modern Delhi. It is on this battlefield, Krishna taught Bhagavad Gita to Arjuna.

Although Bhagavad Gita, or Gita for short, received world-wide attention and appreciation as a great work, the story of Mahaabhaarata did not fare as well, especially in the West. This is not due to a lack of translations. Many Indians and non-Indians did translate Mahaabhaarata into English. Many more, retold the story in many of world's languages. Yet, the sheer size of the book and the vast array of characters intimidates even the most earnest. Due to these factors, Mahaabhaarata remained very much within the confines of the Indian subcontinent.

Although Peter Brook's stage adaptation as well as the subsequent 9-hour film, both with their international cast, succeeded in bringing the epic to international attention, many Indians felt it did a disservice to the epic.

The purpose of this little writeup is not to retell the story, but to present the essence of Mahaabhaarata as a cast of characters and their inter-relationships. Only those characters that are important to the main flow of the story are listed here. The reader is assumed to have some basic familiarity with the theme and story of Mahaabhaarata. The characters are arranged in alphabetical order along with a one or two-sentence description.

### THE CAST OF CHARACTERS

**Aastika,** Son of the hermit Jaratkaaru and his Naga wife, Maanasaa Devi (Vasuki's sister). Successfully persuaded King Janamejaya to stop the Naga Sacrifice.

**Abhimanyu,** The only son of Arjuna and Subhadra. Died in the Lotus Formation in the Great War at the age of 16. His posthumous child, Parikshit inherits the throne.

**Adhiratha,** The charioteer who adopted Karna. Husband of Raadha. He found infant Karna floating in a basket in a river.

**Amba,** Eldest princess of Kaasi. Bhishma refuses to marry her. In a later life becomes Shikhandin and was instrumental for Bhishma's death in the Great War.

**Ambika,** Second princess of Kaasi. Senior wife of Vichitraveerya, the son of King Santanu and Satyavathi. Mother of King Dhritaraastra.

**Ambalika,** Third princess of Kaasi. Junior wife of Vichitraveerya. Mother of King Paandu.

**Apsaras,** Devine ladies who adorn the court of the devine king, Indra

**Arjuna,** Extra-marital son of Kunti (with Indra) and Paandu. Third of the Paandavas. The great archer.

**Aswatthaama,** Son of Drona and Kripi. One of the few who survived the Great War.

**Balaraama,** Krishna's elder brother. Son of Vasudeva and Renuka. One of the few who refused to participate in the Great War.

**Barbarika,** Ghatotkacha's son. Krishna killed him with his discus during the Great War.

**Bharatas,** the dynastic name of the Kauravas and Pandavas

**Bhima,** (1) Son of Kunti (with Vayu, the Wind god) and Paandu. Second of the Paandavas.

**Bhima,** (2) Vidarbha's king is also called Bhima sometimes, although Bhishmaka is the name more widely used.

**Bhishma,** Son of King Santanu and river godess Ganga. The Grand Old Man of the epic, Mahaabhaarata. Devavrata, by taking his Great Vow of celibacy in order to facilitate the marriage of Satyavathi to his father, became Bhishma.

**Bhishmaka,** King of Vidarbha. Father of Rukmini. Father-in-law of Krishna.

**Brahma,** the Creator. One of the Gods of Hindu trinity.

**Brihannala,** Name assumed by Arjuna in Virata's court during their year-long Tour Incognito after spending 12 years in the forest.

**Chitraangada,** First son and heir of King Santanu and Satyavathi. Killed by a wild animal and had no role in the story.

**Chitraratha,** Gandharva chief who imprisoned the Kauravas at a skirmish near the Dwaitavana lake.

**Devavrata,** Given name of Bhishma. Eldest son of Santanu (and river goddess Ganga). This name was superceded by the title Bhisha, which means the one who took the Terrible Vow.

**Devayaani,** Daughter of Sukracharya. Wife of Yayaati and Mother of Puru. Grand matriarch of the Bharata's, to whom the Paandavas and Kauravas belong.

**Dharmaraja,** Title of Yudhisthira.

**Dhristadyumna,** Drupada's son who was born out of the fire. Becomes the cause of Drona's death in the Great War.

**Dhritaraashtra,** First (blind) son of Vichitravirya and Ambika (with Vyasa). Pandu's older brother.

**Draupadi,** King Drupada's fire-born daughter. Wife of the five Paandavas.

**Drona,** Preceptor at arms to the Bharatas (Kauravas and Pandavas). Son of Bharadwaaja and an Apsara.

**Drupada,** King of Paanchala. Father of Draupadi and Dhristadyumna.

**Duhsala,** Dhritarashtra's only daughter and the last child. Wife of Jayadhradha.

**Duhssasana,** Younger brother of Duryodhana. He is the one who dragged Draupadi into the Kaurava court by grabbing her hair. He also attempted to disrobe Draupadi in the full Kaurava court.

**Duryodhana,** Dhritarashtra's eldest son. Died at the hands of Bhima in the Great War.

**Gandhaari,** Queen of Dhritarashtra. Sister of Sakuni. She voluntarily covered her eyes as a gesture to her husband's blindness.

**Granthika,** Name assumed by Nakula in Virata's court. One of the twin Pandavas.

**Janamejaya,** Son of King Parikshita. Conducted Sarpa Yaaga, the Snake Sacrifice to avenge the death of his father by Takskaka's bite. The story of Mahaabhaarata was first narrated (by Vyaasa) during this Yaaga or sacrifice.

**Jayadradha,** King of Sindh. Husband of Duhsala. Brother-in-law of Duryodhana. By unfairly killing Abhimanyu, he invited Arjuna's wrath.

**Kanka,** Name assumed by Yudhishtira in Virata's court.

**Karna,** Extra-marital (eldest) son of Kunti (with Surya). Radha (different from Krishna's consort Radha), wife of charioteer Adirahta, raised him. The secret of Karna's birth is known only to a handful of characters (Krishna, Kunti, Bhishma, Drona, Dhritarastra and Vidura). None of these were willing to reveal this secret, each for their own reason.

**Kashyapa,** The brahmin who had the power to save Parikshita from the forthcoming snakebite, but was bribed by Takshaka from interfering.

**Keechaka,** Commander-in-chief of the Virata army. Sudeshna's brother; Invited the wrath of Bhima by his advances toward Draupadi during Pandava's year incognito in the forest.

**Kripa,** Preceptor to the Kauravas and Pandavas before Drona's arrival.

**Kripi,** Drona's wife. Kripa's twin sister.

**Krishna,** Incarnation of Lord Vishnu, one of the Gods of Hindu trinity. Chief of the Yaadavas. Charioteer to Arjuna during the Great War. Preacher of the Bhagavad Gita.

**Kritavarman,** Kinsman of Krishna and a Bhoja King. Fought on the side of Kauravas.

**Kunti,** Mother of Karna as well as the three elder Pandavas (Yudhistira, Bhima and Arjuna). Paandu's senior wife. Adopted daughter of King Kuntibhoja.

**Nakula,** One of the twin Pandavas. Son of Madri (with the Aswini twins) and King Paandu.

**Naarada,** He told the story of Mahaabhaarata to the Devas. Son of the creator Brahma.

**Madri,** Mother of the twin Pandavas (Nakula and Sahadeva). Pandu's junior wife. Sister of Salya.

**Maya,** the Asura architect who came out running when Arjuna and Krishna burned the Khandava forest. Later he built a magnificient palace, the Maya Sabha, for Yudhishtira.

**Paandu,** Second (leukodermic) son of Vichitravirya and Ambalika (with Vyasa). Younger brother of Dhritaraastra.

**Paraasara,** the sage who (with the fisher girl Satyavathi) fathered Vyasa.

**Parikshita,** Posthumous son of Abhimanyu and Uttara. Janamejaya's father. Kali Yuga started in the year of his accession to throne. Krishna died in the same year. This year is believed to be 3138 B. C.

**Prathikaami,** Charioteer of Duryodhana. First went (unsuccessfully) to bring Draupadi to the Kaurava court after the Pandavas were defeated in the Game of Dice.

**Pratipa,** Bhishma's grandfather. Santanu's father.
**Puru,** Son of Yayaati (and Devayaani). He exchanged his youth for the old age of his father.
**Sahadeva,** One of the twins (and the youngest) Pandavas. Nakula's brother.
**Sairandri,** (lit.) hair dresser. Name assumed by Draupadi in Viraata's court.
**Sakuni,** Gandhari's brother. Uncle of the Kaurava gang. Master at the game of dice. He cheated Yudhistira at the game.
**Salwa,** the heart-throb of Amba. Later, Salwa refused to marry Amba after hearing that Bhishma picked her up in a battle with the king of Kaasi.
**Salya,** King of Madra. Brother of Queen Madri. Charioteer for Karna during the Great Battle. He discouraged Karna at every move in the battle and made him lose his confidence.
**Sanjaya,** Dhritaraashtra's charioteer and aide. He narrated the events of the Great War in real-time as the war progressed.
**Santanu,** King Pratipa's second son. River godess Ganga's husband. Bhishma's father.
**Satyaki,** a kinsman of Krishna.
**Satyavathi,** Vyaasa's mother. Subsequently, King Santanu's second wife. The girl, found in a fish's belly, was fathered by the sperm of King Uparichara of Chedi. The mother of Satyavathi is uncertain.
**Saunaka,** Who listened to the story, of Mahaabhaarata, told by Suta at the Naimisha Forest.
**Shiva,** One of the gods of Hindu trinity. He reveals the mighty Paasupata weapon to Arjuna with which Arjuna slays Karna in the Great War.
**Shringi,** The boy who cursed Parikshita to die of a snake bite.
**Subhadra,** Krishna's sister. Arjuna's junior wife. Abhimanyu's mother.
**Sudeshna,** Wife of King Viraata. Sister of Kichaka.
**Suka,** Son of Vyasa. He retold the story to the Gandharvas, the Rakshasas and the Yakshas.
**Sukracharya,** Devayaani's father. Guru of the Raakshasa clan. Indeed all Indians, in a way, are the descendents of this man.
**Sura,** Grandfather of Krishna. Cousin of Kuntibhoja. Birth father of Kunti (a.k.a. Pritha before the adoption).
**Susarma,** King of Trigarta. He attacked Viraata's cows on the southern flank so Kaurava's could attack from the north. This mini war, called the Uttara Gograhana, is a preview of the Great War.
**Soota,** He narrated the Vaisampaayana version to Saunaka and other sages who assembled in the Naimisa forest.
**Takshaka,** the Naga (serpent) king who killed Parikshita.
**Tantripaala,** Name assumed by Sahadeva in Viraata's court.
**Ugrasena,** a Yadava king.
**Uparichara,** Father of Satyavathi. King of Chedi
**Urvasi,** An Apsaras.
**Uttara Kumara,** King Viraata's son.
**Uttaraah,** King Viraata's daughter. Abhimanyu's wife. Parikshita's mother.
**Vaasudeva,** (lit) Vasudeva's son; Krishna.
**Vaisampaayana,** Chief disciple of Vyasa; He told the story to Janamejaya.
**Valala,** Name assumed by Bhima in Viraata's court (Vallabha?)
**Vasudeva,** Father of Balaraama (with Renuka) and Krishna (with Devaki)
**Vichitravirya,** Second son of King Santanu and fisher-girl Satyavathi; Legal father of Dhritarashtra and Pandu.
**Vidura,** Son of a palace girl (in the palace of Satyavathi) with Vyasa. Pandu's younger brother. One of the few who did not participate in the Great War.
**Vikarna,** Son of Dhritarashtra; the only Kaurava who objected to the disrobing of Draupadi in the Kaurava court.
**Viraata,** King of Matsya, Father of Uttara and Uttaraah. Sheltered the Pandavas during their term incognito.
**Vyasa,** The son of the sage Paraasara and fishergirl Satyavathi. The poet who composed The Mahaabhaarata and sang it on the occassion of King Janamejaya's Snake Sacrifice, in the presence of sage Narada and his pricipal disciple, Vaisampaayana. Krishna, Bhishma and Vyasa are the three pillars on which the entire story of Mahaabhaarata rests.
**Yasoda,** Lady who raised Krishna, although Devaki gave birth to Him.
**Yayaati,** an ancestor of Bharatas. Husband of Devayani. Father of Puru.
**Yudhishthira,** Son of Kunti (with Dharma) and Pandu. Eldest of the Pandavas (a.k.a. Dharmaraja).
**Yuyutsu,** Dhritarashtra's son by a palace girl. Born on the same day but only minutes after Duryodhana.

# మోటూరి సత్యనారాయణ

వి.ఆర్.వేలూరి



'1933లో కాశీ హిందూవిశ్వవిద్యాలయంలో మోటూరి సత్యనారాయణగారు ముప్పావుగంట హిందీలో ఉపన్యసించారుట! మదన్ మోహన్ మాలవ్యా ఎంతో ఆనందించారుట!!

"ప్రియేషు సౌభాగ్య ఫ లాహి చారు తా" అన్నాడు కాళిదాసు. ఒక రంగంలో పనిచేస్తున్నవారికి ఆరంగంలో పెద్దలు మెచ్చుకోలు ఆనందం కల్గించడం ఆశ్చర్యకర విషయం కాదు.

సంస్థలు స్థాపించడం, వాటిని నిర్వహించి వృద్ధి పరచడం చేతనయిన తెలుగు వాళ్లు బహుకొద్దిమంది. వారిలో అగ్రగణ్యులు మోటూరివారు. వారు చేపట్టిన ప్రతి సంస్థ, మూడుపూవులు, అరవైకాయలుగా అభివృద్ధి చెందాయి.

మోటూరి సత్యనారాయణగారు 1902లో, కృష్ణాజిల్లా అంగలూరులో జన్మించారు. పదిహేను సంవత్సరాలు నిండకపూర్వమే, తెలుగు, సంస్కృత కావ్యాలు, అమరం, ఆంధ్రనామ సంగ్రహం వారికి కంఠస్థం గ్రంథాలయోద్యమం, జాతీయోద్యమం బలపడుతున్న రోజుల్లో – చెరుకువాడ నరసిహం గారితో కలిసి గ్రంథాలయోద్యమంలో పాల్గొని ఊరూరా తిరిగి గ్రంథాలయాలు స్థాపించడం అప్పుడు మోటూరివారి పని. 1921 ప్రాంతంలో వారి జీవిత గతి మారింది. సంఘసేవకు నారులు పడ్డాయి. కాంగ్రెసు ఉద్యమంలో భాగంగా నెల్లూరు జిల్లా పల్లెపాడులో ఆశ్రమంలో హిందీ ప్రచారకులయ్యారు సత్యనారాయణగారు. 21 సంవత్సరాలు తిరక్కముందే కాకినాడ కాంగ్రెస్ ఆహ్వాన సంఘకార్యదర్శి అయ్యారు.

1928 నుండి దక్షిణభారత హిందీ ప్రచారసభ. ఈ సభకి మోటూరివారు చేసినసేవ అపారం, అసదృశం. దక్షిణదేశంలో హిందీ అంటే సత్యనారాయణగారు, సత్యనారాయణగారు అంటే హిందీ అనటం అతిశయోక్తి కాదు. ఆ సంస్థ ఒక బృహత్సంస్థ అవటానికి కేవలం సత్యనారాయణగారి పట్టుదలే! జాతీయోద్యమ నాయకులందరితోనూ సన్నిహితులయిన తెలుగువారిలో సత్యనారాయణగారు ముఖ్యులు. అంతేకాదు. దేశంలోని జాతీయోద్యమ నాయకులందరితోనూ సన్నిహిత సంబంధం వున్న తెలుగు బిడ్డ మోటూరి సత్యనారాయణగారు మాత్రమే!
1942లో మద్రాసులో జరిగిన ఉద్యమానికి మూలకారణం మోటూరివారే . రెండేళ్ళు పొలిటికల్ డిటెన్యూగా గడిపారు.

"సాహిత్యభాష ఎంత పెరిగినా ప్రయోగం తక్కువ. అది ఆనందానికి పనికి రావచ్చును గానీ, జీవికకు పనికి రాదు. జీవికోపయోగ భాష – ఫంక్షనల్ లేంగ్వేజ్ – చాలాఅవసరం. బ్రిటిషువారు మనవారికి రెండు వందల పదాలు నేర్పి, పరిపాలన సాగించారు. సామాన్యుడు కోరేది, వానికికావలసింది జీవికోపయోగ భాష. దానికి మనభాషలోకి వివిధ ఆధునిక శాస్త్ర విషయాలు రావాలి" అని మోటూరివారి వాదం. "మనకు జ్ఞాన విజ్ఞానాలు పరాయిభాషలో పొందవలసిన వివశత ఏర్పడింది. దానిని పోగొట్టాలి. ప్రజల ప్రవృత్తిని బట్టి విజ్ఞానం పెరుగుతుంది. దాని ఉపయోగంతోపాటు భాషకూడా పెరుగుతుంది. మనం ఎన్నుకొన్న బోధనాభాష ఉన్నతి చెందలేదు. అది ఉన్నతస్థాయి చెందితేగాని గ్రంథనిర్మాణం చేయరాదు – అనేవాదం భాషాభివృద్ధికే ముప్పు" ఇది వారి హెచ్చరిక. "బోధన భాష మారకుండా ఉండడం మనభాషల అభివృద్ధికే ముప్పు. భాషలు అభివృద్ధి కావాలన్నప్పుడు ఇతర భాషలలో మనం గ్రహించిన జ్ఞానాన్ని మన భాషలలో వ్యక్త పరచడానికి అవకాశం ఉంటేనేగాని, మనభాషలు పెరగవు. అందుచేత జ్ఞానోపార్జనం, మనం ఎన్నుకొన్న జ్ఞానమార్గం సమపాళాలుగా నడిపిస్తేనే గాని మనం ఎన్నుకున్న బోధన భాష ఉన్నతి చెందదు." అని స్పష్టంగా చెప్పారు సత్యనారాయణగారు. "మనకు జ్ఞానం ప్రాతిపదిక. భాషమీడియం, సంధాత్రి మాత్రం. ఈ మీడియంకూడా అంత శక్తి శాలినిగా వుండాలి. దానికి జ్ఞాన భండారం నిండాలి" అని వారు అర్ధశతాబ్ది పైగా భాషాప్రచారం చేసిన కష్టసుఖాలతో అన్నమాట. ఎంతో అనుభవంతో అన్నమాట. ఇది బహుశః మన విద్యావేత్తలు మరిచి పోతున్నారేమో!

స్వాతంత్ర్యానంతరం ఏర్పడ్డ రాజ్యాంగ నిర్మాణ సభ్యులుగా, సుమారు ఇరవై ఏళ్ళు పార్లమెంటు సభ్యులుగా, ఇండియన్ కల్చరల్ ఎకాడమీ కార్యదర్శిగా, మద్రాసు విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులుగా, ఫిలిం సెన్సారు బోర్డు సభ్యులుగా, అధికార భాషాకమీషన్ సభ్యులుగా వారు చేసిన సేవ అపారం.

1947లో తెలుగు భాషాసమితి స్థాపించి, కార్యధర్శిగా తెలుగు విజ్ఞాన సర్వస్వం మనకందించారు. అలాగే హిందీలో 'విశ్వ జ్ఞాన సంహితా' అనేపేర విజ్ఞాన సర్వస్వం ప్రచురించారు. వీరిసేవకి కేంద్రప్రభుత్వం 1958లో 'పద్మశ్రీ'తోనూ, 1962లో 'పద్మభూషణ్'తోనూ విరిని సత్కరించింది.
మోటూరివారు ఆరోగ్యానికి పెట్టినది పేరుట! ఒక్కనాడయినా సెలవు పుచ్చుకోలేదుట! 1937లో సంథాల్ పరగణాలో తిరిగి పరిస్థితిని పరిశీలించి నివేదిక పంపమని గాంధీజీ, సత్యనారాయణగార్ని పంపారుట! అక్కడ టెర్ టైఫస్ అనే జ్వరం వచ్చింది. అ సంగతి గాంధీజీకి రాశారుట! గాంధీజీ వెంటనే – "నీవు ప్రజాసేవకుడివి. జబ్బు పడే అధికారం నీకు ఎక్కడుంది?" అని రాశారుట!!

వారికి ప్రత్యేకమైన అలవాట్లేమి లేవట! "నాకు అలవాట్లేమీ నిర్ణీతమైనవి లేవు. ఏవైనా నాపని సౌకర్యానికి భంగకరం అయితే విడిచి పెడతాను" అన్నారుట! వారి సూత్రాలలో పనికి మొదటి స్థానం. వారిని కలిసి మాట్లాడినావారంతా వారు 'నిండు మనిషి' అని ఒప్పుకుంటారు.

మార్చి 1995లో వీరు స్వర్గస్థులైనారు.

1. Tomatoes, Squash, Okra, Eggplant, Cucumber and Pumpkins. 2. *1.* Dairy products *2.* Meats, Poultry, Fish, Beans, Eggs and Nuts *3.* Vegetables *4.* Fruits *5.* Bread, cereals, Pastas, Rice and Grains. 3. South America, Japan, Australia and Africa. 4. Protein. 5. Ancient Romans. 6. In 1809, Nicholas Appert, France, used glass bottles and cork. Later, 1810 Peter Durand, England, discovered metal cans preserved food better.7. Freeze drying. 8. It kills germs, a modern method to preserves food. 9. Named after Earl of Sandwich. 10. Helps digestion, immune protection, stops sickness and nausea. 11. Tea contains fluoride prevents tooth decay.12. The caffeine in them helps patients breath easily.13. the bark of Willow tree. 14. digest food. 15. Diarrhea, a fact discovered by Indian Aurvedic physicians. 16. A teaspoonful of aniseed crushed in to a cup of boiling water. This was prescribed by Hippocrates, father of medicine. 17. It may help prevent certain types of cancer. 18.During 1845-1849 more than a million people died due to famine caused by the destruction of potato crop by a fungal infection. 19. Doctor applied crushed garlic to wounds as they help to prevent infections. 20 They two international organizations that work to get food donations to those who are in need.

---

## జగన్నాటకము

తే। జీవులెల్లరు బాత్రధారులె యగునెడ
జగతియున్నది నాటకరంగ మాయె
సూత్రధారుని యాజ్ఞకై వేచిజూచు
పాత్రధారులె ప్రేక్షక జనులు గాగ

తే। ఆస్తికమున విశ్వాసమున్నట్టివారు
దేవునాజ్ఞ గొఱకు వేచిజూతురెపుడు
పాత్ర బాధ్యత తోడ బోషింత్రుగాని
యుద్యమింపరే బనికిని దమకు దామై

తే। సూత్రధారుడు దేవుడు యాస్తికమున
గంటికగుపడడు యెపుడు వాస్తవమున
దైవమనునది యందరం గలదు గాన
నందరును దేవులైరి యద్వైతంబు వలన

కావున

తే। తెలివి గల్గిన పాత్రధారులు యెడనెడ
సూత్రధారుల పాత్రను గూడ బొంది
పాత్రను ధరించుచు ధరింపజేయుచు మరి
నడుపుచుండి రిలను జగన్నాటకమును

తే। నియతిని సమర్థతయు గల్గు మానవుండు
సూత్ర పాత్రధారుల బాత్రలందు మిగుల
హద్దుమీరక నాటకరక్తి యందె
చెలగు శ్రద్ధతో గర్తృత్వనెపము మరచి

తే। సూత్రధారి పాత్ర ధరించు మనుజుడెపుడు
సత్య శౌచమ్ములు గలిగి యుండునేని
తనదు బాత్రత నెపుడు గణించు చుండు
నాత్మవంచన లేనట్టి శోధనమున

తే। సూత్రధారి పాత్ర ధరింప జూచు వాడు
చెలగునని దురిత యహంకారి యగుచు
యెట్టి పాత్రనైన యణగ ద్రొక్క జూచు
తనదు యధికారమును బ్రశ్నజేయునెడల

తే। కీర్తికాంక్షచేత నహము చేతగాని
సంకుచితత చేతను యీర్ష్య జెందునేని
తాను జేయక బరులను జేయనీక
రక్తి జెరపు నరుడు జగన్నాటకమున

తే। నాటక విజయము పరమావధిగ దలచు
మనుజునకు యన్ని పాత్రలు యొకటెయెపుడు
నాటకపు దీరు మరచుచు దనదుపాత్ర
ముఖ్యత దలచు సామాన్య మనుజుడెపుడు

తే। కర్మవైననె జూపుండు నిశ్రితజ్ఞునకు
గలుగ దందులకే యహంభావమెపుడు
కర్తృభావంబు విడక సామాన్యుడెపుడు
బాధతో రగులు విజయ మందుకున్న

తే। వంచనలతోడను దగనిదుగ్ధచేత
బెక్కు పాత్రల నూసరవెల్లివోలె
యమితముగను బోషించును వంచకుండు
శీఘ్రగతిని గీర్తిని బడయవలెననుచు

తే। అమిత బాత్రలచే నట జీవితమున
ఖ్యాతి గలుగును యెంతటి వానికైన
పాత్రతనెఱుగని యమిత పాత్రధారి
రక్తి జెఱపడే మరి జగన్నాటకమున

తే। పెక్కు పాత్రల బోషణ బాధ్యతను
యణకువయు శ్రద్ధగల్గిన బాత్రధారి
గర్వమున విఱ్ఱవీగెడు బాత్రధారి
పెక్కు బాత్రల బోషణము ప్రజ్ఞ యనగ

తే। స్వార్థసంకుచితము లజ్ఞత్వంబగునెడ
మార్పు వచ్చును దీవ్ర ప్రయత్నంబుజేత
చెడుసోదల్ని సమర్థన మొనరించు
మూర్ఖచిత్తుల మనమెట్లు మార్చగలము

—ప్రభాకర్
*New York, NY*



Sekhar Vemparala MBA, CFP

# American Express
# Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

Call today for a free
introductory consultation

Sekhar Vemparala MBA, CFP

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

(800) 437-8526

AMERICAN EXPRESS ®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents